ఆంధ్రజ్యోతి

16

చిత్తూరు

బుధవారం,16 ఆగస్టు 2017



ఇస్కాన్ లో వేడుకగా 2

మహా శంఖాభిషేకం

స్వతంత్ర పోరు స్ఫూర్తిగా

ప్రగతి సంకల్పం

స్వతంత్ర స్ఫూర్తితో మువ్వన్నెల పతాకం రెపరెపలాడింది. తిరుపతి వేదికగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 71వ స్వాతంత్ర్య దినోత్సవాల సాక్షిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రగతి సంకల్పం ప్రకటించారు. ముందు తరాల త్యాగాల బాటలో అభివృద్ధికి పునరంకితం అవుదామని పిలుపు ఇచ్చారు.

- విజయవంతంగా జెండా పండుగ
- ఫలించిన పక్షం రోజుల అధికారుల శ్రమ
- 12 శకటాల ప్రదర్శన
- 74 మందికి ఉత్తమ సేవా పురస్కారాలు
- సెప్టెంబరుకు హంద్రీ-నీవా పూర్తి
- 2019కి గాలేరు-నగరికి నీరు
- రెండేళ్లలో జాతీయ రహదారులు
- తిరుపతి విలీన పంచాయతీలకు 67 కోట్లు
- జిల్లా మున్సిపాలిటీలకు 45 వేల ఇళ్ళు
- తిరుపతికి అదనంగా 12 వేల ఇళ్లు
- ఎస్వీయూ స్టేడియానికి రూ.6 కోట్లు

- వివరాలు : 2,6,15 పేజీల్లో -



పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

భక్తులకు మెరుగైన సేవలందిద్దాం

● ధార్మిక సంస్థలకు టీటీడీ ఆదర్శం కావాలి

● 71వ స్వాతంత్ర్య దినోత్సవంలో సిబ్బందికి ఈవో పిలుపు




గౌరవ వందనం స్వీకరిస్తున్న టీటీడీ ఈవో ఏకే సింఘాల్

తిరుపతి (టీటీడీ): శ్రీవారి భక్తులకు మెరుగైన సేవలందిద్దామని సిబ్బందికి టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ పిలుపునిచ్చారు. మంగళవారం టీటీడీ పరిపాలనా భవనం పరేడ్ మైదానంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా వందనం అయ్యాక ఈవో ప్రసంగించారు. సెప్టెంబరు 23 నుంచి జరగనున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు.భక్తుల సౌకర్యార్థం తిరుమలలో వసతి గదుల కేటాయింపుల్లోనూ పారదర్శకత కోసం నూతన విధానం అమలు చేస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు సూచనలతో పురాతన శ్రీవేంకటేశ్వరాల యాలను గుర్తించి జీర్ణోద్ధరణకు సంకల్పించామన్నారు. హైందవ ధర్మప్రచారంలో భాగంగా దళిత, గిరిజన కాలనీల్లో శుభప్రదం, మనగుడి కార్యక్రమాలే కాకుండా దాదాపు రూ.25 కోట్లతో 500 ఆలయాల నిర్మాణం చేపట్టామన్నారు. వీటిల్లో అర్చక విధులు నిర్వహించడానికి గిరిజన, దళిత, మత్స్యకారులకు శిక్షణ ఇచ్చామన్నారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి వచ్చే భక్తుల రవాణాకుగాను చెర్లోపల్లె, అలిపిరి రహదారిని నాలుగు లేన్లుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. సిబ్బంది సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు. టీటీడీ ఇతర ధార్మిక సంస్థలకు ఆదర్శంగా నిలిచేలా సిబ్బంది కృషి చేయాలని కోరారు. జేఈవో పోలా భాస్కర్, సీఈ చంద్రశేఖరరెడ్డి, పీఆర్వో రవి, డీపీపీ కార్యదర్శి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ప్రదర్శనలు

స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా నిర్వహించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఏవీఎస్వో గంగరాజు ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. శ్రీవేంకటేశ్వర ఆయుర్వేద, పద్మావతీ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు యోగా విన్యాసాలు ప్రదర్శించారు. హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో భజనలు, వివిధ విభాగాల్లోని కళాకారులు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం 36 శాఖల్లో ఉత్తమ సేవలందించిన 20 మంది అధికారులు, 137 మంది ఉద్యోగులకు.. ఐదు గ్రాముల వెండి డాలర్‌తోపాటు ప్రశంసాపత్రాలు ఈవో అందజేశారు. అలాగే టెన్త్, ఇంటర్‌లో ప్రతిభ చూపిన 58 మంది సిబ్బంది పిల్లలకు నగదు పురస్కారం, ప్రశంసాపత్రాలను ప్రదానం చేశారు. క్షేత్రస్థాయిలో విస్తృతస్థాయిలో ధర్మప్రచారం చేస్తున్న హిందూ ధర్మప్రచార పరిషత్, దాస సాహిత్య ప్రాజెక్టులలోని భజనమండళ్ల గురువులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

జెండా పండగకు ఆధునిక టెక్నాలజీతో పహారా



బాడీ వేర్ కెమెరాతో పోలీస్ అధికారి

తిరుపతి (విద్య): రాష్ట్ర స్థాయి స్వాతంత్ర్య దినోత్సవం మంగళవారం తిరుపతి ఎస్వీయూ స్టేడియంలో పటిష్ఠ పోలీసు పహారా మధ్య ప్రశాంతంగా జరిగింది. ఇందుకోసం అర్బన్ పోలీస్ యంత్రాంగం ఆధునిక టెక్నాలజీని వినియోగించింది. స్టేడియం చుట్టూ ఉన్న ఎంట్రీ గేట్ల వద్ద పోలీసులు బాడీవేర్ కెమెరాలతో ప్రతి ఒక్కరి కదలికలపై నిఘా పెట్టారు. క్షుణ్ణంగా తనిఖీ చేశాకే స్టేడియంలోనికి అనుమతించారు. ఒక రోజు ముందే ట్రాఫిక్ మళ్లింపు ఆంక్షలపై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయడంతో కాస్త ఇబ్బంది తగ్గింది. బాలాజీ కాలనీలోని జ్యోతిరావు పూలే విగ్రహంనుంచి ఎస్వీ డెయిరీ ఫామ్ వరకు ఎస్వీ యూకు ఇరువైపులా ఉన్న రెండు రోడ్లను పోలీసులు తమ అధీనంలోకి తీసుకున్నారు. పద్మావతి మహిళా డిగ్రీ కళాశాల నుంచి ఎస్వీయూకు వచ్చే మార్గాన్ని సైతం పోలీసులు బ్యారికేడ్లతో మూసే శారు. సంబరాలను తిలకించడానికి వచ్చిన పాసులు లేని వారిని ఎస్వీ యూ గోడ వద్ద ఉన్న ఫుట్‌పాత్ వరకే పరిమితం చేశారు. కొందరు గోడలు ఎక్కగా, ఇంకొందరు చెట్లు ఎక్కి ఉత్సవాల దృశ్యాలను చూడటానికి ప్రయత్నించారు. పాస్‌లున్న వారిలో కొందరు ఆలస్యంగా రావడంతో స్టేడియంలోకి అనుమతించలేదు. వేడుకలు ముగిశాక కొన్నిచోట్ల ట్రాఫిక్ జామ్ కారణంగా వాహనదారులు ఇబ్బంది పడ్డాడు. మొత్తానికి వేడుకలు, సీఎం పర్యటన ప్రశాంతంగా ముగియడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

జెండా పండగ.. స్ఫూర్తి నిండగ

● అటవీ శాఖ శకటానికి ప్రథమ బహుమతి

తిరుపతి నగరం: రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య దిన వేడుకలు తిరుపతిలో కన్నులపండువలా జరిగాయి. పోలీసు దళాలు, ఎన్‌సీసీ, స్కౌట్స్, మాజీ సైనికులు, రెడ్‌క్రాస్ సొసైటీ, సంక్షేమ హాస్టల్ విద్యార్థులు లయబద్ధంగా నిర్వహించిన కవాతు ఆకర్షించింది. ఆకర్షణీయమైన వస్త్రధారణ. నెత్తిన కుచ్చుటోపీలు. కాళ్లూ చేతులు లయబద్ధంగా ఊపుతూ, అలలు అలలుగా ముందుకు సాగింది. రాష్ట్రప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన అలంకృత శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. సాంస్కృతిక ప్రదర్శనలు రంజింపజేశాయి. బైకర్లు చేసిన విన్యాసాలు అబ్బురం అనిపించాయి. స్థలాభావం వల్ల పాస్‌లు వున్న 5,580 మందికే మైదానంలో అనుమతి లభించినా...నగర ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన ఎల్‌ఈడీ స్క్రీన్లపై జనం ఉత్సవాలు ఎంజాయ్ చేశారు. మైదానంలోకి మంగళవారం ఉదయం నుంచే అనుమతివ్వడంతో 7.00 గంటల్లోపే గ్యాలరీలు నిండిపోయాయి. వేడుకలు పెరేడ్‌తో ప్రారంభమయ్యాయి. ఐఏఎస్ అధికారి అమిత్ పెరేడ్ కమాండర్‌గా వ్యవహరించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేశ్ కుమార్, డీజీపీ నండూరి సాంబశివరావు ముఖ్యమంత్రి చంద్రబాబుకు వేదికపైకి స్వాగతం పలికారు. సరిగ్గా ఉదయం 9.00 గంటలకు చంద్రబాబు నాయుడు జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. జాతీయ గీతాలాపన తర్వాత ఓపెన్ టాప్ జీప్‌లో చంద్రబాబు పెరేడ్‌ను పరిశీలించారు. 74 మందికి ఉత్తమ సేవా పురస్కారాలను అందించారు.

శకటాల ప్రదర్శన అద్వితీయం

రాష్ట్ర ప్రభుత్వ శాఖల పనితీరును ప్రతిబింబించేలా 12 శకటాలతో ప్రదర్శన ఏర్పాటైంది. రైతే ముందు, లాభసాటి వ్యవసాయం, కరువు రహిత రాష్ట్రం అనే నినాదాలతో వ్యవసాయ, ఉద్యాన, మత్స్య, పశుసంవర్థక శాఖల శకటం ప్రదర్శనలో తొలి వరసన చేరింది. అటవీశాఖ ఏర్పాటు చేసిన శకటం...ప్రకృతి పిలుస్తోంది, వనం-మనం నినాదాలతో వచ్చింది. ప్రకృతి శోయగాలతో కనువిందు చేసింది. జల వనరుల సంరక్షణ, గొలుసు చెరువులను కాపాడాలనే నినాదాలతో రూపుదిద్దుకున్న జలవనరుల శాఖ శకటం అందరి మన్ననలను పొందింది. ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీల సంక్షేమ పథకాలను ప్రదర్శిస్తూ సంక్షేమ శాఖల శకటం ముందుకు కదిలింది.

టీటీడీ శకటాన్ని దర్శించిన సీఎం

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో టీటీడీ ఏర్పాటు చేసిన శకటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మన గుడి, ప్రాణదానం ట్రస్టు, బర్డ్ ఆసుపత్రి, శిల్పకళాశాల, నిత్యాన్నదానం, గోసంరక్షణ వంటి అంశాలకు ఇందులో ప్రాధాన్యత దక్కింది. శ్రీదేవి,భూదేవిలతో అఖిలాండ కోటి బ్రహ్మాండనాయకుడైన శ్రీవారి ఉత్సవ మూర్తులను కొలువు దీర్చి...అర్చకులు వేద మంత్రాలతో హారతులు పడుతుండగా శకటం ముందుకు రావడంతో సీఎం చంద్రబాబు నాయుడు వేదికపై లేచి నిల్చుని దర్శనం చేసుకున్నారు. కొంతసేపు వేదిక వద్ద టీటీడీ శకటం ఆగి, ఆ తర్వాత ముందుకు కదిలింది.

బహుమతుల ప్రదానం

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో శకటాల రూపంలో ఉత్తమ ప్రదర్శన చేసిన ప్రభుత్వ శాఖలను గుర్తించి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బహుమతులను అందించారు. ఇందులో అటవీ శాఖకు ప్రథమ బహుమతి లభించగా, రెండో స్థానంలో జలవనరుల శాఖ, మూడో స్థానంలో విద్యాశాఖ నిలిచాయి.

అందరికీ ధన్యవాదాలు!

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణపై ప్రభుత్వం సంతృప్తి ● హైటీ కార్యక్రమంలో కలెక్టర్ ప్రద్యుమ్న

చిత్తూరు రూరల్: తిరుపతిలో జరిగిన రాష్ట్ర స్థాయి స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించడంలో కృషి చేసిన ప్రజలు, ప్రజాప్రతినిధులు, మేధావులు, అధికారులు, పోలీసులకు ధన్యవాదాలని కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న అన్నారు. మంగళవారం రాత్రి కలెక్టర్ బంగ్లాలో హైటీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖులను కలెక్టర్, ఆయన సతీమణి శిల్పా ప్రద్యుమ్న సాదరంగా ఆహ్వానించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్ మాట్లాడుతూ.. తిరుపతిలో రాష్ట్ర స్థాయి స్వాతంత్ర్య దినోవత్స వేడుకలను వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో పీఎం చెప్పిన విధంగా 2022కి న్యూ ఇండియా సాధన దిశగా అధికారులు చొరవ చూపాలన్నారు. సీఎం చెప్పిన విధంగా పేదరికం, కరువులేని నవ్యాంధ్రప్రదేశ్ సాధనకు సంకల్పసిద్ధితో కృషి చేయాలన్నారు. అనంతరం జరిగిన శాస్త్రీయ, దేశ భక్తి గీతాల కు చిన్నారులు చేసిన నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో జిల్లా జడ్జి కనక దుర్గారావు, ఎస్పీ రాజశేఖర్‌బాబు, జేసీ పీఎస్ గిరీషా, సబ్ కలెక్టర్ నిషాంత్ కుమార్, జేసీ-2 చంద్రవౌళి, ఎస్వీయూ వీసీ దామోదరం, మహిళా యూనివర్శిటీ వీసీ దుర్గాభవాని, కలెక్టర్ తల్లిదండ్రులు పుష్పలత, డాక్టర్ పీకే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణ జననం జగతికి శుభకరం

ఇస్కాన్ ధార్మిక సభలో సుబ్రహ్మణ్యశర్మ



ఉట్టి కొడుతున్న యువకులు - తిరుపతి ఇస్కాన్ ఆలయం వీధిలో జనసందోహం



ధార్మిక సభలో పాల్గొన్న రేవతి రమణదాస్, సుబ్రహ్మణ్యశర్మ తదితరులు



తిరుపతి(సాంస్కృతికం): శ్రీకృష్ణ పరమాత్మ ఆవిర్భావ దినం జగత్తుకంతటికి జన్మదినమని ఆ వేడుకే శ్రీకృష్ణ జన్మాష్టమి అని ఎస్వీ వేద విశ్వవిద్యాలయానికి చెందిన ఆగమ పండితుడు జి.సుబ్రహ్మణ్యశర్మ అవధాని అన్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో భాగంగా మంగళవారం ఇస్కాన్ ఆధ్వర్యంలో టీటీడీ మైదానంలో జరిగిన ధార్మిక సభలో సుబ్రహ్మణ్యశర్మ ప్రసంగించారు. సాయిసుధా హాస్పిటల్స్ అధినేత డాక్టర్ ఆర్.సుధారాణి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కృష్ణతత్వాన్ని ప్రచారం చేయటంలో ఇస్కాన్ కీలక పాత్ర పోషిస్తున్నదన్నారు. ఇస్కాన్ అధ్యక్షుడు రేవతి రమణదాస్ మాట్లాడుతూ శ్రీకృష్ణుని అవతారం ఒక యుగానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. సభలో ఇంకా హథీరాంజీ మఠం పాలనాధికారి మిశ్రా, న్యాయవాది ఇరుగు గురుస్వామి ప్రసంగించారు. ఇస్కాన్ ఎదు రుగా టీటీడీ మైదానంలో జరిగిన ఉట్లోత్సవంలో యువకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. బెంగుళూరుకు చెందిన ప్రభాత్ కళా విదుర సంస్థకు చెందిన కళాకారులు ప్రదర్శించిన శ్రీనివాస కల్యాణం నృత్యరూపకం ఆహూతులను ఆకట్టుకుంది.

వేదోక్తంగా మహాశంఖాభిషేకం

శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని స్థానిక హరేకృష్ణ మార్గ్‌లో గల అష్టసఖీ సమేత రాధాగోవింద కమల మందిరంలో మంగళవారం రాత్రి మూలమూర్తులకు వేదోక్తంగా మహాశంఖాభిషేకం జరిగింది. శ్రీకృష్ణుడి అవతార సమయమైన రాత్రి 11 గంటలకు జరిగిన ఈ మహాశంఖాభిషేకం సందర్భంగా మందిరం హరేకృష్ణ నామస్మరణతో మార్మోగింది. అనంత రాధాగోవిందుల భోగమూర్తులకు ఇస్కాన్ అధ్యక్షుడు రేవతీ రమణదాస్ ఆధ్వర్యంలో కృష్ణదాసులు శంఖాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో మందిర ఉపాధ్యక్షుడు రూపేష్ ప్రభుదాస్, లక్ష్మీపతి గౌరవదాస్‌లతో పాటు పలువురు కృష్ణదాసులు పాల్గొన్నారు.

ఇద్దరి ప్రాణాలు తీసిన సెల్ఫీ సరదా

● చెలిమిచేను జలపాతం వద్ద విషాద ఘటన

రామకుప్పం : మండలంలోని వీర్నమల సమీపంలోని చెలిమిచేను జలపాతం వద్ద సెల్ఫీ సరదా ఇద్దరు తమిళనాడు యువకుల ప్రాణాల్ని బలిగొంది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు.. తమిళనాడు రాష్ట్రం వాని యంబాడీ పట్టణంలోని ప్రియదర్శిని పాలిటెక్నిక్‌లో లెక్చరర్‌గా పనిచేస్తున్న, ఉదయేంద్రాం గ్రామానికి చెందిన అరుల్ కుమార్ (35) తన స్నేహితుడితో కలిసి మంగళవారం మధ్యాహ్నం చెలిమిచేను జలపాతం సందర్శనకు వచ్చాడు. జలపాతం పైభాగంలో సరదాగా గడిపారు. అనంతరం అరుల్‌కుమార్ జలపాతానికి ఎదురుగా ఉన్న కొండపై నుంచి సెల్ఫీ ద్వారా జలపాతాన్ని చిత్రికరించేందుకు ప్రయత్నించారు. ఈ ప్రయత్నంలో అతను కాలు జారి జలపాతం కింది భాగంలోని లోయలో రాళ్ళపై పడిపోయాడు. పర్యాటకులు, స్నేహితుడు చూస్తుండగానే అరుల్‌కుమార్ జలపాతం లోయలో పడిపోవడంతో ఒక్కసారిగా విషాదచాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ సురేష్ తమ సిబ్బందితోపాటు రెస్క్యూ టీం బృందంతో అక్కడికి



అరుల్‌కుమార్ మృతదేహం

చేరుకుని జలపాతం లోయలో అరుల్ కుమార్ జాడకోసం గాలించారు. సాయంత్రం 4 గంటలకు లోయలో తలపై తీవ్ర గాయమై విగత జీవుడై ఉన్న అరుల్ కుమార్‌ను గుర్తించి వెలికి తీశారు. ఇదిలా ఉండగా సోమవారం సాయంత్రం తమిళనాడుకు చెందిన మరో యువకుడు కూడా సెల్ఫీ సరదా కారణంగా జలపాతంలో పడి మృతి చెందనట్లు చెలిమిచేరు గ్రామస్థులు తెలిపారు. అతని బంధువులు జలపాతం వద్దకు చేరుకుని గాలింపు చేపట్టి ఆ యువకుడి శవాన్ని తీసుకెళ్ళి పోయారని వారు తెలిపారు.

రక్షణ ఏర్పాట్ల కరువు

పర్యటక ప్రాంతంగా గుర్తింపు పొందిన చెలిమిచేను జలపాతం వద్ద ఎటువంటి రక్షణ ఏర్పాట్లు లేకపోవడంతో రెండు నిండు ప్రాణాలు బలైయ్యాయి. రామకుప్పం, శాంతిపురం, కుప్పం మండలాల్లో కురిసే వర్షపు నీరు చెలిమిచేను సమీప అటవీ ప్రాంతంలోని చెక్‌డ్యాంకు నుంచి దిగువన ఉన్న బండరాళ్ళ మీదుగా 200 అడుగుల కిందకు ప్రవహిస్తుంది. జలపాతం పైభాగంలో నీరు పుష్కలంగా ప్రవ హించడంతో పర్యాటకులు అక్కడ స్నానం చేస్తూ సరదాగా గడుపుతారు.200 అడుగుల ఎత్తు నుంచి జాలువారి జలపాతాన్ని చూడాలంటే జలపాతం ఎదురుగా ఉన్న మరో కొండపైకి అటవీ మార్గంగుండా కొద్ది దూరం నడిచి వెళుతుంటారు. అక్కడ నిల్చుని సెల్ఫీలు తీసుకుని ఆనందిస్తుంటారు. అక్కడ రక్షణ ఏర్పాటు లేకపోవడం కారణంగా తరచూ పర్యటకులు ప్రమాదాలకు గురౌతుంటారు. తాజాగా సోమ, మంగళవారాల్లో జలపాతం వద్ద సెల్ఫీల కోసం యత్నించిన ఇద్దరు తమిళనాడు యువకులు ప్రాణాలు కోల్పోయారు.

స్వాతంత్ర్య దినోత్సవానికి వెళుతుండగా

ప్రమాదం : విద్యార్థి దుర్మరణం





గాయపడిన విద్యార్థినులు - విజయ్ (ఫైల్ ఫొటో)

నింద్ర: స్వాతంత్ర్య దిన వేడుకల్లో పాల్గొనాలని పాఠశాలకు బయలుదేరిన విద్యార్థులను కారు ఢీకొనింది. ఈప్రమాదంలో ఒకరు మృతి చెందగా ఇద్దరికి గాయడ్డారు. ఈ సంఘటన మండల కేంద్రం నింద్రలో జరిగింది. పోలీసుల కథనం మేరకు... విజయపురం మండలం ఆలపాకం పంచాయతీ ముత్తప్పరెడ్డి కండ్రిగకు చెందిన గోవిందరెడ్డి కుమారుడు విజయ్(14), అదే గ్రామానికి చెంది కన్నెప్పరెడ్డి కుమార్తెలు ప్రియా(15), జలజ(15) నింద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9, 10 తరగతులు చదువుతున్నారు. మంగళవారం ఉదయం ముత్తప్ప రెడ్డి కండ్రిగనుంచి రెండు సైకిళ్లపై పాఠశాలకు వెళ్తుండగా నింద్ర సమీపంలో 33/11 కేవీ సబ్‌స్టేషన్ సమీపంలో నగరి-నాగలాపురం రోడ్డు వద్ద తిరుత్తణి నుంచి పెరియాళపాళెం వెళుతున్న కేఏ03 ఎంయూ 0089 నెంబరు కారు సైకిళ్లను వెనుక వైపు నుంచి ఢీకొనింది.

ఈ ప్రమాదంలో విజయ్ తలకు తీవ్ర గాయమవగా విద్యార్థినులకు స్వల్పంగా గాయపడ్డారు. విజయ్‌ను నింద్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడినుంచి మెరుగైన చికిత్స కోసం 108 అంబులెన్స్‌లో నగరికి తరలిస్తుండగా విజయ్ మార్గమధ్యంలో మృతి చెందాడు. విద్యార్థుల తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు నింద్ర పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబీకులకు అప్పగించారు. విజయ్ మృతి పట్ల నింద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, సహచర విద్యార్థులు సంతాపం వ్యక్తం చేశారు.

ఆగి ఉన్న బస్సును ఢీకొన్న వ్యాను

ముగ్గురికి తీవ్ర గాయాలు ● 13 మందికి స్వల్ప గాయాలు









తీవ్రంగా గాయపడిన శ్రావణి, ధనలక్ష్మి, ప్రసాద్ - ఆస్పత్రికి వచ్చిన క్షతగాత్రులు - దెబ్బతిన్న వ్యాను

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని శ్రీకాళహస్తి - తడ రోడ్డులో నీర్పాకోట చెంగాళమ్మ ఆలయం దగ్గర ఆగిఉన్న బస్సును ఓ వ్యాను ఢీకొనడంతో ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా, 13 మందికి స్వల్ప గాయాలైన ఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. ఏఎస్‌ఐ భాస్కర్‌రెడ్డి తెలిపిన వివరాలు మేరకు.. కాంపాళెం గ్రామానికి చెందిన 15 మంది మహిళలు, ఒక పురుషుడు శ్రీసిటీలో డ్యూటీ ముగించుకుని బస్సులో బుచ్చినాయుడుకండ్రిగలో సోమవారం రాత్రి 12 గంటలకు దిగారు. అక్కడి నుంచి 16 మంది వ్యానులో కాంపాళెం గ్రామానికి వెళుతుండగా నీర్పాకోట చెంగాళమ్మ ఆలయం దగ్గర ఆగిఉన్న శ్రీసిటీ బస్సును వ్యాను ఢీకొంది. దీంతో వ్యానులో ఉన్న వరలక్ష్మి, శ్రావణి, సెక్యూరిటీ గార్డు ప్రసాద్ తీవ్రంగా గాయపడగా, మరో 13 మంది మహిళలకు స్వల్ప గాయాలయ్యాయి. వారిని 108లో శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి తరలించారు.

వారిలో వరలక్ష్మి, శ్రావణి, ప్రసాద్ పరిస్థితి విషమించడంతో తిరుపతి రుయాకు తరలించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్‌ఐ తెలిపారు.

ట్రాక్టర్ బోల్తాపడి యువకుడి మృతి





ట్రాక్టర్ కింద ఇరుక్కుపోయి మృతి చెందిన కిరణ్‌కుమార్ - బోల్తాపడిన ట్రాక్టర్

రామసముద్రం: ట్రాక్టర్ బోల్తాపడి యువకుడు మృతి చెందిన సంఘటన మంగళవారం రామసముద్రం మండలంలో చోటు చేసుకుంది.

కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలు.. మండలంలోని రాగిమాకులపల్లెకు చెందిన ప్రసాద్, సావిత్రమ్మ దంపతుల కుమారుడు కిరణ్‌కుమార్(17) పుంగనూరు బసవరాజ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. మంగళవారం ఉదయం కళాశాలకు వెళ్లి జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నాడు. 11 గంటలకు రాగిమాకులపల్లెకు చేరుకుని తమ సొంత ట్రాక్టర్‌కు మడకలు అమర్చుకుని పొలంలో దున్నకానికి మినికి పంచాయతీ గుంతవారిపల్లెకు వెళ్లాడు. ఈ క్రమంలో రోడ్డుకు పక్కనే ఉన్న గుంతలోకి చక్రం దిగడంతో పక్కకు వాలిపోయింది. దీంతో పూర్తిగా గుంతలోకి దించేసి అనంతరం గట్టుకు చేరాలనే ఉద్దేశంతో ట్రాక్టర్ నడిపాడు. ఊహించని విధంగా ఇంజన్ పైకి లేవడంతో ఎడమపక్కకు వాలి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కిరణ్‌కుమార్ తాను కూర్చున్న సీటు కింద ఇరుక్కుపోవడంతో చాతిపై సీటు పడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతి చెందిన కిరణ్‌కుమార్‌ను చూసి కన్నీరుమున్నీరుగా విలపించారు. ఏడాది క్రితం భర్త చనిపోయి కోలుకోలేని స్థితిలో ఉన్న సావిత్రమ్మ చెట్టంత ఎదిగిన కుమారుడిని కూడా పోగొట్టుకుని తల్లడిల్లిపోయింది. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పుంగనూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు ప్రారంభించారు.

పశువుల రవాణా అడ్డగింత





పట్టుబడిన ఆటోలు - రాస్తారోకో చేస్తున్న బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్, రా నాయకులు

గంగవరం : తమిళనాడుకు పశువులను రవాణా చేస్తున్న మూడు మినీ లారీలను మంగళవారం కీలపట్ల క్రాస్ వద్ద ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు, అనిమల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అడ్డుకున్నారు. ఉదయం పుంగనూరు నుంచి వస్తున్న ఆటోను తనిఖీ చేయగా అందులో సుమారు 20 లేగ దూడలను తమిళనాడు రిజిస్ట్రేషన్‌కు చెందిన ఆటోలో తరలిస్తున్న విషయాన్ని గమనించిన రోడ్‌సైడ్ అనిమల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు అడ్డుకొని ఆటోను నిలిపి వేశారు. వెంటనే సంబంధిత అధికారులకు సమాచారమిచ్చినా ఎవరూ స్పందించక పోవడంతో రాస్తారోకో చేపట్టారు. రాస్తారోకో చేస్తున్న సమయంలో పుంగనూరు నుంచి మరో రెండు ఆటోలలో పశువులు రావడం గమనించి వాటిని కూడా నిలిపి వేశారు. ఎస్‌ఐ దిలీప్‌కుమార్‌కు ఫోన్‌లో సమాచారం ఇవ్వగా తన సిబ్బందితో వచ్చి మూడు ఆటోలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్రమంగా రవాణా అవుతున్న పశువులను క్యాటిల్‌ఫారం వద్ద ఉన్న గోసంరక్షణశాలకు తరలించాలని నాయకులు డిమాండ్ చేశారు.

అక్రమంగా పశువులు రవాణా చేస్తున్న వారిపై కేసులు నమోదు చేసి పశువులను గో సంరక్షణ శాలకు తరలిస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

15 మంది పేకాటరాయుళ్ల అరెస్ట్

పాకాల: పులిచెర్ల మండలం మంగళంపేట గడ్డంవారిపల్లెలో పాకాల సీఐ రామలింగమయ్య ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేశారు. 15 మంది పేకాటరాయుళ్లని అరెస్టు చేసి, రూ.1.30 లక్షల నగదు, 15 సెల్‌ఫోన్లు, 3 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. గడ్డంవారిపల్లెకు చెందిన చెన్నకేశవులు అలియాస్ అప్పి, పాపి పదిరోజులుగా పులిచెర్ల మండల పరిధిలో పేకాట శిబిరాలను నిర్వహిస్తున్నాడు. దీనిపై సమాచారం అందడంతో పోలీసులు దాడులు నిర్వహించి పేకాటరాయుళ్లను అరెస్టు చేశారు. ఈ దాడుల్లో ఎస్‌ఐ శివాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అరెస్టు చేసిన నిందితులతో సీఐ తదితరులు



కాణిపాకం కిటకిట

ఐరాల(కాణిపాకం): కాణిపాక ఆలయం మంగళవారం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. వరుస సెలవులు రావడంతో పలుప్రాంతాల నుంచి భక్తులు అధికసంఖ్యలో ఆలయానికి తరలి వచ్చారు. దీంతో ఉదయం నుంచే ఆలయ క్యూలైన్లు పూర్తిగా నిండిపోయి, వరసిద్ధుడి దర్శనానికి నాలుగు గంటల సమయం పట్టింది. ఎక్కడా ఇబ్బందులు కలగకుండా ఈవో పూర్ణచంద్రరావు పర్యవేక్షించారు.


భక్తులతో నిండిన ఆలయ క్యూలైన్లు

వాడవాడలా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు


పెనుమూరులో ఎంపీపీ, జడ్పీటీసీల జెండా వందనం




పాకాల ఎన్వీఎన్ పాఠశాల, గంగాధరనెల్లూరు ఎంపీడీవో కార్యాలయం, దామలచెరువు పీహెచ్‌సీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

గంగాధరనెల్లూరు: పలువురి ప్రాణ త్యాగఫలంతోనే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని ఎంపీపీ ప్రగతి, ఎంపీడీవో షైలా పేర్కొన్నారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సింగిల్‌విండో సొసైటీ ఆవరణలో అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, సీఈవో విజయకుమార్‌రెడ్డి, రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సుశీల, ఎమ్మార్సీలో ఎంఈవో రాజేంద్రప్రసాద్, పీహెచ్‌సీల్లో డాక్టర్ బ్రహ్మాజీ, అమరనాథ్, ఐసీడీఎస్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ యువరాజులు, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ లక్ష్మణ్ రెడ్డి, భానోదయ హైస్కూల్లో కరస్పాండెంట్ నాగేశ్వర రావు, హెచ్X ఎం లావణ్య, గొల్లపల్లె జైన్‌ఫాం ఫ్రెష్ ఫ్యాక్టరీలో మేనేజర్ షమీర్‌శర్మ, హౌసింగ్ కార్యాలయంలో ఏఈ వెంకటరమణ, పంచాయతీరాజ్ కార్యాలయంలో డీఈ చంద్రశేఖర్‌రెడ్డి, ఏఈ జయచంద్రారెడ్డి, వెలుగు కార్యాలయంలో ఏపీఎం ఫరీద్ మస్తాన్ జాతీయ జెండా ఎగుర వేశారు.

పాకాలలో: మండలంలో వాడవాడలా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఎన్వీఎన్ ప్రాథమిక పాఠశాల, పంచాయతీ కార్యాలయం, చెత్త నుంచి సంపద తయారీకేంద్రంలో సర్పంచ్ కస్తూరి జాతీయజెండాను ఆవిష్కరించారు. స్థానిక కోర్టులో జూనియర్ సివిల్ జడ్జి బి.దేవేంద్రరెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ చాముండేశ్వరి, తహసీల్దార్ కార్యాలయంలో అమరనాథ్ జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు ఎస్.లక్ష్మయ్య, జ్యోతి, ఉపాధ్యాయులు అరుళ్‌సెల్వి, బాలసుబ్రహ్మణ్యం, వెంకటరత్నమ్మ, మహేశ్వరి, చాముండేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

యాదమరిలో: ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ రాధమ్మ త్రివర్ణ పతాకం ఎగరవేశారు. పలువురు వక్తలు మాట్లాడుతూ మహానుభావుల త్యాగఫలంతోనే మనం స్వేచ్ఛా వాయువులను పీల్చుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో పారిజాతం, ఎంఈవో జయప్రకాష్, జడ్పీటీసీ ఉషారాణి పాల్గొన్నారు. దళవాయిపల్లె పాఠశాలలో మాజీ సైనికుడు శ్రీనివాస మందడిని ప్రముఖులు సన్మానించారు.

దామలచెరువులో: స్థానిక ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ సురేష్, పీహెచ్‌సీలో వైద్యాధికారి కృష్ణచైతన్య, పంచాయతీ కార్యాలయంలో ఎంపీటీసీ పురుషోత్తం, బీసీ హాస్టల్‌లో వార్డెన్ నవీన్‌కుమార్ జాతీయజెండాను ఎగుర వేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యుగంధర్, టీడీపీ నాయకులు చలపతి, నారాబాబు, గోపి, అబ్దుల్‌ఘని, నాగూర్‌బాషా, కోదండనాయుడు, చిన్నబ్బ నాయుడు, హెచ్‌ఎంలు శివశంకర్, జగన్‌మోహన్‌రావు, వెంకటసిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

పూతలపట్టులో: అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రైవేట్ స్కూళ్లలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీదేవి, డీటీ కృష్ణమూర్తి, ప్రిన్సిపాళ్లు రమణమూర్తి, కుమారబాబు, ఎంఈవో కృష్ణారెడ్డి, వార్డెన్లు సదాశివమ్మ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పాలసముద్రంలో: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మీన, జడ్పీటీసీ చిట్టిబాబు, ఎంపీడీవో రుక్మిణమ్మ, రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సువర్ణమ్మ, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ బాలసుబ్రహ్మణ్యం రాజు, ఎంఈవో రాజేంద్రప్రసాద్, పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ వెంకటేశులు జాతీయ జెండా ఎగుర వేశారు.

పెనుమూరులో: మండల పరిషX కార్యాలయంలో ఎంపీపీ హరిబాబు నాయుడు, జడ్పీటీసీ రుద్రయ్య నాయుడు, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రవి, ఏఎంసీ కార్యాలయంలో చైర్మన్ మోహన్ నాయుడు, సింగిల్‌విండో లో చైర్మన్ దొరస్వామి నాయుడు, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కృష్ణమూర్తి నాయుడు జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో పార్వతమ్మ, ఎంపీటీసీ తలారి రెడ్డెప్ప, రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఐరాలలో: కాణిపాక ఆలయంలో ఈవో పూర్ణచంద్రరావు, రెవిన్యూ, మండల పరిషX కార్యాలయాల్లో ఎంపీపీ శాంతమ్మ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ లీల, వినీల, ఆస్పత్రి చైర్మన్ లక్ష్మణ్ త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేశారు. ఐరాల సమత ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

తవణంపల్లెలో: మండల పరిషX కార్యాలయంలో ఎంపీపీ సరళకుమారి, రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దార్ వరలక్ష్మి, పంచాయతీ కార్యాలయం లో సర్పంచX రాజేశ్వరమ్మ, ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యాధికారి దిలీప్‌కుమార్, పోలీసు స్టేషX లో ఎస్ఐ చంద్రమోహాX త్రివర్ణ పతాకాన్ని ఎగర వేసి జెండా వందనం చేశారు. కార్యక్రమాల్లో జడ్పీటీసీ వెంకటేష్‌చౌదరి, టీడీపీ అధ్యక్షుడు వేణుగోపాల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.


గుడిపాలలో జాతీయ జెండాకు వందనం

గుడిపాలలో: ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ దీపశ్రీ, తహసీల్దార్ కార్యాలయంలో బెన్నురాజ్, నంగమంగళం స్టేట్‌బ్యాంక్‌లో మేనేజర్ చిట్టిబాబు, పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ చంద్రశేఖర్ జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షుడు ఎడ్లూరి చంద్రశేఖర్ నాయుడు, కో-ఆప్షన్ మెంబర్ ఆనంద్‌గౌడ్, వెలుగు ఏపీఎం ప్రసాద్, ఏపీవో అమరనాథరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ కుప్పయ్య, మండల వీఆర్వోల సంఘం అధ్యక్షుడు రవి తదితరులు పాల్గొన్నారు.


ఐరాలలో సమత పాఠశాల విద్యార్థుల ప్రదర్శన

హరోంహరా... పాహిమాం!


ప్రత్యేకాలంకరణలో ఉత్సవమూర్తులు

గుడిపాల: మండలంలోని కందగిరికొండలో వెలసిన శ్రీవల్లి సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో మంగళవారం భరణి, కృత్తిక కావడుల మొక్కు చెల్లింపు ఉత్సవం ఘనంగా జరిగింది. చిత్తపార సుబ్రహ్మణ్య ఆలయం హరోంహరా నినాదాలతో మార్మోగింది. కార్యక్రమంలో ధర్మకర్త సుబ్రహ్మణ్యం నాయుడు పాల్గొన్నారు.

వైభవంగా స్వర్ణ కలశాల ఊరేగింపు

ఐరాల(కాణిపాకం): కాణిపాక వినాయకస్వామి ఆలయంలో గురువారం స్వర్ణ శిఖర ప్రతిష్ఠ జరగనున్న విషయం విదితమే. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం ఆలయంలో మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం పురవీధులలో ఘనంగా స్వర్ణ కలశాల ఊరేగింపు జరిగింది. అనంతరం గణపతి పూజ, దీక్షాధారణ, వాస్తుశాంతి, కలశ స్థాపన, మహామంగళ హారతి నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో పూర్ణచంద్రరావు, ఏసీ వెంకటేష్, ఏఈవోలు కేశవరావు, రవీంద్రబాబు, సూపరింటెండెంట్లు స్వాములు, ప్రసాద్, దాతలు నెల్లూరుకు చెందిన వీటీఆర్ కన్‌స్ట్రక్షన్స్ అధినేత వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, ప్రశాంతిరెడ్డి దంపతులు తదితరులు పాల్గొన్నారు.


స్వర్ణ కలశాల ఊరేగింపులో పాల్గొన్న ఈవో, దాతలు


సినిమా గైడ్

చిత్తూరు	
రాఘవ	లై
దేవి	టాయ్‌లెట్
గురునాథ	ఫిదా
ఎంఎస్‌ఆర్	జయ జానకి నాయక
విజయలక్ష్మి	నేనేరాజు నేనే మంత్రి
చాణక్య	నక్షత్రం
వెంకటేశ్వర	పొదువాగ ఎX మనసు తంగం
ఆనంద్	రాక్షసి

గుర్తుకొస్తున్నాయి..

తిరుపతి(ఆటోనగర్): తిరుపతి ఎX జీవో కాలనీలో మంగళ వారం పాకాల ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థులు కలుసుకున్నారు. ఒకరినొకరు పలుకరించుకుంటూ ఆనందంగా గడిపారు. నాటి గురువులతో తమ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ మధురానుభూతులు నెమరేసుకున్నారు. చదువుకున్న పాఠశాలను అభివృద్ధి చేయాలనీ, పేద విద్యార్థులకు చేయూతనివ్వాలని తీర్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు డి.వెంకటరమణ, అబ్దుల్ సర్దార్, శ్రీనివాసులు, విజయలక్ష్మి, రవిశంకర్, యోగానంద్, ఇందిర, రమణి, ఉమ తదితరులు పాల్గొన్నారు.


ఒక్కచోట చేరిన పూర్వ విద్యార్థులు

చిత్తూరులో విద్యార్థి అదృశ్యం

చిత్తూరు టౌన్: ద్విచక్రవాహనం నడపరాదని తల్లి మందలించడంతో నగరానికి చెందిన బాలుడు అదృశ్యమయ్యాడు. నగర సంతపేట ఎల్లమ్మవీధికి చెందిన శ్రీనివాసులు కుమారుడు చంద్రశేఖర్(12) స్థానిక ప్రైవేటు పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నాడు. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి ద్విచక్రవాహనం నడుపుతానంటూ బాలుడు తల్లిని అడిగాడు. ప్రమాదమని ఆమె మందలించడంతో అప్పటి నుంచి చంద్రశేఖర్ అదృశ్యమయ్యాడు. మంగళవారం రాత్రయినా రాకపోవడంతో బాలుడు తండ్రి పోలీసులను ఆశ్రయించాడు. ఈ మేరకు టూటౌX ఎస్ఐ ఉమామహేశ్వర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఆంధ్రజ్యోతి
చిత్తూరు
మదనపల్లె జోన్
బుధవారం 16, ఆగస్టు 2017

నెలాఖరులో నియోజకవర్గ పర్యటన

నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి

వాల్మీకిపురం: నెలాఖరులో నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించనున్నట్లు జేఎస్పీ నాయకుడు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన వాల్మీకిపురంలోని ఇంతియాజ్ అహ్మద్ స్వగృహంలో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ సురేంద్రరెడ్డి, సర్పంచులు రాజేంద్రాచారి, జైసూర్య, జేఎస్పీ నాయకులు అబ్దుల్‌అజీద్, ఇబ్రహీంసాహెబ్, కువైట్ బాబు, గాంధీపేట రమణ, కోనూరి చంద్రమౌళి, పి.వి.నారాయణ, ఖాదరి పాల్గొన్నారు.





వాల్మీకిపురంకోర్టులో జెండా ఎగురవేస్తున్న జడ్జి మహ్మద్‌రహంతుల్లా



బి.కొత్తకోట బాలికల ఉన్నత పాఠశాలలో జెండాను ఆవిష్కరిస్తున్న జడ్పీటీసీ, ఎంపీపీలు



తంబళ్లపల్లె :దేశ నాయకుల వేషధారణలో విద్యార్థులు



ములకలచెరువు మదరసాలో...

ఘనంగా స్వాతంత్ర్య దిన వేడుకలు

వాల్మీకిపురం/బి.కొత్తకోట/ములకలచెరువు/నిమ్మనపల్లె/పెద్దమండ్యం/గుర్రంకొండ/కురబలకోట/పెద్దతిప్పసముద్రం/తంబళ్ళపల్లె: స్వాతంత్ర్య దినోత్స వేడుకలను వాల్మీకిపురంలో ఘనంగా జరుపుకున్నారు. జూనియర్ సివిల్‌కోర్టులో జడ్జి మహ్మద్‌రహంతుల్లా, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రమీల, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అరుణమ్మ, పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ శ్రీధర్‌నాయుడు, ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ లో సీఐ దీరజ్‌రెడ్డి, పంచాయతీ కార్యాలయంలో సర్పంచి రాజేంద్రచారిలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముస్లింమైనార్టీలు నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో ఆళ్లగడ్డ జూనియర్ సివిల్ జడ్జి దివాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈకార్యక్రమంలో జామియా మసీదు ఇమాం, మౌల్వీ అబ్దుల్ వలి, మతపెద్దలు అబ్దుల్ అజీమ్, జవాద్ హుస్సేన్ , జబ్బార్, ఇబ్రహీం, అబ్దుల్‌ఖలీమ్, అబీద్‌హుస్సేన్ , తదితరులు పాల్గొన్నారు.

❖ బి.కొత్తకోట మండలంలోని ఎంపీడీవో కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, బాలికల ఉన్నత పాఠశాల, ఎమ్మార్సీ కార్యాలయం, వాకర్స్ అసోసియేషన్ , ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు.ఈకార్యక్రమాల్లో జడ్పీటీసీ కంచి రెడ్డెప్పరెడ్డి, ఎంపీపీ ఖలీల్, ఎంపీడీవో ధనలక్ష్మి, ఎంఈవో రెడ్డిశేఖర్, హెచ్ మాస్టర్ సంధ్యారాణి, ఆర్ఐ లక్ష్మి, సర్పంచ్ మహేశ్వరి, మాజీ సర్పంచ్ నాగరాజు, వెలుగు ఏపీఎం హరినాథ్, ఎస్ఐ మల్లికార్జున, కోఆప్షన్ సభ్యులు బావాజాన్ , ఎంపీటీసీ నాగలాంబిక, కేకేపల్లె కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

❖ ములకలచెరువు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్థానిక పోలీస్‌స్టేషన్ లో సీఐ రుషికేశవ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాజగోపాల్, ఎక్సైజ్ స్టేషన్ లో సీఐ భార్గవరెడ్డి, మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ బూర్లపల్లె కృష్ణారెడ్డి, వైస్‌సర్పంచ్ కేవీ రమణ, ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈవో వెంకటరమణ, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రవీంద్రారెడ్డిలు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఎస్వీవీబీ విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శన ఆకట్టుకుంది. ఈకార్యక్రమాల్లో ఎస్ఐ ఈశ్వరయ్య, మండల ప్రత్యేకాహ్వానితులు అగ్రహారం కాలేషా, ఏపీఎం చిన్నరెడ్డెమ్మ, ఏపీవో సుజాత తదితరులు పాల్గొన్నారు. అలాగే మదరసాలో ముస్లిం విద్యార్థులు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం చేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈకార్యక్రమంలో మత గురువులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

❖ నిమ్మనపల్లె మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పారిజాత, ఎంపీడీవో గంగయ్య, పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్ లు శ్రీరాములు, నాగరాజు, రుకియాబేగం, లక్ష్మీప్రసన్న, రెడ్డెప్ప తదితరులు జెండా ఎగురవేసి చిన్నారులకు మిఠాయిలుపంచిపెట్టారు. ఈకార్యక్రమంలో ఆసుపత్రి చైర్మన్ శ్రీపతి, మాజీ ఎంపీపీ పారిజాత, జడ్పీటీసీ సుజాత, నాయకులు మాల్లికార్జున, విజయకుమార్, భూపతి, చినబాబు, రమణ, తదితరులు పాల్గొన్నారు.

❖ పెద్దమండ్యం మండల ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మహేశ్వరిబాయి, పోలీస్‌స్టేషన్ లో ఎస్ఐ శంకరమల్లయ్య, ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈవో మనోహర్ జాతీయ జెండాను ఎగురవేశారు. సర్పంచ్ లు గుడి రెడ్డెమ్మ, హుస్సేన్ బీ, సాంబశివారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, నజీర్‌అహ్మద్, శివయ్య, వేమయ్య, ఆయా పంచాయతీ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. షర్మిళ స్కూల్‌లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

❖ గుర్రంకొండమండల ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవిచంద్రన్ , ఎంపీడీవో వెంకటశివ, ఏఎస్ఐ ప్రభాకర్‌రావు, ఎంపీపీ చంద్రశేఖర్, జడ్పీటీసీ రెడ్డిరాజులు జెండాను ఎగురవేశారు. .

❖ కురబలకోట మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ భూమిరెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మునిప్రతాప్, కురబలకోట జడ్పీహైస్కూల్‌లో ఎస్ఎంసీ చైర్మన్ కొమ్మద్ది ఖలీల్, ముదివేడు పోలీస్‌స్టేషన్ లో ఎస్ఐ వెంకటేశ్వర్లు, అంగళ్లు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అమ్మాజి, మట్లివారిపల్లెలో సర్పంచ్ రుద్ర సరస్వతి, తదితరులు జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు. అలాగే అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్ .విజయభాస్కర్‌చౌదరి, ఎస్వీటీఎం ఇంజనీరింగ్ కళాశాలలో కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి చల్లపల్లె నరసింహారెడ్డి, తదితరులు జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను తెలియజేశారు. ఈకార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు పి.సురేంద్రయాదవ్, రుద్ర బాలకృష్ణ, కేసీ రామచంద్ర, ఎంపీడీవో కృష్ణమ్మ, మండల ఉపాధ్యక్షురాలు రజియాసుల్తాన, కార్యదర్శి ప్రసాద్, విశ్వం కళాశాల చైర్మన్ ఎం.ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

❖ పీటీఎం మండలంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో మువ్వెన్నెల జెండా రెపరెపలాడింది. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గీతమ్మ, రంగసముద్రంలో జడ్పీటీసీ ఈశ్వరయ్య, ఎమ్మార్సీలో ఎంఈవో నారాయణ, పోలీస్‌స్టేషన్ లో ఎస్ఐ రవికుమార్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ హనుమంతులతో పాటు సర్పంచ్ లు జక్కల లక్ష్మీ, గంగులమ్మ, గౌతమ్‌రెడ్డి, నాగరత్నలు వారి పంచాయతీ కార్యాలయాల్లో పతాకావిష్కరణ చేశారు. ఈసందర్భంగా పలు పాఠశాలల్లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.,

❖ తంబళ్లపల్లె మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీడీవో రామకృష్ణ, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సురేంద్రబాబు, ప్రభుత్వాసుపత్రిలో వైద్యురాలు రాజేశ్వరి, పోలీస్‌స్టేషన్ లో రమణ, సివిల్‌జడ్జి కోర్టులో, మోడల్ పాఠశాలలో ప్రిన్సిపాల్ వెంకటేషన్ , ఉన్నత పాఠశాలలో హెచ్ ఎం వెంకటరమణ, ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సాయి పాఠశాల విద్యార్థులు దేశ నాయకుల వేషదారణతో స్థానిక రాగిమాను కూడలి నుంచి వైఎస్సార్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు.



పెద్దమండ్యం పోలీస్‌స్టేషన్ లో...



పీటీఎం తహసీల్దార్ కార్యాలయంలో...



నిమ్మనపల్లె పంచాయతీ కార్యాలయంలో...



అంగళ్లు సమీపంలోని మిట్స్ కాలేజిలో..

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

ములకలచెరువు: ఆటో డ్రైవర్లు మానవత్వాన్ని చాటుకున్నారు. ఆటోలు ఢీకొన్న ప్రమాదంలో మృతి చెందిన నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని సమకూర్చారు. సోంపల్లె పంచాయతీ నల్లగుట్ట సమీపంలో ఈనెల 11న రెండు ఆటోలు ఢీకొన్న ప్రమాదంలో బత్తినవారిపల్లెకు చెందిన రైతు మల్లప్ప(36), ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని గౌతమి(16)లు దుర్మరణం చెందిన విషయం తెలిసిందే. వీరి కోసం ఆటో డ్రైవర్లు తమవంతు సహాయంగా రూ.66వేలు సమకూర్చారు. ఈ నగదుతో పాటు సీఐ రుషికేశవ రూ.3వేలు, ఎస్ఐ ఈశ్వరయ్య రూ.1000 నగదును సహాయంగా ఇచ్చారు. బత్తినవారిపల్లెలో మృతుడు మల్లప్ప భార్య సుజాతకు రూ.40వేలు నగదును సీఐ రుషికేశవ, ఎస్ఐ ఈశ్వరయ్యలు చేతుల మీదుగా అందజేశారు.మరో మృతురాలు ఇంటర్ విద్యార్థిని గౌతమి కుటుంబీకులకు రూ.20వేలు అందించారు. తీవ్రంగా గాయపడి చికిత్సలు పొందుతున్న విద్యార్థి పవన్ కుమార్ వైద్య ఖర్చుల నిమిత్తం రూ.7వేలు, గాయపడి కోలుకున్న మరో విద్యార్థి విష్ణువర్దన్ రెడ్డికి రూ.3వేలు నగదును కుటుంబీకులకు అందజేశారు. ఆదుకున్న ఆటో డ్రైవర్‌లను సీఐ అభినందించారు.

సందడిగా ఉట్లోత్సవం

మదనపల్లెటౌన్: శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలను మదనపల్లె నియోజకవర్గ యాదవ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని వేణుగోపాల స్వామిఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్థానిక టీటీడీ కళ్యాణమండపంలో కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, టీడీపీ నాయకులు గంగారపు రాందాస్‌చౌదరి, మల్లికార్జుననాయుడు, రాటకొండ గుర్రప్పనాయుడు, శ్రీరామ్ చినబాబు, కామకోటి ప్రసాద్‌రావు, ఎంపీపీ సుజన, జడ్పీటీసీ భాస్కర్, కొత్తపల్లె సర్పంచి ఆర్.కె.శ్రీనివాసులు, విజయభారతి స్కూల్ కరస్పాండెంట్ ఎన్.సేతు తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. అనంతరం స్వామివారికి వసంతోత్సవం నిర్వహించి ఉట్లోత్సవం నిర్వహించారు. ఉట్టికొట్టేందుకు పెద్దసంఖ్యలో యువకులు ముందుకొచ్చి కేరింతలతో హుషారుగా ఉట్టికొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఉట్టికొడుతున్న యువకులు

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం

గుర్రంకొండ: రైతుల పొలంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేశారు. మండలంలోని గుర్రంకొండ పంచాయతీ తలారివాండ్లపల్లెకు చెందిన టి.నరసింహులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇందులో భాగంగా వ్యవసాయ బోరుక ఏర్పాటు చేసిన 16కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను సోమవారం రాత్రి దుండగులు ధ్వంసం చేసి అందులోని రాగి వైరును ఎత్తుకెళ్లారు. ఉదయం పొలం వద్దకు వెళ్లి చూడగా ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసమైంది రైతు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ ప్రభాకర్‌రావు తెలిపారు.



బాలగోపాలుడికి విశేష పూజలు

ఏర్పేడు: మండలంలోని వ్యాసాశ్రమం సమీపంలో ఎర్రతిప్పపై ఉన్న బాలకృష్ణుడి ఆలయంలో మంగళవారం గోకులాష్టమి రెండవ రోజు విశేష పూజలు నిర్వహించారు. మండల యాదవ సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పూజల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



గోపాలుడికి పూజలు చేస్తున్న భక్తులు

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



కేవీబీపురంలో దేశ నేతల వేషధారణలో చిన్నారులు



కడూరులో జెండా ఎగురవేస్తున్న హరిబాబురెడ్డి

కేవీబీపురం: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యా సంస్థలు,రాజకీయ పార్టీల కార్యాలయాల్లో ఘనంగా జరుపుకున్నారు.జాతీయ జెండా ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమర యోధులకు నివాళులర్పించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ● ఈ సందర్భంగా కేవీబీపురం తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు ప్రకాష్‌బాబు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ సులోచన జాతీయ జెండా ఎగురవేశారు. పోలీస్‌స్టేషన్, పీహెచ్ సీ,వెలుగు కార్యాలయం,ప్రాథమిక, ఉన్నత, ఆదర్శ, కేజీబీవీ పాఠశాలల్లో జరిగిన కార్యక్రమాల్లో ఎంఈవో లక్ష్మీపతి, డీటీ రేణుగోపాల్, ఎంపీడీవో సీతారామయ్య, ఏపీఎం సీతారామయ్య, ఏపీవో కృష్ణయ్య, హెచ్ ఎం మోహన్ రెడ్డి, కేజీబీవీ ఎస్‌వో పరిమిళ, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. కాగా, కేవీబీపురంలోని భారత్ గ్యాస్ గోదాము వద్ద అంగన్ వాడీ చిన్నారులు భారత మాత,గాంధీ, నెహ్రూ వంటి నేతల వేషధారణలతో అలరించారు. మాజీ ఎంపీపీ ధనంజయరెడ్డి, మిద్దికండ్రిగ పాఠశాలలో హెచ్ ఎం రమేష్ జెండా ఆవిష్కరించారు.

బుచ్చినాయుడుకండ్రిగ: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జడ్పీటీసీ సునీత, ఎంపీడీవో నరసింహమూర్తి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జయచంద్ర, పోలీసుస్టేషన్‌లో ఏఎస్ఐ భాస్కరరెడ్డి, మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈవో రవీంద్రనాథ్,సింగిల్ విండో కార్యాలయం ఛైర్మన్ సుబ్రమణ్యం రెడ్డి, వికాస్ విద్యా సంస్థలో ఛైర్మన్ సుధాకర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

తొట్టంబేడు: మండలంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పోలమ్మ జాతీయ జెండా ఆవిష్కరించారు. జడ్పీటీసీ అనసూయమ్మ, వైస్ ఎంపీపీ గంగమ్మ, మండల టీడీపీ అధ్యక్షుడు మురళీ నాయుడు, ఇన్ ఛార్జి ఎంపీడీవో అలీ, సిబ్బంది పాల్గొన్నారు. తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు యుగంధర్, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏవో మణి, ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈవో భారతి, బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సుధాకర్, పొయ్య ప్రాథమిక పాఠశాలలో హెచ్ ఎం విజయకుమార్, తంగేళ్లపాళెం సింగిల్ విండో కార్యాలయంలో అధ్యక్షుడు మోహన్ నాయుడు, సీఆర్ రెడ్డి డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ యశోద, కరస్పాండెంట్ రాజగోపాల్‌రెడ్డి జెండా ఆవిష్కరించారు. రామచంద్రాపురం గ్రామంలో మదర్ థెరిస్సా సేవా సమితి అధ్యక్షురాలు మేరీ చంద్రమ్మ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

ఏర్పేడు: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపీడీవో కార్యాలయంలో వైస్ ఎంపీపీ జీవన్ మురుగన్, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు శేషగిరిరావు, ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈవో ప్రేమలత, సింగిల్ విండో కార్యాలయంలో అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏవో సుహార్‌లత, ఏర్పేడు పాపానాయుడుపేట పీహెచ్ సీల్లో వైద్యాధికారులు రాఘవరెడ్డి, వరలక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించారు. మేర్లపాక ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు ఎంపీపీల సంఘం ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు తమ సొంత నిధులతో బహుమతులను అందించారు. పాపానాయుడుపేట వసతిగృహం విద్యార్థులకు సర్పంచ్ గోవిందస్వామి మొదలియార్ యూనిఫాం ఉచితంగా పంపిణీ చేశారు.

వరదయ్యపాళెం: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ జీవమ్మ, జడ్పీటీసీ సరస్వతమ్మలు, తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దారు శ్రీనివాసులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఇన్ ఛార్జి ప్రిన్సిపాల్ జప్రుల్లాఖాన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కడూరు సహకార సంఘం కార్యాలయం వద్ద పీఏసీ ఛైర్మన్ హరిబాబురెడ్డి, పోలీస్ స్టేషన్ వద్ద స్టేషన్ హౌస్ అధికారి వెంకటేశ్వర్లు, ఎమ్మార్సీ కార్యాలయం వద్ద ఎంఈవో సరస్వతి, అమ్మాభగవాన్ ట్రస్ట్ కార్యాలయం వద్ద సునీల్ దాసాజీ మువ్వన్నెల జెండా ఎగురవేశారు.



బీఎన్ కండ్రిగలో జెండా వందనం చేస్తున్న జడ్పీటీసీ తదితరులు



ఏర్పేడులో బహుమతులు అందిస్తున్న కోటేశ్వరరావు

శాస్త్రోక్తంగా గోపూజ



గోపూజలో పాల్గొన్న భ్రమరాంబ, గురవయ్య నాయుడు దంపతులు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయ ఆధ్వర్యంలో భరద్వాజతీర్థంలో నిర్వహిస్తున్న గోశాలలో మంగళవారం గోపూజ శాస్త్రోక్తంగా నిర్వహించారు.గోకులాష్టమిని పురస్కరించుకుని గోశాలలోని గోవులన్నింటికీ పురోహితుల ఆధ్వర్యంలో సామూహిక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ ప్రాంగణంలోని త్రినేత్ర అతిథిగృహం వద్ద గోవులకు పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి ఛైర్మన్ గురవయ్యనాయుడు, ఈవో భ్రమరాంబ, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

వేడుకగా ఆడికృత్తిక ఉత్సవం



కేవీబీపురం, తొట్టంబేడులో కావళ్లతో బయలుదేరిన భక్తులు - వరదయ్యపాళెంలో నెమలి వాహనంపై స్వామివారు

కేవీబీపురం: మండల కేంద్రంలోని సుబ్రహ్మణ్యస్వామి ఆలయం ఆడికృత్తిక సందర్భంగా భక్తులతో నిండిపోయింది. స్థానికంగా ప్రత్యేక పూజల అనంతరం భక్తులు హరోంహర నామం జపిస్తూ శ్రీకాళహస్తి, రామగిరి, తిరుత్తణి ప్రాంతాల్లోని ఆలయాలకు వెళ్లి మొక్కులు తీర్చుకున్నారు.ఆటోలు, బస్సులు, ప్రైవేటు వాహనాలన్నీ భక్తులతో నిండిపోయాయి.

కదిలిన కావళ్లు

తొట్టంబేడు: ఆడికృత్తికను పురస్కరించుకుని మండలంలోని భక్తులు మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కావళ్లు ఎత్తుకుని మొక్కుబడులు తీర్చుకోవడానికి శ్రీకాళహస్తి, తిరుత్తణి పట్టణాల్లోని సుబ్రహ్మణ్యస్వామి ఆలయాలకు బయలుదేరి వెళ్లారు.దీంతో గ్రామాల్లో సందడి నెలకొంది.

వరదయ్యపాళెం: స్థానిక త్రయంబకేశ్వరాలయంలో స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం మంగళవాయిద్యాల నడుమ సుబ్రహ్మణ్యస్వామిని నెమలి వాహనంపై పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం భక్తులు కావడులతో తిరుత్తణి, శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రాలకు వెళ్లారు.

ముక్కంటి సేవలో తనికెళ్ల భరణి

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరుడిని మంగళవారం ప్రముఖ సినీ నటుడు, రచయిత తనికెళ్ల భరణి దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు.స్వామి అమ్మవార్ల జ్ఞాపిక అందజేశారు.ధర్మకర్తల మండలి సభ్యులు కె.రమేష్, ప్రమీలమ్మ, ఏఈవో మోహన్ పాల్గొన్నారు.



ముక్కంటి ఆలయంలో తనికెళ్ల భరణి

ఘనంగా అమ్మాభగవాన్ జన్మదిన వేడుకలు



పురవీధుల్లో ఊరేగిస్తున్న అమ్మాభగవాన్ చిత్రపటం

వరదయ్యపాళెం: స్థానిక అమ్మా భగవాన్ సేవాట్రస్ట్ ఆవరణలో మంగళవారం పద్మావతి అమ్మాభగవాన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కల్కిగోల్డెన్ టెంపుల్ ఆవరణలో ప్రత్యేక పూజలు చేశారు. సేవాట్రస్ట్ నిర్వాహకుడు లోకేష్ దాసాజీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రార్థనల్లో దేశ,విదేశాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గోల్డెన్ బాల్‌ను దర్శించుకున్నారు. సాయంత్రం అమ్మాభగవాన్ చిత్రపటాన్ని ఘనంగా ఊరేగించారు. ఈ కార్యక్రమాల్లో ఉమాపతి దాసాజీ, సునీల్ దాసాజీ, రుద్రజీ, దీపక్‌దాసాజీ, వన్‌హ్యామానిటీ కేర్ యువత, తదితరులు పాల్గొన్నారు.

‘నిరాశ్రయులపై నిరాదరణ తగదు’

వరదయ్యపాళెం: శ్రీహరికోట రాకెట్ కేంద్రం ఏర్పాటు కోసం ఉన్న ఊరిని, భూములను వదిలి శ్రీహరికోటకాలనీకి వలస వచ్చిన నిరాశ్రయులు తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు. ఓ ప్రైవేటు సంస్థ నిరంకుశ పాలన నుంచి తమకు విముక్తి కల్పించాలని కోరుతూ వారు మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం రోజున నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. కోర్టు పరిధిలో వున్న తమ భూములను ఓ ప్రైవేటు సంస్థ పేరిట రెవెన్యూ రికార్డుల్లోకి చేర్చిన అధికారులు ఇప్పటికైనా స్పందించి తమకు న్యాయం చేయాలని శ్రీహరికోట కాలనీ, తొండూరు సొసైటీ వాసులు డిమాండ్ చేశారు.

సినిమా గైడ్

శ్రీకాళహస్తి

సాయిరాం	: లై
బలరాం	: గౌతమ్‌నందా
శ్రీనివాస	: ఫిదా
విజయలక్ష్మి	: నేనే రాజు నేనే మంత్రి
ఆర్.ఆర్	: దర్శిగేమ్
రామచంద్ర	: జయ జానకీ నాయక

రూ.2 లక్షల బాణసంచా స్వాధీనం

చిత్తూరు టౌన్: రూ.2 లక్షల బాణసంచాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ముందస్తు సమాచారంతో సోమవారం రాత్రి వన్‌టౌన్ ఎస్ఐ ఉమామహేశ్వర్ స్థానిక జోగుల కాలనీ వద్ద ఉన్న ఓ ఇంటిపై దాడి చేశారు. ఇందులో భాగంగా రూ.2 లక్షల విలువైన బాణసంచా స్వాధీనం చేసుకుని, సంబంధిత యజమాని కె.పి.నాగరాజును అరెస్టు చేశారు.

ఘనంగా ఆడికృత్తిక వేడుకలు

చిత్తూరు కల్చరల్: నగరంలో మంగళవారం ఆడికృత్తిక వేడుకలను వైభవంగా నిర్వహించారు. గిరింపేటలోని చెంగల్వకొండపై వెలసిన శ్రీవళ్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆడికృత్తిక ఉత్సవాలను ఎమ్మెల్యే సత్యప్రభ తొలిపూజ చేసి ఘనంగా ప్రారంభించారు. కాగా, సాయంత్రం స్వామిని పుష్పపల్లకిపై కొలువుదీర్చి నగర వీధుల్లో ఊరేగించారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా







జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఆర్వీఎస్ విద్యాసంస్థల చైర్మన్ రావూరి వెంకటస్వామి - బృందావన్ పాఠశాల, పాత బస్టాండు ఆవరణలో జాతీయ జెండాకు గౌరవ వందనం



గాంధీకి మేయర్ తదితరుల నివాళులు



చీరల పంపిణీలో బాబు, అర్జునన్ తదితరులు

చిత్తూరు అర్బన్/చిత్తూరు లీగల్/చిత్తూరు రూరల్/చిత్తూరు కల్చరల్/చిత్తూరు టౌన్/చిత్తూరు క్రైం: 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం వాడవాడలా నిర్వహించారు. కలెక్టరేట్‌లో జేసీ పీఎస్ గిరీషా జాతీయ జెండా ఎగుర వేసి మహనీయుల త్యాగాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఏవో తులసీరాం, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా కోర్టు సముదాయంలో..

జిల్లా కోర్టు సముదాయం ఆవరణలో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా జడ్జి కనక దుర్గారావు జాతీయ పతాకావిష్కరణ చేసి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయులు నడచిన బాటలో అందరూ నడవాలన్నారు. కార్యక్రమంలో జడ్జిలు శ్రీరామ చంద్రమూర్తి, కపర్ది, భరద్వాజ, నాగశైలజ, వాణిశ్రీ, ప్రత్యూష, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

శ్రీవెంకటేశ్వర విద్యాసంస్థల్లో...

ఆర్వీఎస్ నగర్‌లోని శ్రీవెంకటేశ్వర విద్యాసంస్థల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. పలు విద్యాసంస్థల చైర్మన్ రావూరి వెంకటస్వామి జాతీయ జెండాను ఆవిష్కరించారు. శ్రీవెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల, శ్రీవెంకటేశ్వర ఫార్మసీ కళాశాలలో సంస్థ వైస్ చైర్మన్ రావూరి శ్రీనివాస్ జాతీయ జెండావిష్కరణ చేశారు. కార్యక్రమంలో ఆర్వీఎస్ వైద్య కళాశాల డీన్ ఓబులేసు, ప్రిన్సిపాల్ విశ్వకుమార్, ఎస్వీసెట్ ప్రిన్సిపాల్ భాస్కర్ పాటిల్, ఎస్వీ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ భాస్కర్‌రెడ్డి, ఆర్వీఎస్ ఆస్పత్రి ఏవో దామోదరం, ఎస్వీ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సుజాత, ఎస్వీసెట్ వైస్ ప్రిన్సిపాల్ లోకనాథరెడ్డి, పీఆర్వో రుకేష్‌రెడ్డి పాల్గొన్నారు.

బృందావన్ పాఠశాలలో...

మహనీయుల త్యాగఫలంతోనే స్వాతంత్ర్యం వచ్చిందని బృందావన్ పాఠశాల చైర్మన్ విజయభాస్కరరావు తెలిపారు. నగర సంతపేటలోని బృందావన్ పాఠశాలలో జరిగిన వేడుకల్లో కరస్పాండెంట్ శైలజా కుమారి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలన్నారు.

సీతమ్స్ కళాశాలలో....

నగర సీతమ్స్ కళాశాలలో ప్రిన్సిపాల్ రమేష్‌బాబు ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ జరిగింది. కార్యక్రమంలో కళాశాల గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్ రామచంద్రయ్య, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్కే కళాశాలలో.......

స్థానిక రుక్మిణీ కృష్ణస్వామి(ఆర్కే) జూనియర్ కళాశాల, విద్యాలయాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల సలహాదారు శ్రీరామమూర్తి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేష్‌బాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య టెక్నోస్కూల్‌లో......

నగర శ్రీచైతన్య టెక్నోస్కూల్‌లో ఏజీఎం సురేష్ జాతీయ జెండాను ఎగుర వేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కుమరేశన్ పాల్గొన్నారు.

శ్రీవిశ్వం పబ్లిక్ స్కూల్‌లో...

నగర మిట్టూరులోని శ్రీవిశ్వం పబ్లిక్ పాఠశాలలో కరస్పాండెంట్ జయచంద్రారెడ్డి జాతీయ జెండా ఎగుర వేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చిట్టిబాబు పాల్గొన్నారు.

కేశవరెడ్డి, నారాయణ పాఠశాలలో.........

స్థానిక కేశవరెడ్డి పాఠశాలలో ప్రిన్సిపాల్ వెంకటరత్నం, నారాయణ పాఠశాలలో ప్రిన్సిపాల్ ఆనంద్ జాతీయ జెండావిష్కరణ చేశారు. కార్యక్రమంలో విద్యాసంస్థల డీజీఎం కొండలరావు, డీన్ స్వామిదాస్, అకడమిక్ డీన్ లోకేష్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాళ్లు ముబారక్‌బేగం, భవ్య, చంద్రశేఖర్, ఏవో చంద్రశేఖర్‌గుప్త పాల్గొన్నారు.

జానకారపల్లె పాఠశాలలో...

చిత్తూరు రూరల్: జానకారపల్లె పాఠశాలలో జాతీయ జెండాను కార్పొరేటర్ ఇ.బాబు, కో-ఆప్షన్ మెంబర్ అర్జునన్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో యువరాజ్, మురళి, డి.వాసు, శంకర్, కుమార్, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

ఏఎంసీ కార్యాలయంలో...

నగర ఏఎంసీ కార్యాలయంలో ఏఎంసీ చైర్మన్ మాపాక్షి మోహన్ జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. కార్యక్రమంలో వాణిజ్య పన్నులశాఖ అధికారులు ఓంకార్‌రెడ్డి, సుబ్బారెడ్డి, సురేష్‌బాబు, నవీద్, సుబ్రహ్మణ్యం, ఆర్టీసీ డీఎంలు రూపశ్రీ, శంకరరావు పాల్గొన్నారు.

జిల్లా టీడీపీ కార్యాలయంలో...

జిల్లా టీడీపీ కార్యాలయంలో డిప్యూటీ మేయర్ సుబ్రహ్మణ్యం, పార్టీ జిల్లా సమన్వయ కార్యదర్శి సురేంద్రకుమార్, మైనారిటీ విభాగ ప్రధాన కార్యదర్శి ఫిరోజ్‌ఖాన్ జాతీయ పతాకావిష్కరణ చేశారు.

నగర ప్రభుత్వాస్పత్రిలో..

నగర ప్రభుత్వాస్పత్రిలో ఇన్‌చార్జి మెడికల్ సూపరింటెండెంట్ పాల్‌రవికుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమం లో ఇన్‌చార్జి ఆర్ఎంవో డాక్టర్ శశికుమార్, ఏవో ఆనందబాబు, ఏవో రాంగోపాలరెడ్డి, హెచ్‌వోడీ డాక్టర్ ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో.........

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా క్షయ నివారణాధికారి రమేష్‌బాబు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్లు విజయబాబు, నిర్మలకుమారి తదితరులు పాల్గొన్నారు.

డీటీసీ కార్యాలయంలో...

ఇన్‌చార్జి ఆర్టీవో జీవీప్రసాద్ అధ్యక్షతన జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎంవీఐలు విశ్వనాథరెడ్డి, రవీంద్రకుమార్, ఏఎంవీఐలు పాల్గొన్నారు.

ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో..

నగర పాత బస్టాండు వద్ద ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మతపెద్దలు ఇలియాజ్ హజరత్, ఇమ్రాన్ హజరత్, తజ్‌మల్ పాల్గొన్నారు.

నగరపాలక సంస్థ కార్యాలయంలో...

నగరపాలక సంస్థ కార్యాలయంలో మేయర్ కటారి హేమలత జాతీయ జెండావిష్కరణ చేశారు. మేయర్ హేమలత, డిప్యూటీ మేయర్ సుబ్రహ్మణ్యం, కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ... మహనీయుల త్యాగఫలమే నేటి స్వాతంత్ర్యమని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గుణశేఖర్, కోలా కిరణ్‌కుమార్, రాణెమ్మ, కందా, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

అరబిక్ మదర్సాలో...

కన్నయ్యనాయుడు కాలనీలోని అరబిక్ మదర్సాలో ప్రభుత్వ ఖాజీ మౌల్వీ సయ్యద్‌షా మహ్మద్ కమాలుల్లా జుహారీ జాతీయ జెండా ఎగర వేశారు. సంతపేట అమ్మఒడి ఆశ్రమంలో నిర్వాహకుడు పద్మనాభ జాతీయ జెండా ఆవిష్కరించారు. నగర బీజేపీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో నాయకులు మణినాయుడు, బ్రహ్మానందరెడ్డి, వేల్‌రామ్, మహేష్ పాల్గొన్నారు.

చెన్నై సిల్క్స్‌లో...

చెన్నై సిల్క్స్‌లో మేనేజర్ సతీష్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఎగర వేసి వందనం చేశారు. కార్యక్రమంలో సంస్థ మేనేజర్ కుమారవేల్, అసిస్టెంట్ మేనేజర్ ఏలుమలై, ఫ్లోర్‌హెడ్ మణికంఠ పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో...

లయన్స్‌క్లబ్ సభ్యులు జిల్లా జైలులోని ఖైదీలకు క్రీడాసామగ్రిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చిట్టిబాబు, కార్యదర్శి మధుబాబు, కోశాధికారి సుదర్శన్‌రెడ్డి, జోనల్ చైర్మన్ నరేష్‌బాబు, సభ్యులు సుబ్రహ్మణ్యం, ఓవీశ్రీధర్, ఎంవీరమణ, మల్లిఆచారి, లత, సరిత, దేవరాజులు, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

పీపుల్స్ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ సొసైటీ(పీడబ్ల్యూడీ) ఆధ్వర్యంలో స్థానిక శేషాద్రి కల్యాణ మండపంలో మెగా రక్తదాన శిబిరం జరిగింది. కార్యక్రమంలో ఎన్‌పీఎస్ హోటల్ అధినేత ఎన్వీ ప్రకాష్, వైసీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు పీవీ గాయత్రిదేవి, పీడబ్ల్యూడీ ప్రెసిడెంట్ ఆర్కే రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చిత్రకారుల సంఘం ఆధ్వర్యంలో..

నగర చిత్రకారుల సంఘం ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలను నిర్వహించారు. కార్యక్రమంలో చిత్రకారులు మున్నా, జయశంకర్, బి.ఎన్.సురేష్, కుమార్, వెంకట్, సాగర్, చొక్కలింగం, గోపి, ఏసుదాస్, అమరనాథ్, గంగాధర్, అమర్‌బాషా, పయణి, శరవణ, రియాజ్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

నగర పరిధిలో..

ఆర్డీవో కార్యాలయంలో కోదండరామిరెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో వైస్ ఎంపీపీ రాజేంద్రన్, ఎంపీడీవో శ్రీనివాసన్ ఆధ్వర్యంలో, మార్కెట్‌చౌక్‌లో మాజీ కౌన్సిలర్ పార్థసారథి నాయుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు. డీసీసీబీ కార్యాలయంలో చైర్మన్ అమాస రాజశేఖర్‌రెడ్డి జాతీయ జెండావిష్కరణ చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ సీఈవో శంకర్‌బాబు, మేనేజర్ గంగిరెడ్డి పాల్గొన్నారు. జిల్లా జైలు ఆవరణలో జరిగిన కార్యక్రమంలో జిల్లా జైలు సూపరింటెండెంట్ ఎస్.రాహుల్, జైలర్లు గనేనాయక్, మనోహర్‌రెడ్డి, లక్ష్మణరావు, సీనియర్ అసిస్టెంట్ మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎక్సైజ్, అర్బన్ కార్యాలయాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఈఎస్ రవికుమార్‌రెడ్డి, ఏఈఎస్ శ్రీనివాసులు, సీఐలు లావణ్య, గోపీకృష్ణ, అహ్మద్‌బాషా, సిబ్బంది పాల్గొన్నారు. సామాజిక వనవిభాగం, తూర్పు, పశ్చిమ అటవీ విభాగ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డీఎఫ్‌వోలు చక్రపాణి, జగన్నాథ్‌సింగ్, శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు. సీపీఐ కార్యాలయంలో ఎస్.నాగరాజన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.







డీసీసీబీ కార్యాలయంలో చైర్మన్ అమాస జెండావిష్కరణ - జాతిపిత తదితరుల పెయింటింగ్‌తో చిత్రకారులు - సభలో మాట్లాడుతున్న జైలు సూపరింటెండెంట్ రాహుల్



పుణ్యభూమి నా జిల్లా!



ప్రసంగిస్తున్న సీఎం చంద్రబాబు

- ఇక్కడ పుట్టడం నా అదృష్టం
- గౌరవ వందన స్వీకారం గర్వంగా ఉంది
- జిల్లా సమగ్ర అభివృద్ధికి పాటుపడదాం
- ప్రతి పేదవాడికి సొంతిల్లు ● జిల్లాకు సీఎం వరాలు

ఆంధ్రజ్యోతి, తిరుపతి:

ఇది పుణ్యభూమి. స్వాతంత్ర ఉద్యమానికి నాంది పలికిన భూమి. ఆంగ్లేయులపై తొలుత తిరుగుబాటు చేసి వీరోచితంగా పోరాడింది చిత్తూరు జిల్లా పాలేగాళ్లే. ఎంతోమంది స్వాతంత్ర సమరయోధులకు ఈ జిల్లా జన్మనిచ్చింది. ఎంతో మంది మహనీయులు పుట్టిపెరిగిన జిల్లా ఇది. ఇక్కడ పుట్టడం నా అదృష్టం. నాకు చదువు నేర్పిన గడ్డపై గౌరవ వందనం స్వీకరించడం గర్వంగా ఉంది. స్వాతంత్ర దినోత్సవ స్ఫూర్తితో జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తాను. జిల్లా రుణం తీర్చుకుంటాను..! అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఆతిథ్యమిచ్చిన తిరుపతికి, చిత్తూరు జిల్లా అభివృద్ధికి సీఎం వరాల వర్షం కురిపించారు.

విలీన పంచాయతీల అభివృద్ధికి రూ. 67 కోట్లు

తిరుపతి నగరంలో కొత్తగా విలీనమైన ఎంఆర్‌పల్లె, రాజీవ్‌నగర్, తిమ్మినాయుడుపాళెం పంచాయతీల్లో మౌలిక వసతుల కల్పనకు అవసరమైన రూ.67 కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు. తిరుపతి నగరం పరిధిలో ఇల్లు లేని పేదవాడు ఉండకూడదనే లక్ష్యంతో నగరానికి అదనంగా మరో 12 వేల ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. రెండేళ్ల కాలంలో తిరుపతి నగరంలో ఇల్లు లేని పేదవారు లేకుండా చూసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటోందని సీఎం తెలిపారు.

మిగిలిన మున్సిపాలిటీలకు 40వేల ఇళ్లు

జిల్లాలోని శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి, పలమనేరు, పుంగనూరు, చిత్తూరు, మదనపల్లె మున్సిపాలిటీలకు మరో 40వేల ఇళ్లు మంజూరు చేస్తున్నానని సీఎం ప్రకటించారు. జిల్లా అభివృద్ధిపై ఫోకస్ పెట్టాల్సి ఉందన్నారు.

రహదారులకు మోక్షం

జిల్లా పరిధిలోని పలు ముఖ్యమైన రోడ్ల అభివృద్ధికి సీఎం హామీ ఇచ్చారు. నాయుడుపేట- చిత్తూరు ఆరు లైన్ల రోడ్డు, తడ-శ్రీకాళహస్తి, పుత్తూరు-సత్యవేడు మధ్య నాలుగు లైన్ల రోడ్లు వేయనున్నట్లు సీఎం ప్రకటించారు. తిరుపతి-మదనపల్లె వయా పీలేరు రోడ్డును విస్తరిస్తామన్నారు. కుప్పం-కృష్ణగిరి వయా వి.కోట మీదుగా రోడ్డు విస్తరణ పనులు మంజూరు చేస్తున్నట్లు సీఎం తెలిపారు. జిల్లాను కరువురహితం చేసే ప్రయత్నంలో భాగంగా హంద్రీ-నీవా సెప్టెంబర్‌లో పూర్తి చేస్తున్నామని, గాలేరు-నగరి 2018లో పూర్తి చేస్తామని సీఎం తెలిపారు.

ఎస్వీయూ స్టేడియం అభివృద్ధికి రూ. 6 కోట్లు

స్వాతంత్ర వేడుకలకు ఆతిథ్యమిచ్చిన ఎస్వీయూ స్టేడియం అభివృద్ధికి రూ.6 కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు. వర్షం కారణంగా అధికారులు గ్రౌండ్‌లో తారు రోడ్డు వేశారని ఆందోళన వద్దు ..ఈ గ్రౌండ్ అభివృద్ధికి ఆరు కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నాను. ఈ గ్రౌండ్‌ను బెస్ట్ స్టేడియంగా అభివృద్ధి చేస్తామని సీఎం తెలిపారు.

ఈ స్ఫూర్తిని కొనసాగించండి

తిరుపతి చరిత్రలో ఎప్పుడు జరగని విధంగా కన్నుల పండువగా స్వాతంత్ర వేడుకలు జరిగాయంటూ పర్యావరణాన్ని ప్రకృతిని కాపాడుకోవడం బాధ్యతగా తీసుకోవాలన్నారు. వినాయకచవితికి మట్టి విగ్రహాలనే పూజించాలని సీఎం పిలుపునిచ్చారు. విశాఖలో హుద్‌హుద్ తుఫాను సమయంలో దీపావళి వచ్చింది. ఆ సందర్భంగా ఒక పిలుపు ఇచ్చాను. పండుగ చేసుకోండి..కానీ టపాకాయలు కాల్చవద్దు అని కోరాను. ఒక్కరు కూడా టపాసులు కాల్చలేదు. ఆ స్ఫూర్తి జిల్లా ప్రజల్లో రావాలి. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్‌ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను వాడొద్దు అంటూ సీఎం మట్టి విగ్రహాలు పెట్టుకునేలా ప్రజలను చైతన్యపరిచారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు కలెక్టర్ ప్రద్యుమ్న సారథ్యం వహించగా మంత్రులు పరిటాల సునీత, కామినేని శ్రీనివాస్, ఎంపీ శివప్రసాద్, మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి, ఎమ్మెల్యేలు సత్యప్రభ, సుగుణ, శంకర్‌యాదవ్, ఆదిత్య, జెడ్పీ చైర్‌పర్సన్ గీర్వాణి, పలువురు మాజీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం ప్రముఖులు, జిల్లాకు చెందిన అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

హమ్మయ్య ! వరుణుడు కరుణించాడు

- విజయవంతంగా స్వాతంత్ర్య దినోత్సవం
- ఫలించిన అధికార యంత్రాంగ కృషి

తిరుపతి (నేరవిభాగం): ఏడుకొండలస్వామి పాదాలచెంత తిరుపతిలో మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరిగింది. పోలీసు, ఎక్సైజ్ మహిళా విభాగం, విశ్రాంత సైనికులు, ఎన్‌సీసీ, సైనిక్ స్కూల్ తదితర విద్యార్థి విభాగాలు నిర్వహించిన లయబద్ధమైన పెరేడ్.... ఉత్తేజపరిచే పోలీసు బ్యాండు...సాంస్కృతిక బృందాల ప్రదర్శనలు...ఆయా శాఖల విశేషాలను వివరించే శకటాలు... ఒళ్లు గగుర్పొడిచే విన్యాసాలు.... చేరివచ్చిన ఆహూతుల నడుమ...స్థానిక తారకరామా మైదానంలో స్వాతంత్ర్య దిన వేడుకలు ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగాయి.

వరమిచ్చిన వానదేవుడు: గత పది రోజులుగా భయపెట్టిన వానదేవుడు ఆఖరికి కరుణించాడు. ఉత్సవాలకు అడ్డం పడకుండా వరమిచ్చాడు. తారకరామా మైదానంలో వేడుకల పనులు ఊపందుకున్నప్పటినుంచి వర్షం పెద్ద అడ్డంకిగా తయారైంది. రోజుమార్చి రోజు కురుస్తూ జిల్లా అధికార యంత్రాంగంలో కాస్తంత ఆందోళనను నింపింది. చివరికి వర్షం రాకపోవడం, పెద్దగా ఎండకూడా లేకపోవడంతో వేడుకలు ప్రశాంతంగా జరిగాయి.

ఫలితమిచ్చిన కష్టం: సుమారు 15 రోజులపాటు అధికార యంత్రాంగం పడిన కష్టానికి ఫలితం దక్కింది. అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయ కృషితో వేడుకలు విజయవంతమయ్యాయి. అన్ని శాఖలను సమన్వయపరిచి, వ్యవహారాలన్నిటినీ పర్యవేక్షిస్తూ విజయవంతం చేసిన ఘనత జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్నదే అని చెప్పాలి. ముఖ్యంగా మైదానంలో తారురోడ్డు వేసేలా కలెక్టర్ తీసుకున్న నిర్ణయం మంచి ఫలితాన్నే ఇచ్చింది. ముందురోజు వర్షం పడి మైదానం బురదమయం అయినప్పటికీ తారురోడ్డువల్ల శకటాలు, పెరేడ్, విన్యాసాలకు ఎటువంటి ఇబ్బందులూ ఎదురు కాలేదు. టీటీడీ నగర సుందరీకరణ పనుల బాధ్యతను తీసుకుంది. కలెక్టర్ ప్రద్యుమ్న, జాయింట్ కలెక్టర్ గిరిషా, జాయింట్ కలెక్టర్-2 చంద్రమౌళి, తిరుపతి సబ్ కలెక్టర్ నిషాంత్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ హరికిరణ్, అనంతపురం రేంజి డీఐజీ ప్రభాకర్ రావు, తిరుపతి అర్బన్ ఎస్పీ అభిషేక్‌మహంతి తదితరులు వేడుకల విజయంలో కీలకపాత్ర పోషించారు.

మట్టి విగ్రహాలనే పూజించండి :సీఎం

తిరుపతి నగరం: వినాయక చవితికి మట్టి విగ్రహాలనే పూజించాలని సీఎం చంద్రబాబు పిలుపు నిచ్చారు. మట్టి విగ్రహాలను పూజిస్తేనే వినాయకుడు ఎక్కువగా కరుణిస్తాడన్నారు. తిరుపతిలో మంగళవారం జరిగిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో చంద్రబాబు మాట్లాడారు. తన పిలుపును అందుకుని ప్రతి ఒక్కరూ ఈసారి మట్టి విగ్రహాలతోనే చవితి వేడుకలను నిర్వహిస్తారన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. గతంలోనూ హుద్‌హుద్ తుఫాన్ సందర్భంలో వచ్చిన దీపావళికి టపాసులు కాల్చవద్దని తాను సూచిస్తే.. రాష్ట్ర ప్రజలంతా పాటించారని గుర్తు చేశారు. ప్రజలకు తనపై నమ్మకం ఉండబట్టే అమరావతిలో రాజధాని నిర్మాణానికి 30 వేల ఎకరాలకుపైగా భూమి ఇచ్చేందుకు ముందుకొచ్చారన్నారు.

జేసీ ఆధ్వర్యంలో

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



జాతీయ జెండాకు జేసీ, ఎస్పీల వందనం

చిత్తూరు రూరల్: జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో మంగళవారం జేసీ పీఎస్ గిరీషా ఆధ్వర్యంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండావిష్కరణ చేయగా ఎస్పీ రాజశేఖర్‌బాబు, ఏఎస్పీ రాధిక, పోలీసు సిబ్బంది జెండా వందనం చేశారు. ఏటా జిల్లా కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ మేరకు పోలీసు పరేడ్ మైదానానికి వచ్చే అధికారులు, విద్యార్థుల రద్దీని దృష్టిలో ఉంచుకొని గాంధీ విగ్రహం సర్కిల్ వద్ద ట్రాఫిక్ మళ్లిస్తున్నారు. జిల్లా మంత్రి, ఉన్నతాధికారులు ఈ వేడుకల్లో పాల్గొని ప్రసంగించడం, విద్యార్థుల సాంస్కృతిక తదితర కార్యక్రమాలు పెద్దఎత్తున జరిగేవి. వెయ్యి మందికి పైగా ఉద్యోగులు, సిబ్బంది కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను పొందేవారు. అయితే ఈ ఏడాది రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు తిరుపతిలో నిర్వహించారు. దీంతో పెద్దగా సందడి లేకుండానే కలెక్టరేట్, పోలీసు పరేడ్ మైదానంలో ఉదయమే జేసీ పీఎస్ గిరీషా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన ఎస్పీతో కలసి తిరుపతి బయలుదేరి వెళ్లారు. దీంతో మధ్యాహ్నం వరకు జనాలతో కిటకిటలాడే జిల్లా పోలీసు మైదానం ఉదయం 8 గంటలకే బోసిపోయింది.

విద్యుత్ వినియోగదారులకు

మెరుగైన సేవలే లక్ష్యం

- సదరన్ డిస్కం సీఎండీ హెచ్‌వై దొర
- తిరుపతిలోని ప్రధాన కార్యాలయంలో జెండావందనం

తిరుపతి (ఆటోనగర్): సదరన్ డిస్కం పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యమని సీఎండీ హెచ్‌వై దొర పేర్కొన్నారు. తిరుపతిలోని డిస్కం ప్రధాన కార్యాలయ ఆవరణలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిస్కం పరిధిలోని ఎనిమిది జిల్లాల్లో ఈ ఏడాది ఆర్‌ఐసీ పథకంలో రూ.45.38 కోట్లతో పదివేల ఎనర్జీ ఎఫిషియెన్సీ పంపుసెట్లు ఏర్పాటు చేశామన్నారు. అందుబాటులోకి వచ్చిన ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో విద్యుత్ వినియోగదారులు సులభంగా బిల్లులు చెల్లించడానికి మొబైల్ యాప్‌లు అందుబాటులోనికి తెచ్చామన్నారు. క్రెడిట్, డెబిట్ కార్డు, ఆన్‌లైన్ బ్యాంకింగ్, క్యాష్‌కార్డులలో బిల్లులు చెల్లించే అవకాశం కల్పించామన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆటల పోటీల్లో గెలిచిన విజేతలకు సీఎండీ దొర, డైరెక్టర్ పి.పుల్లారెడ్డి, సీఈ పి.మనోహర్‌రావు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు డి.ఏసునాథ్, టి.హనుమంత్‌ప్రసాద్, నరసింహులు, కె.సంతోష్‌రావు, సీఈ నందకుమార్, ఎస్ఈలు కె.నాగరాజ, సత్యనారాయణ, జీఎంలు శ్రీనివాసులు, రఫీ, ప్రభాకర్, శ్రీనివాసులురెడ్డి, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

26 మందికి ఉత్తమ సేవా అవార్డులు: సదరన్ డిస్కం పరిధిలోని ఎనిమిది జిల్లాల్లో ఉత్తమ సేవలందించిన 26 మంది ఉద్యోగులకు సీఎండీ హెచ్‌వై దొర, డైరెక్టర్ పి.పుల్లారెడ్డి ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. అవార్డులు అందుకున్న వారిలో ఈఈ పి.భాస్కర్ రెడ్డి (తిరుపతి), డీఈలు యు.హనుమయ్య(గుంటూరు), జె.శ్రీనివాసులురెడ్డి (గుంటూరు), కె.సంపత్‌కుమార్ (అనంతపురం), జీవీఎన్ పార్థసారథి (విజయవాడ) ఏడీఈలు జి.రెడ్డెప్ప (తిరుపతి), కె.బాబు (గుంటూరు రూరల్), బి.పులికొండ (కర్నూలు), డి.భూపతి (చిత్తూరు), జి.విష్ణువర్ధన్ (తిరుపతి), ఏవో జి.మధుకుమార్ (నెల్లూరు), ఏఏఈ, ఏఏవో తదితర కింది స్థాయి ఉద్యోగులు ఈ.శ్రీనివాసరెడ్డి (ప్రొద్దుటూరు), బి.రమేష్ బాబురావు (కడప), ఎ.గురుప్రసాద్ (కర్నూలు), కె.శ్రీనివాసరెడ్డి (గుడివాడ), ఏవీఎస్ఎస్ ప్రసాద్ (గుంటూరు), కె.రమేష్ (పిడుగురాళ్ల), ఎన్.సరోజిని దేవి (సత్తెనపల్లి), ఎన్.శివప్రసాద్ (ప్రొద్దుటూరు), ఎన్‌పి వసంతరాజు (కడప), కె.రఘురామరాజు (పైపల్లి), కె.సుబ్రహ్మణ్యం (కోవూరు), జి.రామలింగారెడ్డి (మదనపల్లెటౌన్) సీహెచ్ సాంబశివరావు (బుజబుజనెల్లూరు), పి.మాబు (కర్నూలు), బి.వెంకటసుబ్బయ్య (నెల్లూరు) ఉన్నారు.



ఉత్తమ ఉద్యోగ అవార్డు గ్రహీతలతో సీఎండీ దొర

వైభవం... ఆడికృత్తిక ఉత్సవం





విజ్ఞానగిరిపై భక్తులతో కిటకిటలాడుతున్న క్యూలైన్లు, పురవిహారానికి బయలుదేరిన శ్రీవల్లీ దేవసేన సమేత కుమారస్వామి

శ్రీకాళహస్తి: పసుపు పచ్చని దుస్తులు ధరించి కాలినడకన కావడి మోసే భక్తులు... నారద పుష్కరిణి వద్ద తలనీలాలు సమర్పించే వారు... కుమారస్వామిని దర్శించుకోవడానికి బారులు... ఎటు చూసినా భక్తజన సందోహమే... హరనామ స్మరణతో విజ్ఞానగిరి మార్మోగింది.శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి అనుబంధంగా విజ్ఞానగిరిపై కొలువైన సుబ్రమణ్య స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఆడికృత్తిక ఉత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా కుమారస్వామిని దర్శించుకోవడానికి ఉదయం నుంచి రాత్రి వరకు భక్తుల రద్దీ కొనసాగింది. రద్దీని నియంత్రించడా

విజ్ఞానగిరికి వెల్లువెత్తిన భక్తజనం

నికి ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేశారు. ఆర్టీసీ బస్టాండు వైపు ఉన్న మార్గం గుండా భక్తులను కొండపైకి అనుమతించారు. కాగా, కుమారస్వామి తిప్ప వైపు నుంచి భక్తులను కిందకు దించారు. ఇలా రెండు మార్గాలు ఏర్పాటు చేయడంతో భక్తులు సులభంగా స్వామి దర్శనం చేసుకో గలిగారు. ఆలయం వద్ద ముందస్తు ప్రణాళికతో ఏర్పాటు చేసిన క్యూలైన్లతో ఎలాంటి సమస్య ఉత్పన్నం కాలేదు.నారదపుష్కరణి వద్ద తలనీలాలు సమర్పించిన భక్తులు మొక్కులు తీర్చుకు న్నారు. ధర్మకర్తల మండలి ఛైర్మన్ గురవయ్య నాయుడు, ఈవో భ్రమరాంబ,ఈఈ వెంకటనారాయణ ఏర్పాట్లను పర్యవేక్షించగా డీఎస్పీ వెంకటకిషోర్, సీఐలు చిన్నగోవిందు, వేణుగోపాల్,సుదర్శనప్రసాద్, ఎస్ఐలు సంజీవకుమార్, ప్రవీణ్‌కుమార్, భాస్కర్‌నాయక్ బందోబస్తును పర్యవేక్షించారు.

ఇంద్ర విమానంపై పురవిహారం

మంగళవారం ఉదయం శ్రీవల్లి దేవసేన సమేత కుమారస్వామి ఇంద్ర విమానంపై పురవిహారం చేశారు. భక్తులు కర్పూర హారతులు సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు.

తిరుమలలో ఘనంగా గోకులాష్టమి

ఆంధ్రజ్యోతి, తిరుమల: శ్రీవారు కొలువైన తిరుమల దివ్యక్షేత్రంలో మంగళవారం గోకులాష్టమి వేడుకలు అత్యంత వేడుకగా జరిగాయి. శ్రీవారి ఆలయంలో రాత్రి 8-10 గంటల మధ్య ఆస్థానం జరిగింది. బంగారువాకిలి చెంత నవనీతచోరుడికి అర్చకులు ఆగమోక్తంగా ఆస్థానం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ అవతార ఘట్టాన్ని అర్చకులు పురాణ పఠనం గావించారు. మధ్యాహ్నం గోగర్భం జలాశయం వద్ద శ్రీకృష్ణజన్మాష్టమి ఉట్లోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం పాలు, పెరుగు, తేనె, పరిమళం, చందనం, ఇత్యాది ద్రవ్యాలతో కాళీయమర్దనుడికి అభిషేకం చేశారు. యువకులు ఉత్సాహంగా ఉట్లను పగలగొట్టారు. ఈ వేడుకలను తిలకించడానికి విశేష సంఖ్యలో హాజరైన భక్తులకు అన్నప్రసాదాలను వితరణ జరిగింది. ఈ వేడుకల్లో ఉద్యానవనశాఖాధికారి శ్రీనివాసులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



ఉట్టి కొడుతున్న యువకులు



కాళీయమర్దనుడికి అభిషేకం

పోటెత్తిన గుడివంక కొండ





గుడివంక కొండపై పోటెత్తిన భక్తులు(ఇన్‌సెట్) సుబ్రహ్మణ్యస్వామి

గుడుపల్లె : మండల పరిధిలోని గుడివంక శ్రీవళ్ళీ దేవసేన సమేత సుబ్రమ్మణ్యస్వామి దేవాలయం హరోంహరా నామస్మరణతో మార్మోగింది. ఉదయం స్వామివారికి అర్చకులు పూజలు నిర్వహించారు. స్వామివారిని పుష్పాలతో అలంకరించారు. ఉదయం 6 గంటల నుండి స్వామివారి దర్శనానికి భక్తులు పోటీపడ్డారు. భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు తరలివచ్చారు. కావళ్ళు, తేరు కావళ్ళు, వీపు తేర్లు, వీపునకు నిమ్మకాయలు గుచ్చుకోవడం, క్రేన్ తో విన్యాసాలతో భక్తులు ఆలయ కొనేరుకు చేరుకుని పవిత్ర స్నానం ఆచరించారు. సుబ్రహ్మణ్యస్వామి నామస్మరణ చేసుకుని కొండెక్కారు. స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ వారు అన్నదానం చేశారు.

వైభవంగా సుబ్రహ్మణ్యస్వామి

కల్యాణోత్సవం





స్వామి కల్యాణం, సుబ్రహ్మణ్యస్వామికి పట్టువస్త్రాలు తీసుకొస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి దంపతులు

పాకాల: మండలంలోని ఊట్లవారిపల్లె ఆనందగిరి(పాళ్యంకొండ)పై వెలసిన సుబ్రహ్మణ్యస్వామి ఆడికృత్తిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామి కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం నుంచి పాలకావిడి, పాలాభిషేకం, కల్యాణోత్సవం, పుష్పపల్లకి సేవ ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి దంపతులు స్వామికి పట్టువస్త్రాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అధికసంఖ్యలో భక్తులు తరలి రావడంతో హరోహర నామస్మరణలతో ఆనందగిరి మార్మోగింది. సీఐ రామలింగమయ్య బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ ఆర్.ఆనంద చౌదరి, ఈవో ఎన్.సీతారామిరెడ్డి, కమిటీ సభ్యులు బి.బాలనగేష్, ఆర్.విశ్వనాథ నాయుడు, కె.విజయసింహారెడ్డి పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్ CLASSIFIEDS

తిరుపతి - 9160195583, 9703618708 9703618705, 9703618710 9985410347, 9985411003

పాఠకులకు సూచన :

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

-మేనేజర్

PLOT FOR SALE

తిరుపతి IIT, IISER హైవేకు ఆనుకొని పూర్తిగా అభివృద్ధిపరిచిన, తక్షణమే ఇల్లు కట్టుకొనుటకు అనువైన అప్రూవ్డ్ ప్లాట్లు తక్కువ ధరకే. సెల్ : 98480 24768

AJT - 2634

PLOT FOR SALE

అంతర్జాతీయ విమానాశ్రయం ఎదురుగా మరియు IIT ఎదురుగా నేషనల్ హైవేకి ఆనుకొని అప్రూవ్డ్ ప్లాట్స్ తక్కువ ధరకే డైరక్ట్ ఓనర్ సంప్ర : 99662 62221

AJT - 5151

PLOT FOR SALE

తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు గ్రామ పంచాయితి 9వ వార్డు రెసిడెన్షియల్ ఏరియాలో 50 అంకణములు తూర్పు ముఖము గల తుడా అప్రూవల్ ప్లాట్ అమ్మబడును. సెల్ : 90521 03135

AJT - 393362

PLOT FOR SALE

నెలకు 5000/- EMI 40 నెలలు IIT, IIIT, BHELకు చేరువలో DTCP అప్రూవల్‌తో. స్పెషల్ Instalment కలవు. సంప్ర. : 98480 43689

AJT - 367392

PLOT FOR SALE

చంద్రగిరి కోటకు ఎదురుగా ఐతేపల్లిలో ఇంటికి నివాసయోగ్యమైన శ్రీ రాం సిటీ వెంచర్‌లో తుడా అప్రూవ్డ్ ప్లాట్స్ తక్కువ ధరకే స్పాట్ రిజిస్ట్రేషన్ సంప్ర :77022 89800, 95050 21342

AJT - 5150

MM HOMES & DEVELOPERS

MM Homes & Developers వారి తిరుపతి ఆర్.సి.రోడ్డు, రామాపురం నందు తుడా అప్రూవల్ కల్గిన లీలాకృష్ణ గార్డెన్స్‌లో ప్లాట్స్ సేల్స్‌కు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంకు లోను కలదు. 98851 88510, 90328 75777.

AJT - 5147

FOR SALE / RENT

Tirupati K.T. Road, Swarna Residency, 6th floor, Flat No. 60/A (2600 sft), 60/B (2400 sft), North facing , fully furnished for Sale/Rent, 24 H'rs Water. Cont : 99513 33889.

AJT - 5145

WANTED

Wanted Delilvery Boys for Cordial Couriers, Salary 12,000/- to 18,000/-. Need Bike, Delivery Licence & Smart Phone. Contact : 80969 77706.

AJT - 945

WANTED

Continental Group Need Staff. Qlf. : B.Com., B.Sc., B.B.M., B.Z.C., B.Tech., MBA, Diploma & Pharmacy. 18-26 (Males) Earn : 12,000/- + Hostel, 9912015807

AJC-397263

WANTED

మెడికల్ షాపు నందు పనిచేయుటకు డి-ఫార్మశి లేదా డిగ్రీ చదివిన అమ్మాయిలు కావలెను. జీతం 5000 - 7,500/-. అనుభవం షిఫ్ట్‌ను బట్టి 8.00 A.M to 8.00 P.M, 9.00 A.M. to 6.30 P.M. Cell : 93938 88999.

AJT - 5152

HOSPITAL సిబ్బంది కావలెను

తిరుపతిలో త్వరలో నూతన భవనంలోకి మారుతున్న Lotus Hospital నందు పనిచేయుటకు అనుభవం గల ANM, GNM, B.Sc Nursing, OT Sisters, రిసెప్షనిస్ట్ (Female Only) ఆయాలు, వార్డు బాయ్స్ కావలెను. Lotus Hospital వరదరాజ నగర్, తిరుపతి. సంప్ర. : 0877 - 2252962, 95734 22456

AJT - 5139

శ్రీవారి క్యాండిల్స్

శ్రీవారి క్యాండిల్స్ మైనపు వత్తులు తయారుచేసి రోజుకు 1000/- దాకా సంపాదించుకోవచ్చు. అచ్చు, మైనము మేమే ఇచ్చెదము. క్యాండిల్స్ మేమే కొంటాము. శిక్షణ 100/- రూ. సంప్ర : 83743 75503, 97005 78299, తిరుపతి.

AJT - 5119

బంగారు కొనబడును

బ్యాంకు, ఫైనాన్స్ కంపెనీలలో కుదువ పెట్టిన బంగారం విడిపించి కొనబడును మరియు విడిపించి ఇతర సంస్థలో కుదువ పెట్టబడును. గ్రా॥ ధర రూ. 2,900/- (క్యారెట్లను బట్టి 53). సంప్ర. 95059 06444.

AJT - 393205

బంగారు కొనబడును

బ్యాంకు, ఫైనాన్స్ కంపెనీలలో కుదువ పెట్టిన బంగారం విడిపించి కొనబడును. గ్రా॥ ధర రూ. 2,900/- వివరాలకు సంప్రదించండి : 97003 12403.

AJT - 5107

వధువు కావలెను

మొదలియార్: 34, చామనఛాయ, 5'.9" **B.Sc (M.Sc),** ఉద్యోగి, 25వేలు, స్థిరాస్తి గల వరునికి తగిన వధువు కావలెను. కట్నం ప్రసక్తి లేదు. వివరములతో నేరుగా సం.ప్ర.: **93953 98624.**

AJR -399527


పోలీస్/ SSC /ఆర్మీ ఉద్యోగాలు

యువకులకు త్వరలో 71,000 **SSC** కానిస్టేబుల్ ఉద్యోగాలు. అర్హత: 10thపాస్, వయస్సు:18-28,ఆర్మీ సెలెక్షన్స్ కలవు. అర్హత: 10th/ఇంటర్,ఎత్తు: 165-170.హాస్టల్+ జిమ్. **స్టార్ కోచింగ్ సెంటర్, నంద్యాల.** సెల్: **87908 44959.**

AJ L-KNL

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు.




















తిరుపతిలో త్రివర్ణ శోభ







వారం రోజులుగా వాన జల్లులతో జడిపిస్తున్న వరుణుడు విరామం ఇచ్చి స్వతంత్ర వేడుకలకు మబ్బుల గొడుగు పట్టాడు. చల్లని వాతావరణంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు తిరుపతిలో వైభవంగా జరిగాయి. ప్రగతి శకటాలు, సంప్రదాయ నృత్యాలు, వివిధ శాఖల విన్యాసాలతో ఎస్వీయూ స్టేడియం హోరెత్తింది. పోలీసు, ఎక్సైజ్, సైనిక్ స్కూలు, ఎన్‌సీసీ, స్కౌట్స్ అండ్ గైడ్స్, సాంఘిక సంక్షేమ పాఠశాల విద్యార్థులు, రెడ్‌క్రాస్, మాజీ సైనిక బృందాల కవాతు ప్రేక్షకులను అలరించింది. శ్రీవేంకటేశ్వరుని ప్రతిమతో సాగిన తిరుమల తిరుపతి దేవస్థానాల శకటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.





KIND : JLHJMOCE :: BEST : ------

పోలిక పరీక్ష

మోడల్ - 2

1. **GAME: EmAg :: PLAY : -------**
ఎ) YaLp బి) YAlp సి) yalP డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: Game పదాన్ని అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తదుపరి చిన్న అక్షరం విధానంలో రాశారు. అలాగే PLAYను అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తరవాత చిన్న అక్షరం రాస్తే YaLp సమాధానమవుతుంది.

2. **RENT: UOFS :: SOFT : --------**
ఎ) UHQT బి) VGQT సి) UGPT డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: RENTకు+1 చేస్తే R +1 = S, E+1 =F, N + 1 = O, T+ 1 = U అంటే SFOU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UOFS అయింది. అలాగే SOFT కు +1 చేస్తే తదుపరి అక్షరాలు S+ 1 = T, O + 1 = P, F + 1 = G, T + 1 = U, అంటే TPGU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UGPT సమాధానమవుతుంది.

3. **KIND : JLHJMOCE :: BEST : ------**
ఎ) ACDERSTU బి) ACDFRTSU
సి) AFCDRSTU డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: K కు వెనక, తదుపరి అక్షరాలు J L
I కు వెనక, తదుపరి అక్షరాలు H J
N కు వెనక, తదుపరి అక్షరాలు M O
D కు వెనక, తదుపరి అక్షరాలు C E
వీటిని వరసగా రాస్తే JLHJMOCE
అలాగే BEST లోని ప్రతి అక్షరానికి వెనక, తదుపరి అక్షరాలు రాస్తే ACDFRTSU సమాధానమవుతుంది.

4. **FOUND: ENTMC :: GIVEN : -----**
ఎ) FHUDM బి) EGVCM
సి) FHVCM డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: FOUND పదంలోని ప్రతి అక్షరానికి -1 చేయాలి. అంటే అక్షరం వెనక అక్షరం రాయగా
F-1= E, O-1= N, U-1 = T, N-1 = M, D- = C అంటే ENTMC
అలాగే GIVENలో ప్రతి అక్షరానికి - 1/వెనక అక్షరం రాస్తే
G - 1 = F, I - 1 = H, V - 1 = U, E - 1 = D, N - 1 = M
FHUDM సమాధానమవుతుంది.

5. **SMILE : DKHLR :: EXIST : -------**
ఎ) RSHWD బి) SRHWD
సి) RSHDW డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: SMILE పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాస్తే
S - 1= R, M- 1 = L, I - 1 = H, L- 1 = K, E - 1 = D
అంటే RLHKD దీనిని రివర్స్‌లో రాస్తే DKHLR అయింది. అలాగే EXIST పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాసి తరవాత వాటిని రివర్స్‌లో రాస్తే SRHWD సమాధానమవుతుంది.



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

6. **MAP : 30 :: AIM : --------**
ఎ) 23 బి) 24 సి) 26 డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MAPలో M అంటే 13వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. P అంటే 16వ అక్షరం. 13+1+16= 30. అలాగే AIMలో A అంటే మొదటి అక్షరం, I అంటే 9వ అక్షరం, M అంటే 13వ అక్షరం కాబట్టి 1 + 9 + 13 = 23 సమాధానమవుతుంది.

7. **EXAM: VCZN :: NOTE :-------**
ఎ) MLGV బి) GLVM
సి) GLMV డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: సవ్యదిశలో అయిదో అక్షరం E
అపసవ్య దిశలో అయిదో అక్షరం V
సవ్యదిశలో 24వ అక్షరం X
అపసవ్యదిశలో 24వ అక్షరం C
సవ్యదిశలో మొదటి అక్షరం A
అపసవ్యదిశలో మొదటి అక్షరం Z
సవ్యదిశలో 13వ అక్షరం M
అపసవ్యదిశలో 13వ అక్షరం N
అలాగే NOTEకు అపసవ్యదిశలో ఆయా సంఖ్యల అక్షరాలు రాస్తే MLGV సమాధానమవుతుంది

8. **CALM : 158 :: LONG: --------**
ఎ) 130 బి) 148 సి) 120 డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: అపసవ్యదిశలో 24 వ అక్షరం C
అపసవ్యదిశలో 26 వ అక్షరం A
అపసవ్యదిశలో 15 వ అక్షరం L
అపసవ్యదిశలో 14వ అక్షరం M
24 + 26 + 15 + 14 = 79. దీనికి రెట్టింపు 158
అలాగే LONG లోని అక్షరాలకు అపసవ్యదిశలో సంఖ్యలు వరసగా
15 + 12 + 13 + 20 = 60. దీనికి రెట్టింపు 120

9. **PARTNER: OBPUKFN :: CREATOR : -------**
ఎ) BSCBNPQ బి) BSCBQPN
సి) BBCSPQN డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

16	1	18	20	14	15	18	3	18	5	1	20	15	18
P	A	R	T	N	E	R	C	R	E	A	T	O	R
-1	+1	-2	+1	-3	+1	-4	-1	+1	-2	+1	-3	+1	-4
O	B	P	U	K	F	N	B	S	C	B	Q	P	N
15	2	16	21	11	6	14	2	19	3	2	17	16	4

10. **MISTAKE : IAEMSTK :: TEACHER: -------**
ఎ) EAETCHR బి) TACHEER
సి) ACETEHE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MISTAKE పదంలో అచ్చులకు (A, E, I, O, U) సంబంధించిన అక్షరాలను ముందుగా, తదుపరి మిగిలిన అక్షరాలు రాసారు. అలాగే TEACHER పదంలో అచ్చుల అక్షరాలు ముందుగా రాసి తరవాత మిగిలిన అక్షరాలు రాస్తే EAETCHR సమాధానమవుతుంది

11. **COUSIN: NSOCUI :: REASON:--------**
ఎ) NRSEAO బి) AESONR
సి) NSERAO డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ:

1	2	3	4	5	6	6	4	2	1	3	5
C	O	U	S	I	N	N	S	O	C	U	I
1	2	3	4	5	6	6	4	2	1	3	5
R	E	A	S	O	N	N	S	E	R	A	O

12. **KING : TMRP :: NIKE : ------**
ఎ) PRVM బి) VPRM సి) PRMY d) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: KING పదాన్ని రివర్స్‌లో రాస్తే GNIK ఇప్పుడు
సవ్య దిశలో ఏడో అక్షరం G
అపసవ్యదిశలో ఏడో అక్షరం T
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
ఇప్పుడు KING పదం TMRP గా మారింది
అలాగే NIKE పదాన్ని రివర్స్‌లో రాయగా EKIN వస్తుంది. ఇప్పుడు
సవ్యదిశలో 5వ అక్షరం E
అపసవ్యదిశలో 5వ అక్షరం V
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
కాబట్టి VPRM సమాధానమవుతుంది

13. **EAR : 90 :: BIG : --------**
ఎ) 126 బి) 128 సి) 104 డి) 118
సమాధానం: ఎ
వివరణ: EAR పదంలో వర్ణమాల ప్రకారం E అంటే 5వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. R అంటే 18వ అక్షరం. 5, 1, 18 లను గుణించగా 90 వస్తుంది. అలాగే BIG పదంలో B అంటే 2వ అక్షరం, I అంటే 9వ అక్షరం, G అంటే 7వ అక్షరం. 2, 9, 7 లను గుణించగా 126 వస్తుంది. సమాధానం 126

14. **SMILE : TOLPJ :: LAUGH : --------**
ఎ) CKMMX బి) MCXKM
సి) CXKMM డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

19	13	9	12	5	12	1	21	7	8
S	M	I	L	E	L	A	U	G	H
+1	+2	+3	+4	+5	+1	+2	+3	+4	+5
T	O	L	P	J	M	C	X	K	M
20	15	12	16	10	13	3	24	11	13

15. **ICE: HAB::BIG : -------**
ఎ) AGD బి) DAG సి) GAD డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

9	3	5	2	9	7
I	C	E	B	I	G
-1	-2	-3	-1	-2	-3
H	A	B	A	G	D
8	1	2	1	7	4

16. **TABLE : UDGSN :: CHAIR: ----------**
ఎ) DKERAG బి) DKFPA
సి) DKFPZ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

20	1	2	12	5	3	8	1	9	18
T	A	B	L	E	C	H	A	I	R
+1	+3	+5	+7	+9	+1	+3	+5	+7	+9
U	D	G	S	N	D	K	F	P	A
21	4	7	19	14	4	11	6	16	27

గమనిక: Z తరవాత A ను 27వ అక్షరంగా భావిస్తారు

మోడల్ - 3

సంఖ్యలతో పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో ఒక అంకెను దానికి ఒక రకమైన సంబంధాన్ని ఇస్తారు. మరో అంకె ఇచ్చి ఆ అంకెకు కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు.

1. **5: 125 :: 7: --------**
ఎ) 348 బి) 369 సి) 343 డి) 386
సమాధానం: సి
వివరణ: 5కి ఘనం 125 అలాగే 7 కి ఘనం 343

2. **11: 132 :: 14 : -------**
ఎ) 210 బి) 228 సి) 232 డి) 248
సమాధానం: ఎ
వివరణ: 11^2 + 11 = 121 + 11 = 132 అలాగే 14^2 + 14 = 196 + 14 = 210

3. **20:44:: 35: ---------**
ఎ) 85 బి) 74 సి) 88 డి) 92
సమాధానం: బి
వివరణ: 20 x 2 +4 = 44 అలాగే 35 x 2 +4 = 74 సమాధానమవుతుంది

4. **5:120:: 8: ---------**
ఎ) 502 బి) 512 సి) 508 డి) 504
సమాధానం: డి
వివరణ: 5 ఘనం 5^3 - 5 = 125 - 5= 120 అలాగే 8^3 - 8= 512 - 8 = 504

5. **3:27 :: 5: ---------**
ఎ) 120 బి) 125 సి) 315 డి) 425
సమాధానం: బి
వివరణ: 27 అనేది 3కి ఘనం అలాగే 125 అనేది 5కి ఘనం

6. **I + K : 60 :: L + T : ----------**
ఎ) 96 బి) 99 సి) 105 డి) 120
సమాధానం: ఎ
వివరణ: I + K అంటే 9 + 11 = 20. 20x3 = 60
I అంటే 9వ అక్షరం, K అంటే 11 వ అక్షరం అలాగే L + T అంటే 12 + 20 = 32. 32x 3= 96
L అంటే 12 వ అక్షరం, T అంటే 20 వ అక్షరం

7. **3: 81 :: 4 : ----------**
ఎ) 196 బి) 240 సి) 128 డి) 256
సమాధానం: డి
వివరణ: 3 x 3 x3 x 3 = 81 అలాగే
4 x 4 x 4 x 4 = 256

ఉద్యోగాలు

ముంబై పోర్ట్ ట్రస్ట్

ముంబై పోర్ట్ ట్రస్ట్ స్పోర్ట్స్ క్లబ్ - స్పోర్ట్స్ ట్రైనీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 56**
గేమ్స్ వారీ ఖాళీలు: అథ్లెటిక్స్ 5, షటిల్ బ్యాడ్మింటన్ 3, బాడీ బిల్డింగ్ 2, క్రికెట్ 8, ఫుట్‌బాల్ 9, హాకీ 9, కబడ్డీ 7, టేబుల్ టెన్నిస్ 2, వాలీబాల్ 6, వెయిట్ లిఫ్టింగ్ 5
అర్హత: ఆయా స్పోర్ట్స్ విభాగాలకు సంబంధించి జాతీయ/ అంతర్జాతీయ స్థాయిల్లో (2014, 2015, 2016 సంవత్సరాల్లో) పార్టిసిపేట్ చేసి ఉండాలి.
వయసు: ఆగస్టు 10 నాటికి 18 నుంచి 26 ఏళ్ల మధ్య ఉండాలి. ఎంపికైన ట్రైనీ స్పోర్ట్స్ అభ్యర్థులకు స్టయిపెండ్ కింద నెలకు రూ.15,000 + కిట్ రూ.10,000(ఏడాదికి) + మెడిక్లెయిమ్ + యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ రూ.3,500(ఏడాదికి) చెల్లిస్తారు. షేరింగ్ బేసిస్ మీద నివాస సౌకర్యం కల్పిస్తారు.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
చిరునామా: Jt General Secretary Mumbai Port Trust Sports Club, 2nd Floor, Railway Managers Building, Ramjibhai Jamani Marg, Near Vasant hotel, Ballard Estate, Mumbai - 400001
వెబ్‌సైట్: http://mumbaiport.gov.in

నిట్ రూర్కెలా

రూర్కెలాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)- **టీచింగ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 203**
పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
అర్హత: బిఇ/ బిటెక్/ బిఆర్క్/ ఎం ఆర్క్/ ఎంబిఏ/ పీజీడిబీఎంతోపాటు పిహెచ్‌డి పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, టెక్నికల్, పర్సనల్ ఇంటర్వ్యూ
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.nitrkl.ac.in

సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో ఆడి కృత్తిక మహోత్సవాలు



బంగారుపాళ్యం : మండలంలోని మొగిలీశ్వరాలయం, వజ్రాలపురం బోయకొండ గంగమ్మ ఆలయ ప్రాంగణంలోని సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఆడి కృత్తిక మహోత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మూలవర్లను ఆలయ అర్చకులు విశేషంగా అలంకరించి పూజాభిషేకాలు నిర్వహించారు. భక్తులు కావళ్లతో విచ్చేసి మొక్కుబడులు సమర్పించుకున్నారు.

వృద్ధాశ్రమంలో వైద్య శిబిరం



గంగవరం : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక జీవ దాత వృద్ధాశ్రమంలో వీఆర్ వైద్యశాల పాలీ క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వృద్ధులకు దంత సమస్యలను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. వృద్ధులకు, పాలు, పండ్లు ఇచ్చారు. కార్యక్రమంలో జీవదాత వృద్ధాశ్రమ నిర్వాహకులు మంజుల, ఆర్ఐ విష్ణురామ్, ఎంఎస్ఆర్ ఎడ్యుకేషనల్ ట్రస్టు కార్యదర్శి శ్యామ్‌ప్రసాద్, బీజేపీ నాయకులు రామన్న, సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయుడు తులసినాథం నాయుడు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రశంసా పత్రాల పంపిణీ



పలమనేరు : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్‌సీసీ, ఎన్‌ఎస్ ఎస్ విద్యార్థులకు ప్రిన్సిపాల్ బాబు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ నెల 9వ తేది జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో 400, 100 మీటర్ల పరుగు పందెంలోనూ, లాంగ్ జంప్, హై జంప్‌లలో నాలుగు బహుమతులు సాధించిన వైదీశ్వరికి ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందజేశారు. కళాశాలలో జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రిన్సిపాల్ బాబు మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లోనూ నైపుణ్యాన్ని ప్రదర్శించి దేశాభివృద్ధికి కృషి చేయాలన్నారు.

చైనా వస్తువులు బహిష్కరిద్దాం



పలమనేరు : భారత్ వస్తువులకు భరోసా ఇద్దాం-చైనా వస్తువులు బహిష్కరిద్దాం అంటూ పట్టణంలోని శ్రీమాతృభూమి సేవా సమితి సభ్యులు మంగళవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యానర్లు పట్టుకొని నినాదాలు చేస్తూ జాతీయ జెండాలతో విద్యార్థులతో కలసి ర్యాలీ నిర్వహించారు. సేవా సమితి సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా ఆడికృత్తిక ఉత్సవాలు





భక్తులతో కిటకిటలాడుతున్న టీఎస్ అగ్రహారంలోని సుబ్రహ్మణ్యస్వామి ఆలయం (ఇన్‌సెట్) విశేషాలంకరణలో సుబ్రహ్మణ్యస్వామి

పలమనేరు/రూరల్ : పట్టణ సమీపంలో టీఎస్ అగ్రహారం కొండపై వెలసిన సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో ఆడికృత్తిక ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మంగళవారం భక్తులు కావడి మొక్కుబడులు చెల్లించుకున్నారు. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలతోపాటు జిల్లా నలుమూలల నుంచి వచ్చి భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు అన్నదానం నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ శారద స్వామి వారిని దర్శించుకున్నారు. ఛైర్ పర్సన్ తో పాటు వైసీపీ సమన్వయ కర్త సీవీ కుమార్ పాల్గొన్నారు. అనంతరం మంత్రి అమరనాథరెడ్డి సతీమణి రేణుకారెడ్డి స్వామి వారిని దర్శించుకొన్నారు.

విద్యా సామగ్రి వితరణ

బంగారుపాళ్యం : మండలంలోని జిల్లేడుపల్లె మాజీ సర్పంచు రమణారెడ్డి 71వ జయంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం రమణా రెడ్డి ఫౌండేషన్ చే జిల్లేడుపల్లె, జె.కొత్తూరు, మంగళపల్లె ఉన్నత పాఠశాల, 65 వెంకటాపురం, పావనివాండ్లవూరు, తంబుగానిపల్లె, కొత్త వెంకటాపురం, సంక్రాంతిపల్లెల్లోని విద్యార్థులకు మంగళవారం ట్రస్టు సభ్యులు జయచంద్రారెడ్డి, మునీశ్వర్‌రెడ్డి, హేమచంద్రారెడ్డిలు విద్యాసామగ్రిని అందజేశారు.

ఘనంగా స్వాతంత్ర్య దిన వేడుకలు





బంగారుపాళ్యంలో జెండా ప్రదర్శన, పలమనేరు మున్సిపల్ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న ఛైర్‌పర్సన్ శారద తదితరులు

పలమనేరు : పట్టణంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ఛైర్‌పర్సన్ శారదకుమార్ గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి జెండా ఎగురవేశారు. వైస్ ఛైర్మన్ చాంద్‌బాషా, కమిషనర్ రామచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు. మంత్రి అమరనాథరెడ్డి కార్యాలయం వద్ద మంత్రి సతీమణి రేణుకారెడ్డి జెండా ఎగురవేశారు. జడ్పీటీసీ సభ్యురాలు శమంతకమణి, రూరల్ మండల టీడీపీ అధ్యక్షుడు జగదీష్ నాయుడు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ చాంద్‌బాషా పాల్గొన్నారు. పోలీస్‌స్టేషన్ వద్ద డీఎస్పీ శంకర్ జెండా, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ శ్రీనివాసులు, గ్రంథాలయం వద్ద విశ్రాంత ఉద్యోగులు, ఉపాధ్యాయులు జెండా ఆవిష్కరించారు. గ్రంథాలయాధికారి హేమంత్ కుమార్, ఉపాధ్యాయ సంఘ నాయకులు గురురాజారావు, ఫజులుల్లాఖాన్ , నరసింహులు, తాతయ్యనాయుడు పాల్గొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేసి విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. జూనియర్ సివిల్ జడ్జి కోర్టు వద్ద సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసులు, జూనియర్ సివిల్ జడ్జి విజయ్ కుమార్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే జాతీయ జెండాను పట్టుకొని పలమనేరు పరిరక్షణ సమితి సభ్యులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎన్జీవో సంఘ నాయకుడు ఆనంద్‌బాబు, సమితి అధ్యక్షుడు సిద్దయ్య, ప్రధాన కార్యదర్శులు నరసింహులు, సీతారామయ్య, ఎన్జీవో సంఘ నాయకులు పాల్గొన్నారు. నియోజకవర్గ టీడీపీ ఇన్ చార్జి ఆర్వీఎస్ బోస్ బాలాజీ కో ఆపరేటీవ్ సూపర్ బజార్ ఆవరణలో జెండా ఎగురవేశారు. అలాగే ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు బజారు వీధిలో త్రివర్ణ జెండాను ఎగురవేసి వందనం చేశారు.

గంగవరం : స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ కృష్ణమ్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచు మురళీ, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ నాగయ్య, పోలీస్‌స్టేషన్ ఆవరణలో సీఐ రవికుమార్, పీహెచ్ సీలో డాక్టర్ సంధ్య, ఎంఈఐ కార్యాలయంలో ఎంఈఐ శివారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

పెద్దపంజాణి : ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మురళీకృష్ణ, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సురేంద్ర, ఎమ్మార్సీలో ఎంఈవో హేమలత, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ రాజశేఖర్, విద్యుత్ సబ్ స్టేషన్ లో ఏఈ ఉమాపతి, ఉపాధి కార్యాలయంలో ఏపీవో గౌరీశంకర్, వ్యవసాయాధికారి కార్యాలయంలో ఏవో పరమేశ్వరి జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు.

బైరెడ్డిపల్లె : స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణలో ఎంపీపీ విమలమ్మ, జడ్పీటీసీ రాధమ్మ, వైస్ ఎంపీపీ రెడ్డెప్ప, సర్పంచు వెంకటేష్ పాల్గొన్నారు. ఎమ్మార్సీ కార్యాలయం వద్ద ఎంఈవో సాయిలీల, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ కృష్ణమోహన్ , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్యాధికారి డాక్టర్ శివప్రతాప్, కమ్మనపల్లె గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ లోకనాథం, ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ వెంకటరమణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కస్తూర్బా పాఠశాలలో ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి జడ్పీటీసీ రాధమ్మ బహుమతులు పంపిణీ చేశారు. పెద్దచల్లారుగుంట పాఠశాల విద్యార్థులకు పోటీలు నిర్వహించి హెచ్ ఎం బాలసుందరం బహుమతులు అందజేశారు. బేలుపల్లె ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు దాత రాఘవేంద్రరావు వితరణతో సర్పంచు విజయలక్ష్మీ బ్యాగులు పంపిణీ చేశారు. బైరెడ్డిపల్లె నాలుగు రోడ్ల కూడలిలోని ఆటో కార్మికుల యూనియన్ వారు ఉప్పుతో తీర్చిదిద్దిన భారతదేశ చిత్రపటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

బంగారుపాళ్యం : మండల పరిషత్ కార్యాలయం, ఎమ్మార్సీ, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఎంపీపీ సుచిత్ర పతాకావిష్కరణ చేశారు. మేజర్ పంచాయతీ కార్యాలయం, గోమతి స్పిన్నర్స్‌లో జడ్పీ మాజీ ఛైర్మన్ కుమార్ రాజా, మార్కెట్ కమిటీలో ఛైర్మన్ జయచంద్రనాయుడు, ప్రభుత్వాస్పత్రి నందు ఛైర్మన్ భుజగేంద్రనాయుడు, పోలీస్‌స్టేషన్ లో ఎస్ఐ నెట్టికంఠయ్య, తహసీల్దార్ కార్యాలయంలో డీటీ ఇన్బనాథన్ పతాకావిష్కరణ చేశారు. మండల కేంద్రంలోని దళితవాడ యువకులు సుమారు 300 అడుగులకు పైగా ఉన్న జాతీయ జెండాతో జాతీయ రహదారిపై ప్రదర్శన నిర్వహించారు.





బాలాజీ కో ఆపరేటీవ్ సూపర్ బజారు వద్ద జెండా వందనం, పలమనేరు పరిరక్షణ సమితి సభ్యుల ర్యాలీ



పోలీస్ స్టేషన్ వద్ద జెండా వందనం



పలమనేరు కోర్టు వద్ద ...



పెద్దపంజాణి ఉన్నత పాఠశాలలో...



గంగవరం పంచాయతీ కార్యాలయం వద్ద..



బైరెడ్డిపల్లెలో జెండా ఆవిష్కరణ

ఆంధ్రజ్యోతి
చిత్తూరు
బుధవారం 16 ఆగస్టు 2017
కుప్పం

వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు



వి.కోట : మండల పరిధిలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. రామాపురంలో త్రైత సిద్ధాంత భగద్గీత వారు గ్రామస్థుల సహకారంతో మురళీకృష్ణుడిని కొలువుదీర్చారు. కోలాటలు, పండరి భజనలు చేస్తూ శ్రీకృష్ణుడి గీతాలాపనతో సందడి చేశారు. గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

మహనీయుల త్యాగఫలమే స్వాతంత్ర్యం





ద్రావిడ యూనివర్సిటీలో జెండా ఆవిష్కరణ చేస్తున్న వీసీ సత్యనారాయణ తదితరులు - రామకుప్పంలో ...

గుడుపల్లె : స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు త్యాగఫలం చేశారని, వారి త్యాగఫలమే స్వాతంత్ర్యమని ద్రావిడ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య సత్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ద్రావిడలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ స్వాతంత్ర్యం తర్వాత మనదేశం శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎంతో అభివృద్ధి సాధించినట్లు పేర్కొన్నారు. యువత దేశాభివృద్ధికి కృషి చేయాలన్నారు. భారతదేశంలో అనేక వనరులు ఉన్నాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కుప్పం: కుప్పం నియోజకవర్గ వ్యాప్తంగా మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వ, ప్రభుత్వేతర కార్యాల యాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. వ్యాపార సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలపై జాతీయ పతకాలు రెపరెపలాడాయి. కుప్పం తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దార్ మునినారాయణ, ప్రభుత్వ వృత్తి విద్యా జూనియర్ కళాశాల, ఎంఎఫ్‌సీ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాళ్ళు ఈశ్వర్‌రెడ్డి, రామిసుబ్బారెడ్డి, శివప్రసాద్‌లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కడా కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయాల్లో సైతం స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. రెస్కో కార్యాలయంలో వైస్ చైర్మX చలపతి, టీడీపీ కార్యాలయంలో ఆర్.శ్రీనివాసులు మువ్వన్నెల జెండాను ఎగుర వేశారు. విద్యార్థులు దేశ భక్తి గీతాలు ఆలకిస్తూ భారతX మాతకీ జై అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.

శాంతిపురం : మండల సచివాలయం వద్ద ఎంపీపీ పుష్ప, సింగిల్ విండో కార్యాలయం వద్ద అధ్యక్షుడు త్యాగరాజు, పీహెచ్‌సీ వద్ద చైర్మX వెంకటాద్రినాయుడు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. చిన్నారిదొడి పాఠశాలలో సర్పంచX కేశవరెడ్డి, 64-పెద్దూరు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు కృష్ణయ్య, ఎస్‌గొల్లపల్లెలో హరినాథ్‌రెడ్డి, మఠంలో సర్పంచX వెంకటరామప్ప జెండా వందనం చేశారు. సోలిశెట్టిపల్లె పాఠశాలలో ఎంపీటీసీ శ్రీరాములు, సీ.బండపల్లెలో సర్పంచX చంద్ర, అనికెరలో సర్పంచX అజ్జీబీరప్ప, ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ మురళీమోహX, రాళ్ళబూదుగూరులో ఎస్‌ఎంసీ చైర్మX చలపతి, శివ రాంపురం పాఠశాలల్లో సర్పంచX భాస్కర్, నర్సరీ శేఖర్ జెండా ఎగుర వేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ, తహసీల్దార్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

రామకుప్పం : మండల సచివాలయంలో ఎంపీపీ హేమలతారెడ్డి, పంచాయతీ కార్యాలయంలో సర్పంచX షకీలాబీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చైర్మX సీతాపతి, పోలీస్ స్టేషX లో ఎస్‌ఐ సురేష్, రెస్కో కార్యాలయంలో ఏడీఈ మదX మోహX, వ్యవసాయాధికారి కార్యాలయంలో వైస్ ఎంపీపీ భార్గవి, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో జయశంకర్, పశువైద్యశాలలో పశువైద్యాధికారి వినోద్, ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ పద్మశ్రీ, గురుకుల కళాశాలలో ప్రిన్సిపాల్ రామకృష్ణ, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ నీరజ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. టీడీపీ మండలాధ్యక్షుడు ఆంజినేయరెడ్డి, రెస్కో డైరెక్టర్ చలపతి, ఏఎంసీ డైరెక్టర్ రామకృష్ణప్ప, తహసీల్దార్ ఖాదర్‌షరీఫ్, ఎంపీడీవో శివప్రసాద్,, వ్యవసాయాధికారి షణ్ముగం తదితరులు పాల్గొన్నారు. విజలాపురం కస్తూర్బా పాఠశాల విద్యార్థులకు ఎస్‌ఐ సురేష్, టీడీపీ నేత పట్రానారాయణ, వీర్నమల పాఠశాల విద్యార్థులకు కుప్పానికి చెందిన జనార్ధX, కావలిమడుగు పాఠశాల విద్యార్థులకు గొల్లపల్లెకు చెందిన తాగునీటి సంఘం మాజీ చైర్మX నాగభూషణంరెడ్డి నోటు పుస్తకాలు పంపిణీ చేశారు.

కుప్పం రూరల్ : మండల టీడీపీ అధ్యక్షుడు చౌడప్ప గొనుగూరులోని జాతీయ జెండా ఆవిష్కరించారు. కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో వైస్ చైర్మX డా. సునీల్‌రాజ్, సీఈవో సాగర్‌రాజ్ జెండా ఆవిష్కరించారు. చీలెపల్లెలో సర్పంచX రాధాహరి, వైస్ సర్పంచX మురుగేష్ జెండా ఆవిష్కరించి పిల్లలకు చాక్లెట్లు పంచారు.









కుప్పం రెస్కో, టీడీపీ కార్యాలయంలో, శాంతిపురం మండల సచివాలయం వద్ద జెండా ఆవిష్కరణ, ఆదర్శ పాఠశాలలో నృత్యం చేస్తున్న విద్యార్థులు

71 అడుగుల జెండాతో ప్రదర్శన



71 అడుగుల జెండాతో వాణి పాఠశాల విద్యార్థులు(ఇన్‌సెట్) దేశనాయకుల వేషధారణలో టెక్నో చిన్నారులు

వి.కోట : దేశ 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మండల పరిధిలో ఘనంగా జరుపుకున్నారు. మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపీపీ సులోచన, రెవిన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఉమామహేశ్వరయ్య, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ రాజశేఖర్, గ్రామ సచివాలయం దగ్గర సర్పంచ్ రామకృష్ణప్ప, జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి జాతీయ జెండాను ఎగుర వేసి వందన సమర్పణ చేశారు. చైతన్య టెక్నో పాఠశాలలలో చిన్నారులు దేశభక్తుల వేషధారణతో ఆకట్టుకున్నారు. బాలికోన్నత పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు పంపిణీ చేశారు. వాణి పాఠశాల విద్యార్థులు 71 అడుగుల జాతీయ జెండాను ప్రత్యేకంగా పదర్శన చేపట్టారు. వి.కోట హైస్కూల్ విద్యార్థులు దేశ చిత్రపటం ఆకారంలో నిల్చుని దేశభక్తిని చాటారు.

భక్తిశ్రద్ధలతో ఆడికృత్తిక వేడుకలు



వి.కోట : ఆడికృత్తిక వేడుకలను మండల పరిధిలో అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. దుర్గం కొండ, సీవీఆర్ కొండ, యాదగిరికొండపై కావళ్ళు చెల్లించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. ఇంటికొక్కరు చొప్పున కావళ్ల మోసి కొండకు కాలినడకన తరలి వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. వి.కోట పట్టణంలో సత్యసాయినగర్ ఓ భక్తుడు ఒంటినిండా వంద సూదులు గుచ్చుకుని కావడిని దవడకు పెట్టుకుని మొక్కులు తీర్చుకున్నాడు.

ఆడికృత్తిక వేడుకలో అన్నదానం



కుప్పం : కుప్పం పట్టణంలోని మురుగX ఆలయాలలో మంగళవారం ఆడికృత్తిక వేడుకలు వైభవంగా జరిగాయి. మునస్వామిపురం బైపాస్ రోడ్డు వద్ద వెలిసిన మురుగుని ఆలయంలో జడ్పీటీసీ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. నేతాజీ రోడ్డులోని మిగిలిన ఆలయాలలో సైతం ఆడికృత్తికను పురస్కరించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

వైభవంగా కూసూరులో ఆడికృత్తిక



కుప్పం రూరల్ : కుప్పం మండలం చెక్కునత్తం పంచాయతీ కూసూరులో ఆడికృత్తిక వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. స్వామివారిని అభిషేకాలతో అర్చకులు పూజలు చేపట్టారు. వేదమంత్రాలతో కావళ్ళను స్వామివారికి చెల్లించారు. భక్తులు పొక్లెయినర్ ద్వారా వీపునకు కొక్కీలు వేసుకుని పూలమాలతో స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. కంగుంది వద్ద వెలిసిన పాలారు నది వద్ద బాలసుబ్రమణిస్వామి ఆడికృత్తిక పూజలు చేశారు.

బైరెడ్డిపల్లె : మండలంలోని నెల్లిపట్ల సుబ్రహ్మణ్య స్వామి ఆలయం, తీర్థం - కోట్రేపల్లె సుబ్రహ్మణ్య స్వామి ఆలయాల్లో మంగళవారం ఆడికృత్తిక వేడుకలన జరుపుకున్నారు. భక్తులు కావళ్ల తీసుకొచ్చి మొక్కుబడులు చెల్లించుకున్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం



బైరెడ్డిపల్లె : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కళాతరంగిణి సంస్థ ఆధ్వర్యంలో ఫ్యాన్సీ డ్రస్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పలువురు చిన్నారులు పలు వేషధారణలతో ఆకట్టుకున్నారు. గెలుపొందిన విజేతలకు కళాతరంగిణి సంస్థ వ్యవస్థాపకుడు రాజేష్‌బాబు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతుమిత్ర కన్వీనర్ మురళీధర్ పాల్గొన్నారు.

కృష్ణాష్టమి వేడుకల్లో ఆర్వీఎస్ బోస్



పలమనేరు రూరల్ : పట్టణం పాతపేటలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకల్లో మంగళవారం నియోజకవర్గ టీడీపీ ఇX చార్జి ఆర్వీఎస్ బోస్, ఆయన సతీమణి జయంతి పాల్గొన్నారు. స్వామి వారికి పూజలు నిర్వహించారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యార్థులకు అడ్మిషన్లు లభిస్తాయి. ఫలితాలు ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీ, సోదరుల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది. ప్రేమలు ఫలిస్తాయి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఇల్లు, స్థల సేకరణ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆనుకున్న డబ్బు సకాలంలో చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

మిథునరాశి: (మే21-జూన్21): విద్యా సంస్థల్లో ప్రవేశంపై ఒక నిర్ణయానికి వస్తారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం. వాహనాల కొనుగోలుకు అనుకూల సమయం. కీలకమైన మెయిల్స్, పత్రాలు అందుకుంటారు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన ఒత్తిడి తగ్గుతుంది. వేడుకలు, శుభకార్యాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఫొటోగ్రఫీ, గ్రానైట్, గ్రాఫిక్స్, రచనా రంగాల వారికి ప్రోత్సాహకరం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పొదుపు పథకాలు, పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. శుభకార్యాలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సహకార సంఘాలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. బృంద కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రముఖులను కలుసుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. సినీ, రాజకీయ, ప్రభుత్వ రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వివాహాది శుభకార్యాలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. ఆర్థికపరమైన వ్యూహాలు, ప్రణాళికలు అమలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): రుణాలు, పెట్టుబడుల విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. రుణాలు మంజూరవుతాయి. ఇంక్రిమెంట్లు లభిస్తాయి. సంస్మరణల్లో పాల్గొంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వివాహాది శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల నుంచి శుభ సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ రంగాల వారికి శుభప్రదం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వ్యవసాయం, వ్యాపార రంగంలోని వారికి నిధులు సర్దుబాటవుతాయి. సహోద్యోగుల ఆంతరంగిక విషయాలు చర్చకు వస్తాయి. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగుల నియామకాలకు అనుకూలం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రేమానుబంధాలు బలపడతాయి. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. పెట్టుబడులు లాభిస్తాయి. వివాహాది, శుభకార్యాల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): గృహారంభ, ప్రవేశాలకు అనుకూలం. వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. సీట్లు, స్థలం మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తిచేస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

మేమేం తక్కువ.....?

● మసీదులు, మదరసాలు, ఈద్గాల్లో జాతీయ పతాక రెపరెపలు





◄ మదనపల్లె పట్టణం నక్కలదిన్నె ఈద్గా మైదానంలో పతాకావిష్కరణ-పాల్గొన్న ముస్లింలు



చిత్తూరు అరబిక్ మదరసాలో సంబరాలు

ఆంధ్రజ్యోతి,చిత్తూరు: గతానికి భిన్నంగా ప్రార్థనా మందిరాలు, విద్యాలయాలు, ప్రార్థనా మైదానాల్లో జాతీయ పతాకాలు రెపరెపలాడాయి. ఔత్సాహికులు మువ్వన్నెల జెండాలు చేతపట్టి మోటర్ సైకిళ్ళతో ర్యాలీలు నిర్వహించారు. వందలాది మీటర్ల నిడివి కలిగిన భారీ పరిమాణపు త్రివర్ణ పతాకాలను ప్రదర్శించారు. పెద్దఎత్తున జనంతో సభలు జరిపి స్వతంత్ర పోరులో తమవారి పాత్రను లోకానికి గుర్తు చేశారు. దేశ రక్షణ విధులు నిర్వర్తించి అలసిసొలసి సేదదీరుతున్న విశ్రాంత సైనికులను సన్మానించారు. అంతిమంగా దేశభక్తిని చాటడంలో తామేం తక్కువ కాదని జెండా పైకెత్తి మరీ చాటారు ముస్లిం మైనారిటీలు.

మదనపల్లె ఈద్గాలో మువ్వన్నెల జెండా రెపరెపలు

మదనపల్లె పట్టణం నక్కలదిన్నెలో వున్న ఈద్గా మైదానం ఏడాదిలో కేవలం ఇస్లాం పర్వ దినాల్లో మాత్రమే జనంతో కళకళలాడుతూ కనిపిస్తుంది. అలాంటిది మంగళవారం భారీ ఎత్తున ముస్లిం సోదరులు ఈద్గా మైదానంలో గుమిగూడారు. సామూహిక ప్రార్థనలు జరిపేటపుడు ఆచరించే క్రమశిక్షణతోనే జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. భక్తిశ్రద్ధలతో జెండా వందనం చేశారు. ఇక కదిరి రోడ్డులోని వక్ఫ్ బోర్డుకు చెందిన టిప్పు సుల్తాన్ గ్రౌండ్స్‌లో కూడా భారీ ఎత్తున సభ జరిపారు. మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్వాతంత్ర సంగ్రామంలో ముస్లిం యోధుల పోరాటం, త్యాగాలను ఉదాహరణలతో వివరించారు. మాజీ సైనికులను సన్మానించారు. సీటీఎం రోడ్డులోని మదీనా మసీదు వద్ద కూడా రిటైర్డు డీఎఫ్‌వో సయ్యద్ మీర్ ఆధ్వర్యంలో ముస్లింలు జాతీయ జెండా ఎగురవేసి వేడుకలు జరుపుకున్నారు.

వాల్మీకిపురంలో జెండా పండుగ

వాల్మీకిపురం పట్టణంలో ముస్లిం యువత సోమవారమే స్వతంత్ర వేడుకల సన్నాహకంగా ర్యాలీ జరిపారు. మంగళవారం నిమ్మనపల్లె బస్టాండులోని జామియా మసీదు కూడలిలో 300 అడుగుల భారీ జాతీయ పతాకాన్ని ప్రదర్శించారు. ఆళ్ళగడ్డ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మేజిస్ట్రేట్ దివాకర్ ముఖ్య అతిథిగా హాజరై పతాకావిష్కరణ చేశారు. పట్టణంలోని అన్ని మసీదులకూ చెందిన ముతవల్లీలు, పెద్దసంఖ్యలో ముస్లింలు హాజరైన ఈ కార్యక్రమంలో మత పెద్దలు అబ్దుల్ అజీమ్, జవాద్ హుస్సేన్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.పీలేరు పట్టణంలో 13 మసీదుల కమిటీలకు చెందిన ప్రతినిధులు, ముతవల్లీలు, పెద్దసంఖ్యలో ముస్లిం సోదరులు స్వతంత్ర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. జాతీయ పతాకాలు చేతపట్టిన ముస్లిం యువత మోటర్ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం క్రాస్ రోడ్డులో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చివరగా పట్టణంలో అన్నదానం చేశారు.

చిత్తూరు, కలికిరి మదరసాల్లో స్వతంత్ర దిన వేడుకలు

చిత్తూరు కన్నయ్యనాయుడు కాలనీలోని అరబిక్ మదరసాలో స్వాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ ఖాజీ సయ్యద్ కమాలుల్లా జహూరీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే స్థానిక పాత బస్టాండులో జమాయత్ ఉల్మా హింద్ ఆధ్వర్యంలో ముస్లింలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. ఇక కలికిరిలో కూడా జమాయత్ ఉల్మా హింద్ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి ముస్తఫా హజరత్ స్వాతంత్ర వేడుకలు జరిపారు. మదరసా వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పుంగనూరులో సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా ఆద్వర్యంలో పెద్దసంఖ్యలో ముస్లింలు స్వతంత్ర వేడుకల్లో పాల్గొన్నారు. 150 అడుగుల పొడవైన జాతీయ పతాకాన్ని ప్రదర్శిస్తూ పట్టణంలో ఊరేగింపు జరిపారు. యూసుఫ్, అతిక్ బాషా, ఫయాజ్, చాంద్ బాషా తదితరులు కార్యక్రమానికి నాయకత్వం వహించారు.



వాల్మీకిపురం జామియా మసీదు కూడలిలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఆళ్ళగడ్డ జూనియర్ సివిల్ జడ్జి దివాకర్

మార్కెట్ ధరలు

తిరుపతి బులియన్

24 క్యారెట్ల అపరంజి	**బంగారు**
10గ్రాముల ధర	రూ.30,020
22 క్యారెట్ల ఆర్నమెంటు	**బంగారు**
గ్రాము ధర	రూ.2,769
రిటైల్ వెండి గ్రాము ధర	రూ.42.10


మదనపల్లెలో

పట్టుగూళ్ల ధరలు

కనిష్ఠం	275.10
గరిష్ఠం	346.00
సగటు	311.00

టమోటా ధరలు

మొదటి రకం	
కనిష్ఠం	40.00
గరిష్ఠం	50.00
రెండో రకం	
కనిష్ఠం	25.00
గరిష్ఠం	30.00



కోడిగుడ్లు (నెక్)

రైతు గేటు ధర-చిత్తూరు (వందగుడ్లు)	390.00
చెన్నై	: 397.00

డీపీపీ పరీక్షల్లో విజేతలకు బహుమతులు



ప్రశంసాపత్రం అందుకుంటున్న తనూశ్రీ

తిరుపతి(టీటీడీ): టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఇటీవల నిర్వహించిన ధర్మపరిచయం, ధర్మప్రవేశిక పరీక్షల్లో జిల్లా స్థాయిలో విజేతలకు టీటీడీ ఈవో ఏకే సింఘాల్ బహుమతులను ప్రదానం చేశారు. మంగళవారం టీటీడీ పరిపాలనా భవనం పరేడ్ గ్రౌండ్స్‌లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులకు ఈవో ప్రశంసాపత్రాలను అందజేశారు. ధర్మపరిచయంలో చిత్తూరులోని శ్రీవాణి విద్యాలయంలో ఆరో తరగతి చదువుతున్న ఎం.చరణ్‌తేజ, మదనపల్లెలో జడ్పీ హైస్కూల్‌లో ఏడో తరగతి విద్యార్థిని కె.తనూశ్రీ, పీలేరు ఎంజీపీఏపీ బీసీడబ్ల్యూఆర్ పాఠశాలలో ఏడో తరగతి విద్యార్థిని పి.రాధిక ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందుకున్నారు. ధర్మప్రవేశికలో చౌడేపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థి ఎ.చంద్రశేఖర్, సోమల మండలం కందూరు విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థిని ఎన్.కళ్యాణి, వరదయ్యపాళెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థి డి.మునిబాబు వరుసగా మూడు బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జేఈవో పోలా భాస్కర్, ధర్మప్రచార ప్రచార కార్యదర్శి ఎ. రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

నేడు హిందీ, తమిళం, ఉర్దూ

భాషా పండితుల బదిలీ కౌన్సెలింగ్

రేపు 440 మంది తెలుగు భాషా పండితులకు బదిలీలు

చిత్తూరు సిటీ: 276 మంది హిందీ, తమిళం, ఉర్దూ భాషా పండితుల బదిలీల కౌన్సెలింగ్ బుధవారం జరుగనుంది. నగర పీసీఆర్ హైస్కూల్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి డీఈవో శామ్యూల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు పీసీఆర్ ఉన్నత పాఠశాల డీ, సీ, ఈ, బీ బ్లాకుల్లో 257 మంది హిందీ, ముగ్గురు తమిళం, 16 మంది ఉర్దూ భాషా పండితుల బదిలీలకు కౌన్సెలింగ్ చేపడతామన్నారు. అర్హులైన వారందరూ బుధవారం మధ్యాహ్నం 2 గంటలకల్లా హైస్కూల్ వద్దకు రావాలని కోరారు. జిల్లాలోని 440 మంది తెలుగు భాషా పండితుల బదిలీల కౌన్సెలింగ్ గురువారం మధ్యాహ్నం పీసీఆర్ హైస్కూల్‌లో నిర్వహిస్తామని ఆయన వివరించారు.

కార్యక్రమం ఇలా..

- 8..20 గంటలకు పెరేడ్ ప్రారంభం
- 8.50 గంటలకు స్టేడియంకు చేరుకున్న డీజీపీ సాంబశివరావు
- 8.55 గంటలకు స్టేడియంకు విచ్చేసిన చీఫ్ సెక్రటరీ దినేశ్ కుమార్
- 8.58 గంటలకు స్టేడియం చేరుకున్న సీఎం చంద్రబాబు
- 9.00 గంటలకు వేదికపైకి చేరుకుని, జెండా ఆవిష్కరించిన చంద్రబాబు
- 9.02 గంటలకు పెరేడ్ పరిశీలనకు ఓపెన్ టాప్ జీప్‌లో బయలుదేరిన సీఎం
- 9.13 గంటలకు పరిశీలన పూర్తి చేసుకుని, వేదిక వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రి
- 9-15 గంటలకు కవాతు ప్రారంభం
- 9. 26 గంటలకు శకటాల ప్రదర్శన ఆరంభం
- 9.40 గంటలకు ప్రదర్శన ముగింపు
- 9.41 గంటలకు మెడల్స్ బహూకరణ ప్రారంభం
- 10.04 గంటలకు సీఎం ప్రసంగం
- 11.26 గంటలకు పురస్కార గ్రహీతలతో సీఎం ఫొటోలు
- 11. 32 గంటలకు బైక్ టాటూ షో ప్రారంభం
- 11.56 గంటలకు ముగిసిన షో
- 11.57 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభం
- 12.03కు స్టేడియం నుంచి బయలుదేరిన సీఎం

- తిరుపతి నగరం

పరాక్రమ పతక విజేతలు





సీఎం చంద్రబాబు చేతుల మీదుగా పరాక్రమ పతకాలు అందుకుంటున్న తిరుపతి ఈస్ట్ డీఎస్పీ ముప్పిశెట్టి మునిరామయ్య.. చిత్తూరు పోలీసు జిల్లా డీఎస్పీ నంటూరు సుబ్బారావు.. తిరుపతి సీసీఎస్ ఎస్ఐ కరణం చంద్రశేఖర్‌పిళ్లై.. ఏఆర్ఎస్ఐ (తిరుపతి పీటీసీ) బి.లక్ష్మయ్య.. కుప్పం హెడ్ కానిస్టేబుల్ కె.సుందరం ముదలియార్ చక్రవర్తి

ఉత్కంఠ రేపిన బైకు ఫీట్లు

ప్రత్యేకంగా అభినందించిన సీఎం చంద్రబాబు

తిరుపతి నగరం: పంద్రాగస్టు వేడుకల్లో బైక్ టాటూ షో హైలెట్‌గా నిలిచింది. పోలీసు కానిస్టేబుళ్లు ఎంతో సాహసంతో బైక్‌లపై చేసిన విన్యాసాలు ఆద్యంతం దడ పుట్టించాయి. బైక్‌లను ఎదురెదురుగా నడుపుతూ...పక్క పక్కనే వాయువేగంతో దూసుకెళ్లే బైకర్ల ఫీట్లు గగుర్పాటుకు గురిచేశాయి. బాహుబలి సినిమా తరహాలో శివలింగాన్ని భుజానెత్తుకుని బైక్‌పై నిలుచుకుని వెళ్లే ఫీట్‌ను జనం ఎంజాయ్ చేశారు. హ్యాండిల్‌ను పట్టుకోకుండా...బైక్‌పై కూర్చొని కాసేపు, నిలుచుకుని ఇంకాసేపు, పడుకుని ఇంకోసారి...ఇలా అన్ని రకాల విన్యాసాలను జనం ఎంతో ఉద్విగ్నంగా వీక్షించారు. నిప్పు మధ్యలోంచి దూసుకురావడం, ట్యూబ్‌లైట్లను ఢీ కొట్టి సురక్షితంగా బయటపడడం వంటి ప్రమాదకర విన్యాసాలకూ వెనుకాడలేదు. ఓపెన్ టాప్ జీప్ రన్నింగ్‌లో వుండగా డ్రైవర్ వదిలేసి దూరంగా వెళ్లిపోయే దృశ్యం జనాన్ని కలవరపాటుకు గురిచేసింది. అంతకు మునుపే ఓ బైకర్ అనూహ్యంగా కిందకు పడిపోగా, బైక్ నేరుగా జనాల్లోకి వెళ్లిన సంఘటన చోటు చేసుకోవడంతో ఆందోళన రెట్టింపు అయ్యింది. తీరా... ఆ ఓపెన్ టాప్ జీప్ డ్రైవర్ తాపీగా వచ్చి డ్రైవింగ్ సీట్‌లో కూర్చున్నాకే ఫీవర్ తగ్గింది. మధ్యమధ్యలో ఓ రైడర్ జోకర్ గెటప్‌లో చేసిన ప్రదర్శన నవ్వులు పూయించింది. ఐజీ మీనా పర్యవేక్షణలో పదిహేను రోజుల పాటు శిక్షణ పొందిన పోలీసు కానిస్టేబుళ్లు ఇలా పంద్రాగస్టు వేడుకల్లో తమ సత్తా చాటారు. పోలీసు కానిస్టేబుల్స్ నిర్వహించిన బైక్ విన్యాసాలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును సైతం ఆకట్టుకున్నాయి. షో పూర్తయిన వెంటనే చంద్రబాబు బైకర్ల వైపు వడివడిగా నడిచి వెళ్లి అద్భుత విన్యాసాలను ప్రదర్శించిన ప్రతి ఒక్కరినీ అభినందించారు. ప్రత్యేక బహుమతిని ప్రదానం చేసి వారిని ప్రోత్సహించారు.



నడుస్తున్న జీపు నుంచి దూకి అబ్బురపరచిన పోలీసు విన్యాసాల శిక్షకుడు









క్రైజాలా అప్లికేషన్ లక్కీడ్రా విజేత వి.మదన్‌మోహన్ (తిరుపతి)

హైటిలో రాగిబాల్

తిరుపతి నగరం: పంద్రాగస్టు వేడుకల్లో ప్రముఖులకు ఆతిధ్యం ఇచ్చేందుకుగాను ఎస్వీయూ స్టేడియంలో హైటి ఏర్పాటు చేశారు. ఇందులో అనేక ఆహార పదార్థాలతో పాటు రాగి ముద్దలను ప్రత్యేకంగా తయారు చేయించి ఉంచారు. ఇంకా పొంగళి, ఉప్మా, పెసరట్టు, ఇడ్లీ, వడ, అల్లం, టమోటా, పుదీనా, చట్నీలు, బ్రెడ్, సాస్, దూద్‌పెడా, జిలేబీ, సాల్ట్‌బిస్కట్లు, వెన్న బిస్కట్లు, డ్రై ఫ్రూట్ అండ్ నట్ స్వీట్లు, టీలను అతిథులకు అందుబాటులో ఉంచారు. ఉదయం అల్పాహారానికిగాను ఈ హైటీని ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హైటీలో పాల్గొనాల్సి ఉన్నా, సమయాభావం వల్ల వెళ్లిపోయారు.

వెల్‌డన్ మహంతి



తిరుపతి(నేరవిభాగం): తిరుపతి అర్బన్ ఎస్పీ అభిషేక్ మహంతిని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అభినందించారు. వేడుకల అనంతరం తనను కలిసిన ఎస్పీతో మాట్లాడుతూ ఏర్పాట్లు బాగా చేశారంటూ ముఖ్యమంత్రి కితాబిచ్చారు.

కవాతు ప్రదర్శనకు పురస్కారం

తిరుపతి నగరం: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కవాతు ప్రదర్శించిన ఉత్తమ దళాలకు పురస్కారం లభించింది. ఆర్మ్‌డ్ కంటిన్జెన్స్ విభాగంలో విశాఖ బెటాలియన్‌కు ప్రథమ బహుమతి లభించగా, తమిళనాడు బెటాలియన్‌కు ద్వితీయ బహుమతి దక్కింది. నాన్ ఆర్మ్‌డ్ కంటిన్జెన్స్ విభాగంలో తొలి బహుమతి ఎన్‌సీసీ బాలికల విభాగానికి దక్కగా, ద్వితీయ బహుమతి మాజీ సైనికులకు దక్కింది. ఉత్తమ కవాతు నిర్వహించిన దళాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు బహుమతులను ప్రదానం చేశారు.

అలరించిన నృత్యాలు







మరింత బాధ్యతగా పని చేద్దాం

జిల్లా కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న

తిరుపతినగరం: స్వాతంత్ర దినోత్సవ స్ఫూర్తితో మరింత బాధ్యతగా పనిచేద్దామని జిల్లా కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న పిలుపునిచ్చారు. వేడుకల్లో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర స్థాయి వేడుకలు తిరుపతిలో జరగడం జిల్లా ప్రజల అదృష్టంగా భావించారు. పోలీసుల పెరేడ్, బైక్ విన్యాసాలు, శకటాల ప్రదర్శనలు అందర్నీ ఆకట్టుకున్నాయని అన్నారు. వర్షం వల్ల తరచూ పనులకు అంతరాయం ఏర్పడడం వల్ల ఆందోళన చెందినా...చివరకు సజావుగా జరగడం సంతోషకరమన్నారు. జిల్లా అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిధులు మంజూరు చేయడం హర్షణీయమన్నారు. తిరుపతి నగరపాలక సంస్థలో తాజాగా విలీనమైన ముత్యాలరెడ్డిపల్లె, తిమ్మినాయుడుపాళెం, రాజీవ్‌నగర్ అభివృద్ధికే ప్రత్యేకంగా 67 కోట్ల రూపాయలు మంజూరు చేయడం, ఎస్వీయూ స్టేడియం అభివృద్ధికి మరో 6 కోట్ల రూపాయలు కేటాయిస్తామని సీఎం ప్రకటించడం సంతోషకరమని ప్రద్యుమ్న పేర్కొన్నారు.




సాంస్కృతిక కళా బృందానికి షీల్డు అందజేస్తున్న కలెక్టర్ ప్రద్యుమ్న, జేసీ శ్రీగిరిశా, సబ్‌కలెక్టర్ నిషాంత్ కుమార్, కమిషనరు హరికిరణ్







కలికిరి సైనిక స్కూలు ఆర్ట్ టీచర్ శ్రీరాములు ఉల్లిపొరపై రూపొందించిన త్రివర్ణ పతాకం



700 అడుగుల జెండాతో పుత్తూరులో ఎమ్మెల్యే రోజాతో కలసి విద్యార్థుల ప్రదర్శన - కలెక్టరేట్ వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న జేసీ పీఎస్ గిరీషా - బి.కొత్తకోటలో షిర్డీ సాయిబాబాకు ప్రత్యేకాలంకరణ

వాడవాడలా
జెండా పండుగ

వాడవాడలా జాతీయ పతాకాలు రెపరెపలాడాయి. ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికార ప్రముఖులు మువ్వన్నెల జెండాలను ఆవిష్కరించారు. వందలాది మీటర్ల నిడివి కలిగిన భారీ త్రివర్ణ పతాకాలను పలుచోట్ల ప్రదర్శించారు. స్వాతంత్ర్య దిన వేడుకలను జిల్లావ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు.









చిత్తూరు కోర్టులో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న జిల్లా జడ్జి కనకదుర్గా రావు - ఎస్వీయూలో వీసీ దామోదరం - ఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో సీఎండీ దొర తదితరుల పతాకవందనం - చిత్తూరు పోలీసు పెరేడ్ మైదానంలో జాతీయ పతాకానికి జేసీ పీఎస్ గిరీషా,ఎస్పీ రాజశేఖర బాబు తదితరుల వందనం







టీటీడీ పరిపాలనా భవనం వద్ద జరిగిన వేడుకల్లో ఈవో సింఘాల్,జేఈవో భాస్కర్,సీవీఎస్వో రవికృష్ణ పతాకవందనం - తిరుమలలో జరిగిన వేడుకల్లో జేఈవో శ్రీనివాస రాజు ప్రసంగం - శ్రీ విద్యానికేతన్ లో జాతీయపతాకానికి ఛైర్మన్ మోహన్ బాబు వందనం



జన్మదిన శుభాకాంక్షలు
HAPPY BIRTHDAY
తాతయ్య : లేట్ వెంకటస్వామి
అవ్వ : బి. చెంగమ్మ
నాన్న : బి. పరశురామ్
అమ్మ : బి. జోతి
అక్క : బి. తేజశ్రీ
తమ్ముడు : బి. సోమశేఖర్
కొర్లగుంట, తిరుపతి
చి॥ బి. పద్మశ్రీ



కిటకిటలాడిన ఇస్కాన్

శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని తిరుపతిలోని అష్టసఖీ సమేత రాధాగోవింద కమల మందిరం(ఇస్కాన్) భక్తులతో కిటకిటలాడింది. మంగళవారం రాత్రి జరిగిన మహా శంఖాభిషేకం సందర్భంగా హరేకృష్ణ నామ స్మరణతో మందిరం మార్మోగింది. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు భక్తులకు సర్వదర్శనం కొనసాగింది.



దహనక్రియలు
మంచికి మారుపేరుగా నిలిచి,
మా అందరి హృదయాలలో
ప్రేమానురాగాలు నింపిన
చింతగుంపల హరిబాబు
15-08-2017వ తేది స్వర్గస్తులైనారు. తదుపరి
వీరి దహనక్రియలు 16-08-2017,
బుధవారం మా గార్డన్ గెరిగుంటపల్లి,
నడింకంద్రిగ పంచాయితీ,
రెడ్డెమ్మ కొండ దగ్గర,
గుర్రంకొండ మం., చిత్తూరు జిల్లాలో
జరుగును. అశ్రునయనాలతో ...



కీ॥ శే॥ చింతగుంపల హరిబాబు

తండ్రి : సి. నాగరాజు నాయుడు
అన్న : చింతగుంపల రజనీ కుమార్ వదిన : సి. రూప
భార్య : సి. రమాదేవి అక్క : డి. ప్రేమలత బావ : డి. జనార్ధన నాయుడు




పుత్తూరు మున్సిపల్ కార్యాలయంలో ముద్దుకృష్ణమ జెండా వందనం - జెండాతో రోజా ర్యాలీ




వెదురుకుప్పం పోలీస్ స్టేషన్ వద్ద, కార్వేటినగరం ఎంపీడీవో కార్యాలయంలో జెండా వందనం

వాడవాడలా ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం





ఎస్ఆర్‌పురం స్త్రీశక్తి భవనం, నారాయణవనం ఎంపీడీవో కార్యాలయం, వడమాలపేట పంచాయతీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణలు

పుత్తూరు: దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్సీ ముద్దుకృష్ణమ పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం పుత్తూరు మున్సిపల్ కార్యాలయంలో ఆయన జాతీయ జెండాను ఎగురవేశారు. ఇక ఇతర కార్యాలయాల్లో కూడా జెండాలను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ ఛైర్మన్ యుగంధర్, వైస్ ఛైర్మన్ రత్నం భాస్కర్, ఎంపీపీ గంజిమాధవయ్య, కౌన్సిలర్ కరుణాకరన్, నాయకులు జయప్రకాష్, ప్రసాద్‌రెడ్డి, గణేష్, కరుణ, జీవరత్నంనాయుడు, కమిషనర్ శ్రీహరిబాబు, ఎంపీడీవో నిర్మలాదేవి పాల్గొన్నారు. పుత్తూరు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే రోజా జాతీయ జెండా వందనం చేశారు. అనంతరం 700 అడుగుల జాతీయ జెండాతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రోజా మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన నాయకులను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైసీపీ కౌన్సిలర్లు మురగేశన్, గుణశేఖర్, నారాయణబాబు, మోహన్, బాబు తదితరులు పాల్గొన్నారు. పుత్తూరు శేషశాయి ఉన్నత పాఠశాలలో పాఠశాల డైరెక్టర్ రమేష్, ప్రధానోపాధ్యాయుడు చెంచయ్య జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు జయప్రకాష్, సుధాకర్‌రెడ్డి, శారద తదితరులు పాల్గొన్నారు.

కార్వేటినగరం: కార్వేటినగరం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ జనార్దన రాజు, ఎంఈవో కార్యాలయంలో జడ్పీటీసీ సభ్యురాలు గీతాయాదవ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జరీనా, పోలీస్‌స్టేషన్ లో ఎస్‌ఐ శ్రీనివాసరావు, వృద్ధాశ్రమంలో సీఐ మోహన్ సహా సీడీపీవో, డైట్, ఫారెస్టు కార్యాలయం సహా అన్ని ప్రభుత్వ కార్యాల యాలు, విద్యాసంస్థల్లో జెండాను ఎగుర వేశారు.

శ్రీరంగరాజపురం: ఎస్ఆర్‌పురం మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయం, స్త్రీశక్తి భవనం, పోలీస్‌స్టేషన్ సహా ప్రభుత్వ పాఠశాలల్లో జెండా ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ మోహన్, ఎంపీడీవో ఉమావాణి, తహసీల్దార్ వెంకటలక్ష్మి, ఏపీఎం కల్పలత తదితరులు పాల్గొన్నారు. వ్యవసాయశాఖ, ఉపాధి కార్యాలయాల్లో జెండాలను ఆవిష్కరించ లేదు.

నారాయణవనం: మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, పోలీస్‌స్టేషన్ లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ సుబ్బరాయులశెట్టి జెండాను ఎగురవేశారు. జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల జడ్పీటీసీ సభ్యుడు ధర్మయ్య ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. సిద్ధార్థ కళాశాల ఛైర్మన్ లో అశోకరాజు ఆధ్వర్యంలో జెండను ఎగురవేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ చంద్రశేఖర్‌రెడ్డి, సంగమేశ్వరరాజు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వడమాలపేట: పంచాయతీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ముద్దుకృష్ణమ జాతీయ జెండాను ఎగురవేశారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో జెండాలను ఆవిష్కరించారు. వడమాలపేట బాలుర ఉన్నత పాఠశాల, మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే రోజా జెండా ఎగురవేశారు. రెవిన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ రామచంద్రయ్య, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ నాగేంద్ర జెండా ఎగురవేశారు. ఆయా




శేషసాయి, సిద్ధార్థ విద్యాసంస్థల్లో జెండా ఆవిష్కరణలు

కార్యక్రమాల్లో వడమాలపేట సర్పంచ్ శ్రీదేవి, టీడీపీ నాయకులు భాస్కర్ నాయుడు, ధనంజయలునాయుడు, బాబుసాహెబ్, రాజారెడ్డి, ఎంపీపీ మురళి, జడ్పీటీసీ సభ్యుడు సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరు రూరల్: పుత్తూరు మండలంలోని గొల్లపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ గంజిమాధవయ్య, గోపాలకృష్ణాపురంలో సాంఘిక సంక్షేమశాఖ గురుకుల కళాశాలలో ప్రిన్సిపాల్ పద్మజ, పశుసంవర్ధక శాఖ ప్రాంతీయ కార్యాలయంలో డిప్యూటీ డైరెక్టర్ ఉమామహేశ్వరి, కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మీశారద, విద్యుత్ శాఖ డీఈ కార్యాలయంలో డీఈ సు రేంద్ర నాయుడు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

వెదురుకుప్పం: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల్లో జెండాను ఎగుర వేశారు. వెదురు కుప్పం పోలీస్ స్టేషన్ ఎదుట ఎస్‌ఐ పి.రామకృష్ణ, పెరుమాళ్లపల్లె ప్రాథమిక పాఠశాలలో ఎంపీటీసీ సంఘం జిల్లా కార్యదర్శి మోహన్‌మురళి జెండాను ఆవిష్కరించారు.



పుత్తూరు మండలం గొల్లపల్లి ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో జెండా ఆవిష్కరణలో ఎంపీపీ గంజిమాధవయ్య తదితరులు

హరోంహరా... కుమారస్వామి ఆలయాలకు పోటెత్తిన భక్తజనం





కార్వేటినగరంలో తెప్పోత్సవం - కుమారగిరికి కావళ్లతో భక్తులు - ప్రత్యేక అలంకరణలో కుమారగిరి సుబ్రహ్మణ్యస్వామి




పుత్తూరులో ప్రత్యేక అలంకరణలో వళ్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి - కావళ్లతో బయలు దేరిన వెదురుకుప్పంవాసులు

కార్వేటినగరం: ఆడికృత్తికను పురస్కరించుకుని కార్వేటినగరం స్కంధపుష్కరిణి సమీపంలోని కుమారగిరిపై ఉన్న వళ్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయం భక్తులతో పోటెత్తింది. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు కావళ్ళతో వచ్చి స్వామికి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా స్వామివారి మూలవిరాట్‌కు ప్రత్యేక అభిషేకాలు చేశారు. అనంతరం సుందరంగా అలంకరించిన స్వామి అమ్మవార్లను భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులు పసుపు దుస్తులు ధరించి కావళ్ళతో వచ్చారు. అంతకు ముందు తలనీలాలు సమర్పించారు. కుమారగిరికి రెండు దారులను ఏర్పాటు చేయడంతో భక్తులు స్వామివారిని సులభంగా దర్శించుకున్నారు. కార్వేటినగరం సీఐలు మోహన్, నరసింహులు, వెదురుకుప్పం, విజయపురం, కార్వేటినగరం ఎస్‌ఐలు శ్రీనివాసరావు, రామకృష్ణ, ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ఆలయ అధ్యక్షుడు రవియాదవ్, ఈవో మునికృష్ణ, కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. కుమారగిరికి వెళ్లే మెట్ల దారి సమీపంలో అన్నదానం జరిగింది. యువత తాగు నీటిని అందించగా, మరికొందరు ప్రసాదాలను వితరణ చేశారు.

నేత్రపర్వంగా తెప్పోత్సవం.... ఆడికృత్తిక ఉత్సవాల్లో భాగంగా కుమారగిరి సమీపంలో ఉన్న స్కంధ పుష్క రిణిలో వళ్లిదేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వారు తెప్పలపై విహరిస్తూ భక్తులను కటాక్షించారు. ఈ సందర్భంగా స్వామివారికి పద్మసరస్సు గ్రామానికి చెందిన గిరిజనులు పట్టువస్త్ర సుగంధ పుష్పాలను సమర్పిం చారు. వాటిని ఉత్సవమూర్తులకు అలంకరించి తెప్పలపై అధిష్టింపజేసి పుష్కరిలో మూడుసార్లు ప్రదక్షిణ చేశారు. భక్తులు కర్పూర నీరాజనాలు సమర్పించారు.

పుత్తూరు: ఆడికృత్తిక పురస్కరించుకుని మంగళవారం పుత్తూరు, పరిసర ప్రాంతాల్లోని సుబ్రహ్మణ్యస్వామి ఆలయాలు హరోంహర నామస్మరణలతో మారుమో గాయి. భక్తులు పసుపు దుస్తులు ధరించి కావళ్లతో స్వామికి మొక్కులు చెల్లించారు.

నారాయణవనం: మండలంలో ఆడికృత్తిక వేడుకలు ఘనంగా జరిగాయి. కావళ్లతో తిరుత్తణి, రామగిరికి బయలు దేశారు. ఈ సందర్భంగా బస్సులు, ఆటోలు భక్తులతో కిటకిటలాడాయి.

వెదురుకుప్పం: వెదురుకుప్పం మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ఆడికృత్తికను ఘనంగా జరుపుకున్నారు. ఈ క్రమంలో భక్తులు కావళ్లను చెల్లించడానికి కార్వేటినగరం, తిరుత్తణి ప్రాంతాల్లోని సుబ్రహ్మణ్యం స్వామి ఆలయాలకు తరలారు. పచ్చికాపల్లం నుంచి ప్రత్యేక ఆర్టీసీ బస్సులు నడిపినా చాలా మంది ప్రైవేటు వాహనాలు, ద్విచక్రవాహనాల్లో ఆలయాలకు వెళ్లారు.



స్కంధ పుష్కరిణి వద్ద భక్తుల కోలాహలం

త్యాగధనుల శ్రమ వృథా పోనివ్వద్దు : ఎమ్మెల్యే

మదనపల్లె రూరల్: ఎందరో త్యాగధనుల శ్రమ వృథా పోనివ్వద్దని ఎమ్మెల్యే దేశాయ్‌తిప్పారెడ్డి పేర్కొన్నారు. స్థానిక వైసీపీ కార్యాలయం, చైతన్యటెక్నో హైస్కూల్ వద్ద స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే జాతీయపతాకాన్ని ఎగురవేసి ప్రసంగించారు. ఎంపీడీవో, ఎంఈవో కార్యాలయాల వద్ద ఎంపీపీ సుజన, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ నాగార్జునరెడ్డి, హెచ్ డీటీ మహ్మద్‌రఫి, మోతినగర్ మదరసా వద్ద షఫీవుల్లాఖాన్ , కౌన్సిలర్ ఫర్జానరఫి జెండా ఎగురవేశారు., సిద్దార్థ జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి, గౌతంహైస్కూల్ వద్ద డీఎస్పీ నారాయణస్వామిరెడ్డి, డీవైఈవో కార్యాలయం వద్ద విజయకుమారి స్వాతంత్ర్యదినోత్సవాన్ని నిర్వహించారు.

వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు



డీఎస్పీ కార్యాలయంలో...

మదనపల్లె టౌన్/అర్బన్/రూరల్: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మువ్వన్నెల జెండా వాడవాడలా రెపరెపలాడింది. మదనపల్లె సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సబ్‌కలెక్టర్ కె.వెట్రిసెల్వి మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జాతీయ జెండా ఎగురవేసి గౌరవ వందనం చేశారు. విద్యార్థులకు, చాక్లెట్‌లు పంచిపెట్టారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ కొడవలి శివప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బి.నరేష్‌కుమార్‌రెడ్డి మహాత్మా గాంధీ, భరతమాత విగ్రహాలకు పూలమాల నివాళులు అర్పించారు. అనంతరం జెండా ఎగురవేసి గౌరవవందనం చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కమిషనర్ మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ౘబెంగూరురోడ్డులోని ఈద్గా, కదిరిరోడ్డులోని టిప్పుసుల్తాన్ గ్రౌండ్‌లో ముస్లిం జమాత్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ఎం.షాజహాన్‌బాషా ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం దేశం కోసం పోరాడిన మాజీ సైనికులను పూలమాల, దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. టౌన్‌బ్యాంకులో ఆ బ్యాంకు చైర్మన్ నాదేళ్ల విద్యాసాగర్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఆర్య వైశ్య వృద్ధాశ్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పూనగంటి ఓంప్రకాష్ జెండాను ఎగురవేశారు. వాసవీక్లబ్ ఆధ్వర్యంలో స్థానిక కృష్ణానగర్‌లోని మున్సిపల్ స్కూల్ పిల్లలకు నోటుపుస్తకాలను పంచిపెట్టారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఇన్‌చార్జి సబ్‌రిజిస్ట్రార్ మౌలా, ఎంవీఐ కార్యాలయంలో ఎంవీఐ రామబ్రహ్మం, తపాలా కార్యాలయంలో పోస్ట్ మాస్టర్ చెన్నకేశవులు, ఆర్టీసీ వన్, టుడిపోలలో మేనేజర్లు రాజా గజలక్ష్మి, కె.పెదన్నశెట్టిలు జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవవందనం చేశారు. ఆర్టీసీ బస్టాండులోని ఆటో యూనియన్ నాయకులు దేశ చిత్రపటాన్ని ఉప్పుతో భారత దేశ చిత్రపటం రూపొందించి తమ దేశభక్తిని చాటుకున్నారు. స్థానిక కోర్టులో ఏడీజే కె.వి.మహాలక్ష్మి, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ కె.నారాయణస్వామిరెడ్డి, వన్ టౌన్ , టుటౌన్ లో పట్టణ సీఐ నిరంజన్ కుమార్, రూరల్, ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో సీఐలు మురళీ, తిరుపతయ్య, అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక అధికారి అనిల్‌కుమార్, స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ఆసుపత్రి అడ్వైజరీ కమిటీ ఛైర్మన్ పోతుల విజయ్‌కుమార్, సబ్‌జైలులో జైలు సూపరింటెండెంట్ వేణుగోపాల్‌రెడ్డిలు తమ సిబ్బందితో కలసి పతాకావిష్కరణ చేశారు. ఈకార్యక్రమాల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆవుల శివరామిరెడ్డి, న్యాయవాదులు ఆనంద్‌రెడ్డి, చైతన్య, మోహన్ రామిరెడ్డి, పట్టణ, రూరల్ ఎస్‌ఐలు దస్తగిరి, సుకుమార్, గంగిరెడ్డి, నాగేశ్వరరావు, సునీల్‌కుమార్, సీహెచ్ ఎన్ నాయుడు, ఆసుపత్రి ఆర్ఎమ్‌వో డాక్టర్ రామ్మూర్తి నాయక్, అడ్వైజరీ కమిటీ సభ్యులు రత్నమ్మ, రాటకొండ ఉషారాణి, సాకే కృష్ణమూర్తి, పురుషోత్తం, డాక్టర్లు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మదనపల్లె ప్రభుత్వాసుపత్రిలో...



గాంధీజీకి నివాళులు అర్పిస్తున్న సబ్‌కలెక్టర్ వెట్రిసెల్వి



చైతన్యహైస్కూల్ వద్ద జాతీయపతాకాన్ని ఎగురవేస్తున్న ఎమ్మెల్యే తిప్పారెడ్డి









మున్సిపల్ కార్యాలయంలో గాంధీకి నివాళులు అర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ శివప్రసాద్ - మాజీ సైనికులను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా -టౌన్‌బ్యాంకులో జెండాను ఎగురవేస్తున్న బ్యాంకు చైర్మన్ - మండలపరిషత్ కార్యాలయంలో..

వైభవంగా ఆడికృత్తిక వేడుకలు

మదనపల్లెటౌన్: ఆడికృత్తిక వేడుకలను మదనపల్లె ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీ యోగభోగేశ్వరస్వామి, వరాల ఆంజనేయ స్వామి ఆలయాల్లో ఆడికృత్తిక వేడుకలు నిర్వహించారు. యోగభోగేశ్వరస్వామి ఆలయ ప్రాగణంలోని సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో ఉదయం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూల తో స్వామివారిని శోభయమానంగా ఆలంకరించారు. పట్టణ, పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్దసంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.



ప్రత్యేక అలంకరణలో సుబ్రహ్మణ్యస్వామి

ఘనంగా నరేష్ జన్మదిన వేడుకలు



నరేష్‌కుమార్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న విజయ్‌కుమార్

మదనపల్లె రూరల్: మాజీ ఎమ్మెల్సీ బి.నరేష్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండలంలోని తట్టివారిపల్లె వద్ద నరేష్ నివాసంలో కేక్‌కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, ఆసుపత్రి అడ్వయిజరి కమిటీ ఛైర్మన్ పోతుల విజయ్‌కుమార్ పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, టీడీపీ నాయకులు నరేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర్యదినోత్సవం రోజున పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానని నరేష్ వెల్లడించారు. స్థానిక వెలుగు హైస్కూల్లో శ్రీకృష్ణ సంస్థ అధినేత మార్పురి శశిధర్‌రావు జన్మదినం సందర్భంగా విద్యార్థులకు, వృద్ధులకు కేక్‌కట్ చేసి పంచిపెట్టి, అన్నదానం నిర్వహించారు.

యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడికి సన్మానం

మదనపల్లె అర్బన్: శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను పురస్కరించుకుని యాదవ సంఘం నాయకులు మంగళవారం ఏపీ యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తుర్లు ఆనందయాదవ్‌ను కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు ఆనందయాదవ్‌కు తలపాగా, పిల్లనగ్రోవి, పూలమాలలు, దుశ్శాలువతో సన్మానించారు. అనంతరం ఆనందయాదవ్ మాట్లాడుతూ యాదవుల అభివృద్ధి, సంక్షేమానికి తన వంతు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు మజ్జిగ గోపాల్, నారాయణ, లక్ష్మిదేవమ్మ, మల్లికార్జున నాయుడు, కృష్ణమూర్తి , గంపల గంగరాజు, వెంకట్రమణ, చరణ్, శ్యామ్, న్యాయవాది రహమత్ బాషా, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆనందయాదవ్‌ను సన్మానిస్తున్న సంఘం నాయకులు

సినిమాగైడ్

మదనపల్లె

ఏఎస్‌ఆర్ : లై
ఎంఎస్‌ఆర్ : జయ జానకి నాయక
సిద్ధార్థ : నక్షత్రం
మినీసిద్ధార్థ : నేనే రాజు నేనే మంత్రి
శ్రీకృష్ణ : నిన్ను కోరి
సాయిచిత్ర : నేనే రాజు నేనే మంత్రి
రవి : జయ జానకి నాయక
సునిల్ : ఫిదా



విద్యార్థులకు నోటుపుస్తకాల వితరణ

శ్రీకాళహస్తి రూరల్: మండలంలోని అక్కుర్తి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పట్టణానికి చెందిన సత్యసాయి భజన మండలి సభ్యులు మంగళవారం నోటుపుస్తకాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దాతలు పాండురంగయ్య, గురవారెడ్డి, కిరణ్, సర్పంచX సుదర్శనX రెడ్డి, ఎంపీటీసీ సుబ్బరామి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



నోటుపుస్తకాలు అందిస్తున్న దాత

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



న్యాయస్థానం వద్ద స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న న్యాయమూర్తులు

శ్రీకాళహస్తి: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణంలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలు, కార్యాలయాల్లో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాన్ని కొనియాడారు. స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని ప్రముఖులు సూచించారు. పలు విద్యాసంస్థల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ● శ్రీకాళహస్తి పురపాలక సంఘ కార్యాలయంలో వైస్‌చైర్మనX పార్థసారధి జెండా ఆవిష్కరించారు.ఇనX ఛార్జి కమిషనర్ రవీంద్రారెడ్డి, కౌన్సిలర్లు విజయ కుమార్, ప్రసాదనాయుడు, శరవణ, గురునాగరాజు, సుప్రజ, బషీర్, జయ, విజయలక్ష్మి, కో-ఆప్షనX సభ్యుడు షాకీరాలీ, సాజిదా, టౌనX బ్యాంకు వైస్‌చైర్మనX రామచంద్ర, టీడీపీ నాయకులు హరినాధనాయుడు, ఏఈ ప్రభాకర్‌దాసు తదితరులు పాల్గొన్నారు.● స్కిమ్స్ విద్యాసంస్థల్లో కరస్పాండెంట్ హరి జెండా ఆవిష్కరించారు. ప్రిన్సిపాళ్లు రఘురామిరెడ్డి, శ్రీకుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ● విక్రమ్ డిగ్రీ కళాశాలలో డైరెక్టర్ చంద్రశేఖర్, జెండా ఆవిష్కరించారు.కరస్పాండెంట్ మునిలక్ష్మి, ప్రిన్సిపాల్ పట్టాభి, వైస్ ప్రిన్సిపాల్ బాబు, తదితరులు పాల్గొన్నారు.● దిస్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కరస్పాండెంట్ శాంతారాం పవార్,ప్రతాప్‌రావు,హెచ్X ఎం విశాల,తదితరులు పాల్గొన్నారు. ●ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో జరిగిన వేడుకల్లో ప్రిన్సిపాల్ వేణు గోపాల్, ఫిజికల్ డైరెక్టర్ శివప్రసాద్, జేకేసీ కో-ఆర్డినేటర్ పంకజ, గిరిజమ్మ తదితరులు పాల్గొన్నారు. ●శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఈవో భ్రమరాంబ జాతీయ జెండా ఆవిష్కరించారు. చైర్మనX గురవయ్య నాయుడు, ధర్మకర్తల మండలి సభ్యులు రమేష్, వెంకట్రామ నాయుడు, గుర్రప్పశెట్టి, ప్రమీలమ్మ తదితరులు పాల్గొన్నారు.● స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన వేడుకల్లో ఈవో భ్రమరాంబ, ప్రిన్సిపాల్ సుధాకర్, ధర్మకర్తల మండలి సభ్యులు ప్రమీలమ్మ, రమేష్, పీఆర్వో రవీంద్రబాబు, అధ్యాపకులు పాల్గొన్నారు. ● ఎంజీఎం పాఠశాలలో లింగమ నాయుడుపల్లె మాజీ సర్పంచX చెంచురామా నాయుడు,పాఠశాల డైరెక్టర్ మయూర్, హెచ్X ఎం మునిరత్నం నాయుడు, కళాశాల ప్రిన్సిపాల్ వీఎస్ రత్నం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ● జడ్పీ బాలురు ఉన్నత పాఠశాలలో హెచ్X ఎం సుబ్రహ్మణ్య రెడ్డి, బాలికల ఉన్నత పాఠశాలలో సుబ్రహ్మణ్యంరెడ్డి, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీరాములు, టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఉష, రవీంద్ర భారతి పాఠశాలలో ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్, ఏజీఎం మృత్యుంజయులు, ఉపాధ్యాయులు, భాష్యం పాఠశాలలో ప్రిన్సిపాల్ శివశంకర్‌రెడ్డి, డాక్టర్ కిషోర్స్ రత్నం పాఠశాలలో డైరెక్టర్ కృష్ణకిషోర్, వాసంతి, ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్, విశ్వభారతి పాఠశాలలో హెచ్X ఎం శ్రీధర్, కరస్పాండెంట్ శోభ, శ్రీసాయిరాం చిల్డ్రనX్స స్కూల్‌లో పాఠశాల గౌరవాధ్యక్షుడు చెంచుకృష్ణ, కరస్పాండెంట్ మాలతి,శ్రీచైతన్య పాఠశాలలో ప్రిన్సిపాళ్లు అన్నపూర్ణ, రూపాదేవి, ఉపాధ్యాయులు,వివేకానంద పాఠశాలలో కరస్పాండెంట్ జితేంద్ర, వాణి విద్యామందిర్‌లో కరస్పాండెంట్ విద్యాసాగర్, సెయింట్ జేవియార్ పాఠశాలలో హెచ్X ఎం అగ్నస్, ఏసుపాదం ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవణంలో చైర్మనX చెంచయ్య నాయుడు, కార్యదర్శి రామ్మోహనX రెడ్డి, సిబ్బంది,తంగేళ్లపాళెం సింగిల్‌విండో కార్యాలయంలో చైర్మనX మోహనX నాయుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు.● టీడీపీ కార్యాలయంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు పార్థసారధి జెండా ఆవిష్కరించారు.





జెండా ఆవిష్కరిస్తున్న ఈవో భ్రమరాంబ, శాప్ మాజీ చైర్మనX మోహనX



జెండా ఆవిష్కరిస్తున్న కోలా ఆనంద్

దశరధాచారి, షాకీరాలీ, నాగరాజు, సుప్రజ, సుధ, రుషేంద్రమణి, డీవీ నారాయణ, రామచంద్ర, పాల్గొన్నారు. ● కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పీసీసీ కార్యదర్శి బత్తెయ్య నాయుడు జెండా ఆవిష్కరించారు. విజయశేఖర్, ఆర్కాడ్ శేఖర్, జానీబాషా, వెంకటముని తదితరులు పాల్గొన్నారు. రోటరీ క్లబ్‌లో అధ్యక్షుడు పీఎం చంద్ర, సభ్యులు,ఏపీ బీసీ సంఘం కార్యాలయంలో సంఘం రాష్ట్ర యువత అధ్యక్షుడు వడ్లతాంగల్ బాలాజీ రెడ్డి, వైసీపీ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో నాయకులు ఎ.శ్రీనివాసులు, సుధాకర్, సిరాజ్‌బాషా, కృష్ణారెడ్డి, గోపి, తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు.కాగా, అంబేడ్కర్ భవనX అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో రమణయ్య, చెంచయ్య, రాజీవ్‌గాంధీ చౌక్ వద్ద జరిగిన వేడుకల్లో జానX బెన్నీ, రామ చంద్రయ్య,మణి, చలపతి,శ్రీకాళహస్తి న్యాయస్థానం ఆవరణంలో న్యాయమూర్తులు అర్చన, సంధ్య, శ్రీకాంతX తదితరులు జెండా ఆవిష్కరించారు. సబ్‌జైల్‌లో సూపరింటెండెంట్ కృష్ణమూర్తి, తహసీల్దారు కార్యాలయంలో డీటీ సుధీర్, భేరివారి మండపం వద్ద శాప్ మాజీ చైర్మనX పీఆర్ మోహనX జెండా ఆవిష్కరించారు. పీజే చంద్రయ్యశెట్టి పాల్గొన్నారు. భేరివారి మండపం వద్ద బీజేపీ నాయకుడు కోలా ఆనంద్ జాతీయ జెండా ఎగురవేశారు.రమేష్, సుబ్రహ్మణ్యంరెడ్డి, వెంకటేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు. భాస్కరపేట పురపాలక పాఠశాలలో కౌన్సిలర్ బాలకృష్ణయ్య జెండా ఆవిష్కరించారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

శ్రీకాళహస్తి రూరల్: మండల కార్యాలయంలో ఎంపీపీ విజయలక్ష్మి జాతీయ జెండా ఎగురవేశారు. జడ్పీటీసీ చెంగయ్య, ఎంపీడీవో రమణప్రసాద్, టీడీపీ మండల అధ్యక్షుడు కామేష్ యాదవ్, వైస్ ఎంపీపీ దొరైరాజ్‌రెడ్డి పాల్గొన్నారు.సింగిల్‌విండో కార్యాలయంలో చైర్మనX రవీంద్రనాధరెడ్డి, సీఈవో రమేష్, డైరెక్టర్లు పాల్గొన్నారు. తొండమానX పురంలో శేఖర్‌రెడ్డి, మద్దిలేడు పాఠశాలలో సర్పంచX ఫజరుల్లా ఖానX ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

పేదల ఆరోగ్య భద్రతే లక్ష్యం: సుజాతశర్మ



రోగిని పరామర్శిస్తున్న సూజాతశర్మ

శ్రీకాళహస్తి అర్బన్: పేదల ఆరోగ్యభద్రతే లక్ష్యంగా ప్రభుత్వ వైద్యశాలలు పనిచేయాలని, వైద్య సేవల నాణ్యతా ప్రమాణాల్లో నిర్లక్ష్య ధోరణి తగదని ఆంధ్రప్రదేశX హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ సుజాతశర్మ వైద్యాధికారులకు సూచించారు. మంగళవారం ఆమె శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేశారు.మొదటగా బాలింతల వార్డులో తల్లి-బిడ్డ ఎక్స్‌ప్రెస్, ఎన్టీఆర్ శిశు సంరక్షణ యోజన కిట్లు, ఇతర సౌకర్యాలపై బాలింతలను అడిగి ఆరాతీశారు. పురిటి బిడ్డల కోసం అందిస్తున్న ఉపకరణాల ఉపయోగంపై రోగులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. కాన్పుల వార్డులో రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం మెడికల్ వార్డులో జ్వరపీడితులతో మాట్లాడారు. అవుట్ పేషెంట్స్ విభాగం, ఫార్మసీ మందులు తనిఖీ చేశారు.ఎక్స్‌రే యంత్రాల ప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్టీఆర్ వ్యాధి నిర్ధారణ సేవలో, ఆసుపత్రి ల్యాబ్‌లో రోగులకు సేవలు ఆశించిన స్థాయిలో లేనట్లు సుజాతశర్మ గుర్తించి, దీనిపై ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను వివరణ కోరారు. దీనిపై ఆయన సమాధానమిస్తూ ఎన్టీఆర్ వ్యాధి నిర్ధారణ సేవల్లో థైరాయిడ్ పరీక్షల రిపోర్టులు సకాలంలో అందడంలేదని, రక్త పరీక్షశాలలో ల్యాబ్ టెక్నీషియనX స్థానం ఖాళీగా ఉందని వివరణ ఇచ్చారు. వెంటనే ఆ స్థానాన్ని భర్తీ చేయాలని సుజాతశర్మ ఆదేశించారు. అనంతరం ఆరగ్యోశ్రీ విభాగం,బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ పనితీరును పరిశీలించారు. పారిశుధ్య చార్టు నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేశారు. జాతీయ నాణ్యతా ప్రమాణాల ధ్రువీకరణ పొందాలని సూచించారు. ఓపీ, అడ్మిషనX రోగుల సంఖ్యపై నివేదిక అందజేయాలన్నారు.ఆసుపత్రి సామర్థ్యం పెంపుపై కసరత్తు చేస్తామన్నారు. అనంతరం డయాలసిస్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. డయాలసిస్ కేంద్రాన్ని అత్యవసర విభాగానికి దూరంగా కాకుండా, దగ్గరగా ఏర్పాటు చేయాలని సూచించారు. డయాలసిస్ సేవల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏపీ వైద్య విధాన పరిషతX కమిషనర్ దుర్గాప్రసాద్, డీసీహెచ్X ఎస్ సరళమ్మ, జిల్లా ఫార్మసీ అధికారి ప్రసాద్, జిల్లా నాణ్యతా ప్రమాణాల అధికారి నిరంజనX రెడ్డి, ఆసుపత్రి వైద్యులు శ్రీధర్‌రెడ్డి, కిరణ్, ఆనంద్, రమాదేవి, విద్యావతి, నాగమణి, శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





(1) శ్రీకాళహస్తి పట్టణంలోని నారదపుష్కరిణి వద్ద ఆడికృత్తిక సందర్భంగా మంగళవారం తలనీలాలు సమర్పించి, స్నానాలు చేస్తున్న భక్తులు

(2) ఆడికృత్తిక ఉత్సవాలకు శ్రీకాళహస్తికి తరలివచ్చిన భక్తజనం

స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలి : సీపీఎం

శ్రీకాళహస్తి: స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందడంలేదని ఆరోపిస్తూ సీపీఎం నేతలు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలియజేశారు. స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మంగళవారం సీపీఎం నాయకులు కళ్లకు గంతలు కట్టు కుని పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఎం డివిజనX కార్యదర్శి పుల్లయ్య మాట్లాడుతూ కొందరు పెద్దలు దేశాన్ని దోచుకు తింటున్నారని ఆరోపించారు. పేదరికం లేని సమసమాజం కోసం అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మణి, వేణు, వెంకటేశ్వర్లు, సోహైల్, మూర్తి, వేలాయుధం, సురేష్, కార్యక్తలు తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలియజేస్తున్న సీపీఎం నేతలు



నేటి నుంచి తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మె

పీలేరు: అఖిలభారత గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు బుధవారం నుంచి గ్రామీణ తపాలా ఉద్యోగులు నిరవధిక సమ్మె పాటిస్తున్నట్లు పీలేరు సబ్ డివిజన్ తపాలా ఉద్యోగుల సంఘం కార్యదర్శి ఖాదర్‌బాషా తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగుల వేతనాల పెంపు కోసం కేంద్ర ప్రభుత్వం నియమించిన కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సులను అమలు చేయాలని అన్నారు. తపాలా ఉద్యోగులు సమ్మెను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.






పీలేరులో ఎంపీపీ హరిత, కలకడలో ఎంపీడీవో ధనలక్ష్మి జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం, పీలేరు పోలీస్‌స్టేషన్‌లో జెండాకు వందనం చేస్తున్న సీఐ నాగరాజు, కలికిరిలో తహసీల్దార్ నటరాజ్, ఎస్ఐ పురుషోత్తంరెడ్డి తదితరులు

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

పీలేరు/కల్లూరు/కేవీపల్లె/భాకరాపేట/ఎర్రావారిపాళెం/రొంపిచెర్ల/కలికిరి/కలకడ: 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పీలేరు నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాలు, పోలీసు స్టేషన్లలో మంగళవారం మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. పీలేరు కోర్టు ఆవరణలో 11వ అదనపు జిల్లా జడ్జి ఆదినారాయణ జెండా ఆవిష్కరించారు. ప్రిన్సిపుల్ జూనియర్ సివిల్ జడ్జి బేబిరాణి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి సురేష్‌బాబు పాల్గొన్నారు. మండల కార్యాలయంలో ఎంపీపీ హరిత, ఎంపీడీవో వసుంధర, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ హుమయూన్, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ మునిప్రకాశం, ఎమ్మార్సీలో డీవైఈవో దయానందరెడ్డి, ప్రభుత్వాసుపత్రిలో సూపరింటెండెంట్ చంద్రశేఖర్, పోలీస్‌స్టేషన్‌లో సీఐ నాగరాజు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు జెండాలను ఎగురవేశారు. ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు. అలాగే పీలేరు పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో గాంధీ విగ్రహానికి మల్లారపు రవిప్రకాష్ యూత్ ఆధ్వర్యంలో నఫీస్ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. శ్రీచైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ సుమన్ ఆధ్వర్యంలో 100అడుగుల జాతీయ జెండా పట్టణ పురవీధుల్లో ఊరేగించారు. పీలేరు పురవీధుల్లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ముస్లింలు స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. అలాగే మదనపల్లె మార్గంలోని మదరసాలో ముస్లింలు జాతీయ జెండాను ఎగురవేశారు. ● పులిచెర్ల ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మురళీధర్, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రహంతుల్లా, కల్లూరు పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ కృష్ణయ్య జెండాను ఎగురవేశారు. పులిచెర్ల, కల్లూరు, కొత్తపేట పీహెచ్‌సీల్లో వైద్యాధికారులు శ్రీధర్, రమేష్‌రెడ్డి, రాజేష్, కల్లూరులో టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అన్వర్‌బాషా, కొత్తపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ విశ్వనాథ నాయక్ జెండాను ఎగురవేశారు. ● చిన్నగొట్టిగల్లు మండల కార్యాలయంలో ఎంపీపీ సంధ్య, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ భాగ్యలక్ష్మి, పోలీస్‌స్టేషన్‌లో సీఐ మహేశ్వర్, అటవీశాఖ కార్యాలయంలో ఎఫ్ఆర్‌వో రఘునాథ జెండాను ఎగుర వేశారు. అలాగే పాఠశాలల్లో హెచ్‌ఎంలు, పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు జెండాను ఎగురవేశారు. ● కేవీపల్లె మండల కార్యాలయంలో ఎంపీపీ కుసుమకుమారి, సూపరింటెండెంట్ సురేంద్రబాబు, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రాము, ఎమ్మార్సీలో ఎంఈవో రెడ్డిబాషా, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ సుమన్, ప్రభుత్వ వైద్యశాలలో వైద్యాధికారిణి లక్ష్మీనరసమ్మ, పశువైద్య కార్యాలయంలో పశువైద్యాధికారి ప్రతాప్ జెండాను ఎగురవేశారు. ● కలకడ మండల కార్యాలయంలో ఎంపీడీవో ధనలక్ష్మి, తహసీల్దార్ కార్యాలయంలో డీటీ నిర్మలాదేవి, మోడల్ స్కూలులో ప్రిన్సిపాల్ బాలాజీ, బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డి, కేజీబీవీలో ఎస్వో సుజాత జెండాను ఎగురవేశారు. ● ఎర్రావారిపాళెం పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ గోపి, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ శిరీష, ఉపాధి కార్యాలయంలో ఏపీవో రాజకుమార్, ఎమ్మార్సీలో ఎంఈవో వెంకటబాల సుబ్రహ్మణ్యం, స్త్రీశక్తి కార్యాలయంలో ఏపీఎం తిరుమలరాజు, ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో హెచ్‌ఎంలు జెండాను ఎగురవేశారు. ● కలికిరిలో ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ నాగభూషణరెడ్డి, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ నటరాజ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ పురుషోత్తంరెడ్డి, ప్రభుత్వాస్పత్రిలో సూపరింటెండెంట్ పుష్పకుమారి, సైనిక పాఠశాలలో ప్రధాన అధ్యాపకురాలు లెఫ్టినెంట్ కల్నల్ ఇషానిమైత్ర, ఐటీబీపీ క్యాంపులో అసిస్టెంట్ కమాండెంట్ సీవీ రాయ్, సీఆర్‌పీఎఫ్ క్యాంపులో కమాండెంట్ సుదేష్ కుమార్, జేఎన్‌టీయూ కళాశాలలో ప్రిన్సిపాల్ ఈశ్వర రెడ్డి, పాలిటెక్నిక్‌లో ప్రిన్సిపాల్ సుకుమార్, బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ సోముశేఖర్, వ్యవసాయ పాలటెక్నిక్‌లో ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం, కేవీకేలో ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ బాలహుస్సేన్‌రెడ్డి, ఉద్యాన పాలటెక్నిక్‌లో ప్రిన్సిపాల్ జయన్న మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. కలికిరి ఇండియన్ పబ్లిక్ హైస్కూలు విద్యార్థులు 300 మీటర్ల జెండాను, సిద్ధార్థ ఇంగ్లీషు మీడియం హైస్కూలు విద్యార్థులు, 200మీటర్ల జాతీయ జెండాను ఊరేగించారు. ● రొంపిచెర్ల మండల ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ చల్లా ప్రేమలత, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటకృష్ణుడు, ఏఎంసీ కార్యాలయంలో ఛైర్మన్ రాజశేఖర్‌నాయుడు, మదరసాలో కమిటీ ఛైర్మన్ గౌస్‌పీర్‌ఖాన్ జెండా ఎగురవేశారు.






కలికిరి సైనిక పాఠశాలలో గౌరవవందనం స్వీకరిస్తున్న లెఫ్టినెంట్ కల్నల్ ఇషానిమైత్ర, పీలేరులో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న మైనారిటీలు, చిన్నగొట్టిగల్లులో ఎంపీపీ సంధ్య, రొంపిచెర్లలో తహసీల్దార్ వెంకటకృష్ణుడు జెండాను ఎగురవేస్తున్న దృశ్యం

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి



కంప్యూటర్ గదిని ప్రారంభిస్తున్న ఎంపీపీ, ఎంఈవో

కల్లూరు: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తామని సామాజిక కార్యకర్త, దేవళంపేట పబ్లిక్ ట్రస్ట్ ఛైర్మన్ వెంకటాచలం అన్నారు. మంగళవారం దేవళంపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దాతలు విజయకుమార్, శివజ్యోతి, రాజీవ్‌కుమార్, లహరి రూ.40వేల విలువైన బల్లలు, బ్యాగులు ఎంపీపీ మురళీధర్, ఎంఈవో సిద్దరామయ్య విద్యార్థులకు పంపిణీ చేశారు. అలాగే ఉపాధ్యాయుడు రిజ్వాన్ పాఠశాలకు కంప్యూటర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో, ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు దాతల కృషి హర్షణీయమని అన్నారు. కార్యక్రమంలో సర్పంచు జయచంద్రారెడ్డి, సామాజిక కార్యకర్తలు వెంకటమునినాయుడు, నరసింహులు నాయుడు, ఆలయ కమిటీ ఛైర్మన్ నారాయణ స్వామి నాయుడు, విశ్రాంత హెచ్‌ఎంలు ముత్యాలశెట్టి, గిరిజ, సీఆర్పీ వేణుగోపాల్, మునిరత్నం, రెడ్డప్ప ఆచారి, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు శంకర, సుధాకర్, చెంగల్రాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు



బట్టలు పంపిణీ చేస్తున్న దాతలు

కలికిరి/కలకడ: విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు చేకూరుతుందని జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు ఫయాజ్‌అహ్మద్‌ఖాన్ అన్నారు. మంగళవారం మహల్ ఉర్దూ ఉన్నత పాఠశాల తెలుగు టీచర్ రమేష్ గత ఏడాది పదోతరగతి పరీక్షా ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు చేతుల మీదుగా నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కృష్ణప్పనాయుడు, సర్పంచు ఖాజాహుస్సేన్, టీడీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు రిజ్వానుల్లా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ● కలకడ మండలం కదిరాయచెరువు హైస్కూలులో గత ఏడాది పదోతరగతి పరీక్షా ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యారులకు ఎన్ఆర్ఐ రామచంద్రాచార్యులు తరపున స్థానికులు కిషోర్ దుస్తులు, నగదును పంపిణీ చేశారు. హెచ్‌ఎం రెడ్డిమోహన్, సర్పంచు అనంతమ్మ, ఎస్ఎంసీ ఛైర్మన్ సుధాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి

కేవీపల్లె: మండలంలో సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎస్ఐ సుమన్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని ఇటీవల గ్యారంపల్లె పంచాయతీలో ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని, దీంతో చుట్టు పక్కల గ్రామాల్లో ఉదయం, సాయంత్రం సిబ్బంది పర్యవేక్షణలో ఉన్నట్లు చెప్పారు. రోడ్డు భద్రతా చర్యలు చేపట్టి అక్రమ వాహనాలను నిరోధిస్తున్నట్లు చెప్పారు.

కన్నులపండువగా సుబ్రహ్మణ్యస్వామి కల్యాణోత్సవం



కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

కలికిరి: ఆడికృత్తిక పూజోత్సవాల్లో భాగంగా శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి కల్యాణోత్సవాన్ని మంగళవారం సాయంత్రం కన్నుల పండువగా నిర్వహించారు. అంతకు మునుపు ప్రధాన మండప ఆరాధన, రుద్రాభిషేకం, సుబ్రహ్మణ్య, రుద్ర, ఆయుష హోమాలు, మహాపూర్ణాహుతి కార్యక్రమాలను ఉమేష్‌కుమార్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. లేపాక్షి ఆలయ పూజారులు రాష్ట్రీయ రత్న పురస్కార గ్రహీత, శతాధిక ప్రతిష్టాచార్య, రమాకాంతశర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు కల్యాణోత్సవాన్ని తిలకించారు.

క్రీడా సామగ్రి వితరణ



ఎర్రావారిపాళెం: కస్తూర్బా పాఠశాల విద్యార్థులకు స్థానిక ఎస్ఐ గోపి రూ.25వేల విలువైన క్రీడా సామగ్రిని పీలేరు రూరల్ సీఐ మహేశ్వర్, ఎంఈవో వెంకటబాల సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా బాలికలకు వితరణగా అందజేశారు. విద్యార్థినులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. కస్తూర్బా పాఠశాలను ఎస్ఐ గోపి దత్తత తీసుకోవడంతో పట్ల అధికారులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్వో స్వరూప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

షకూర్	లై
ఎస్వీ మహల్	నక్షత్రం
ఎస్వీ డీలక్స్	నేనే రాజు నేనే మంత్రి
అజంతా	జయ జానకి నాయక




నగరి మున్సిపల్ కార్యాలయం, కోర్టు ఆవరణలో జెండా ఆవిష్కరణలు

రెపరెపలాడిన త్రివర్ణ పతాకం




నగరి ప్రభుత్వం ఆస్పత్రిలో జెండా ఆవిష్కరణ - నగరి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఆధ్వర్యంలో జెండా వందనం





నింద్ర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, పిచ్చాటూరు ఎంపీడీవో కార్యాలయంలో జెండా వందనం

నాగలాపురం: 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని మండల కేంద్రం సహా నాగలాపురం మండలంలో వాడవాడలా మువ్వన్నల జెండా రెపరెపలాడింది. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రేణుకమ్మ, మండల పరిషత్X కార్యాలయంలో ఎంపీడీవో కలీల్ సాహెబ్, పోలీస్‌స్టేషన్X లో ఎస్ఐ మునిస్వామి, ఎమ్మార్సీలో ఎంఈవో బాబయ్య, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి నాగరాజు, విద్యుత్X కార్యాలయంలో ఏడీ అశోక్ కుమార్, ఎస్ఎస్‌పురం జడ్పీ ఉన్నత పాఠశాలలో జడ్పీటీ సీసభ్యురాలు సుజాత జెండాను ఎగురవేశారు.

విజయపురం: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రాజేశ్వరమ్మ, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ధర్మయ్య, వ్యవసాయ కార్యాలయంలో ఏవో పుష్పావతి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ప్రసాద్ రావు, ఎమ్మార్సీ లో ఎంఈవో ఆంజనేయులు, పన్నూరు ట్రాన్స్‌కో కార్యాలయంలో ఏఈ చంద్రబాబు, కోసలనగరం సింగిల్‌విండో కార్యాలయంలో ఛైర్మన్ నారపరాజు జాతీయ జండా ఎగురవేసి జెండా వందనం సమర్పించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి గుణశేఖర్, అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు.

నగరి: 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నగరి కోర్టు ఆవరణలో జడ్జి దుర్గాకల్యాణి జాతీయ పతాకావిష్కరణ చేశారు. న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే రోజా, ఛైర్‌పర్సన్X శాంతి, కమిషనర్ వెంకటేశ్వరులు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మీర, ఎంపీడీవో సుశీలాదేవి సహా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జెండాను ఆవిష్కరించారు.

నింద్ర: నింద్ర ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ వసంతమ్మ, తహసీల్దార్ కార్యాలయంలో తహ సీల్దార్ బాబు, ఆరూరులో జడ్పీటీసీ మాలతి, సహకార సంఘ కార్యాలయంలో అధ్యక్షుడు వెంకటేశులు నాయుడు సహా ఇతర కార్యాలయాల్లో జెండాలను ఎగురవేశారు.

పిచ్చాటూరు: పిచ్చాటూరు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మధుబాల జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే తహసీల్దార్ కార్యాలయంతో పాటు అన్నీ ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో, అంగన్X వాడీ కేంద్రాల్లో, సాక్షరభారత్X సెంటర్లతో పాటు ప్రైవేటు పాఠశాలల్లో జెండా వందనం ఘనంగా చేశారు.

సత్యవేడు: సత్యవేడు జూనియరసివిల్‌కోర్టు న్యాయమూర్తి ఆదినారాయణ కోర్టు ముందు త్రివర్ణపతాకాన్ని ఆవిష్కరించారు. దాసుకుప్పంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో జిల్లాపరిషత్ ఉపాధ్యక్షుడు సుందర రామిరెడ్డి జెండా ఎగుర వేశారు. ఎంపీడీవో, తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో ఎంపీపీ మస్తాన్ జెండాను ఆవిష్కరించారు. సత్యవేడు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పద్మావతి, ఇరుగుళం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో సర్పంచ్ శాంతి, ఎంపీటీసీ సభ్యురాలు, చెన్నేరి ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో వైస్ ఎంపీపీ రవిరెడ్డి జెండా ఎగుర వేశారు. సత్యవేడు పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద జెండా ఆవిష్కరించడం ఆలస్యం అవడంతో కొందరు యువకులు పంచాయతీ పాలక వార్గాన్ని నిలదీశారు. శ్రీసిటీ బిజినెస్ కేంద్రం వద్ద సూళ్ళూరుపేట ప్రిన్సిపల్ సివిల్ జడ్జి సి.హరిత త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీసిటీలోని ట్రిపుల్ ఐటీ విద్యార్థులు 60 మంది రక్తదానం చేశారు. చిన్మయ విద్యాలయం, శ్రీసిటీ పరిధిలోని 17గ్రామల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో శ్రీసిటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చాక్లెట్లు, బిస్కెట్లు పంచిపెట్టారు.





ఎస్ఎస్ పురం ఉన్నత పాఠశాల, విజయపురం ఎంపీడీవో, సత్యవేడు కోర్టులో జెండా వందనాలు



శ్రీసిటీ బిజినెస్ సెంటర్ వద్ద..



సత్యవేడు పట్టణంలో గాంధీ విగ్రహం వద్ద...



ప్రత్యేక అలంకరణలో దేవేరులు సహా రామగిరి సుబ్రహ్మణ్యస్వామి

వైభవంగా ఆడికృత్తిక మహోత్సవం

రామగిరి, తిరుత్తణిలకు తరలిన జనం

పిచ్చాటూరు: పిచ్చాటూరు మండలం లోని రామగిరి కొండపై ఉన్న కుమార సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ఆడికృత్తిక వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. ఉద యం ఆలయంలో అభిషేకాల అనంతరం సుందరంగా అలంకరించిన స్వామి వారిని భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులు కావళ్లతో హరోంహర అంటూ కొండకు చేరు కుని మొక్కు చెల్లించారు. సాయంత్రం కృత్తిక దీపోత్సవం, రాత్రి నెమలి వాహనంపై శ్రీవల్లిదేవసేన సమేత కుమార సుబ్రహ్మణ్యస్వామి ఊరేగింపు జరిగింది. అంతకుముందు స్వామిఅమ్మవార్ల ఉత్సవ మూర్తులను అలంకార మండపంలో విశేషంగా అలం కరించి పూజలు చేసి స్కంధపుష్కరిణిలో తెప్పోత్సవం నిర్వహించారు. రాత్రి హరికథ, నృత్యాలు, నాటకాలు అలరించాయి. మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. పోలీసులు బందోబస్తు నిర్వహించగా, ఆలయాధికారులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. వృద్ధులు, వికలాంగులు, గర్భిణులు, చిన్న పిల్లలకు ప్రత్యేక క్యూ ఏర్పాటు చేయకపోవడంతో ఇబ్బంది పడ్డారు.

విజయపురం: మండలంలో ఆడికృత్తిక ఉత్సవం వైభవంగా జరిగింది. ప్రతి గ్రా మం నుంచి భక్తులు కావళ్లు మోసుకుని హరోంహర అంటూ రామగిరి, తిరుత్తణి సుబ్రహ్మణేశ్వరస్వామి ఆలయాలకు వెళ్ళారు.

నగరి: నగరి సమీపంలో తిరుత్తణిలో ఉన్న శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ఆడికృత్తిక ఉత్సవాలు వైభవంగా జరిగాయి. హరోంహర అంటూ భక్తులు నగరి నుంచి కాలినడకన కావళ్లతో తిరుత్తణికి పోటెత్తారు. కావడి భక్తులు ప్ర త్యేకంగా ఉత్సవమూర్తి దర్శించుకుని మొ క్కులు చెల్లించే ఆలయ అధికారులు ఏర్పా ట్లు చేశారు. ఇక తరుత్తణి పుష్కరిణీలో మూడు రోజుల పాటు తెప్పోత్సవం జరగ నుంది. ఆడికృత్తికను పురస్కరించుకుని ప్రత్యేక బస్సులు, భారీ పోలీసు బందోబస్తు, ఇతర ఏర్పాట్లు కావించారు.

సత్యవేడు: పట్టణంలోని శ్రీవల్లిదేవసేన సమేత సుబ్రమణ్యస్వామి ఆలయంలో మం గళవారం ఆడికృత్తిక వేడుకలు ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదానం జరిగింది. సాయంత్ర స్వామిఅమ్మవార్ల ఉత్సవ విగ్రహాల్ని పట్టణంలో ఊరేగించారు.



రామగిరికి పోటెత్తిన భక్తజనం







తిరుత్తణిలో వళ్లేదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి - స్వామి వారి దర్శనానికి వెళ్తున్న భక్తులు

నేడు విత్తన మొక్కజొన్నల పంపిణీ

చౌడేపల్లె: రాయితీపై విత్తన మొక్కజొన్నలు బుధవారం నుంచి పంపిణీ చేయనున్నట్లు పశువైద్యాధికారి దినేశ్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం 75 శాతం రాయితీతో ఆఫ్రికన్ టూత్ మేజ్ విత్తన మొక్కజొన్నలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఒక్కో రైతుకు 10 కిలోలు అందివ్వడం జరుగుతుందన్నారు. 5 కిలోల ప్యాకెట్ మార్కెట్ ధర రూ.245 ఉండగా రాయితీతో రూ.61.25 రైతులు చెల్లించాలన్నారు. కావలసిన రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డుల జిరాక్స్‌లతో రావాలని తెలిపారు.






పుంగనూరు కోర్టులో జడ్జి రాధమ్మ, మున్సిపల్ ఆఫీసు వద్ద ఛైర్‌పర్సన్ షమీం, కమిషనర్ వర్మ, చౌడేపల్లెలో తహసీల్దార్ భాగ్యలత, సోమలలో తహసీల్దార్ వెంకటస్వామి జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఘనంగా స్వాతంత్ర్య దిన వేడుకలు

పుంగనూరు/రామసముద్రం/చౌడేపల్లె/సోమల: 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం పుంగనూరులో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాలయాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకుని దేశ నాయకుల సేవలు కొనియాడారు. పుంగనూరు కోర్టులో సీనియర్ సివిల్ జడ్జి రాధమ్మ, మున్సిపల్ కార్యాలయంలో ఛైర్‌పర్సన్ ఎస్.షమీం, కమిషనర్ వర్మ, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ మునిరాజ, పోలీసు స్టేషన్‌లో సీఐ చంద్రశేఖర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ నరసింహులు, ఏఎంసీ కార్యాలయంలో కార్యదర్శి హనుమంతరెడ్డి, బసవరాజ హైస్కూల్‌లో హెచ్‌ఎం వెంకట్రమణారెడ్డి, ట్రాన్స్‌కో ఆఫీసులో ఏడీఈ గంగాధర్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ విజయ కుమార్, ప్రభుత్వాసుపత్రిలో మెడికల్ ఆఫీసర్ ఫైరోజా బేగం, వ్యవసాయ కార్యాలయంలో ఏవో జ్యోతి, కేబీడీ షుగర్‌ఫ్యాక్టరీ ఆవరణలో వైస్ ఛైర్మన్ ఇంద్రప్రకాష్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. రాయలసీమ చిల్డ్రన్స్ అకాడమీలో డైరెక్టర్ ఎం.చంద్రమోహన్‌రెడ్డి, ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈవో లీలారాణి మువ్వెన్నెల జెండా ఎగురవేశారు. అలాగే పట్టణ, మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద జెండా ఆవిష్కరించి దేశనాయకులు చేసిన సేవలను కొనియాడారు. బీజేపీ నాయకులు జాతీయ జెండాలతో స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా(ఎస్‌డీపీఐ) కార్యకర్తలు 150అడుగులతో తయారు చేసిన జాతీయ జెండాతో పట్టణ పురవీధుల్లో ర్యాలీ చేశారు. ● రామసముద్రం మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ జరీనాబేగం, ఎంపీడీవో వెంకటసిద్దయ్య, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు రామచంద్రయ్య, ఏవో కార్యాలయంలో ఏవో సంధ్య, పోలీస్‌స్టేషన్‌లో రైటర్ దామోదరం, సింగల్ విండో కార్యాలయంలో ఛైర్మన్ కేశవ రెడ్డి, ఎమ్మార్సీలో ఎంఈవో హేమలత, మట్లవారిపల్లె ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ సీహెచ్.రామచంద్రారెడ్డి, స్త్రీశక్తి భవన్‌లో ఏపీఎం నీరజ, పంచాయతీ కార్యాలంలో సర్పంచ్ కోనమ్మ జెండాను ఆవిష్కరించారు. ● చౌడేపల్లె రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ భాగ్యలత, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అంజి బాబు, బోయకొండ ఆలయంలో ఈవో రమణమ్మ, ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈవో కేశవరెడ్డి, పశువైద్యశాలలో డాక్టర్ దినేశ్‌రెడ్డి, వెలుగు కార్యాలయంలో ఏపీఎం నరోత్తమరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ● సోమల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటస్వామి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కళావతమ్మ, పోలీసుస్టేషన్‌లో ఎస్‌ఐ లక్ష్మీనారాయణ, వైద్యశాలలో వైద్యాధికారిణి సోనియా, కళాశాలలో ప్రిన్సిపాల్ బాలకృష్ణమూర్తి జెండాలను ఆవిష్కరించారు.




రామసముద్రంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ జరీనాబేగం, పుంగనూరులో 150అడుగుల జెండాతో ఎస్‌డీపీఐ కార్యకర్తల ర్యాలీ

వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

పుంగనూరు రూరల్/చౌడేపల్లె: మండలంలోని గూడురుపల్లె సమీపంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద కృష్ణాలయంలో కృష్ణాష్టమి వేడుకలను మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఉదయాన్నే అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, గోపూజలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. పూలతో ఏర్పాటు చేసిన ఊయలలో చిన్ని కృష్ణున్ని భక్తులు ఊపారు. ఆలయంలో కృష్ణకోటి జపం చేశారు. భక్తులు మొక్కులు తీర్చుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. భక్తులకు అన్నదానం చేశారు. ● శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని చౌడేపల్లె వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు చేసి దర్శనం కల్పించారు. అలాగే వాసవిక్లబ్ వారి ఆధ్వర్యంలో పుంగనూరు జాతి ఆవుకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థప్రాసాలు అందజేశారు.



ప్రత్యేక అలంకరణలో కృష్ణుడు

ఇద్దరు మద్యం విక్రయదారుల అరెస్ట్

పుంగనూరు రూరల్: స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఉండగా బెల్ట్‌షాపుల్లో మద్యం విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను మంగళవారం పుంగనూరు ఎక్సైజ్ సీఐ నాగరాజ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుంగనూరు మండలం బండ్లపల్లెకు చెందిన మునస్వామి కుమారుడు గంగరాజు మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో దాడి చేసి 15 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అలాగే చౌడేపల్లె మండలం దిగువపల్లెకు చెందిన నరసింహులు కుమారుడు నాగరాజ వద్ద 10 బాటిళ్లు స్వాధీనం చేసుకుని అతన్ని అరెస్టు చేసినట్లు తెలిపారు.



మద్యం సీసాలతో నిందితుడు

సినిమా గైడ్

వెంకటేశ్వర	ఫిదా
తాజ్‌మహల్	జయ జానకి నాయక
గోకుల్	నేనే రాజు నేనే మంత్రి
ఎంఎస్‌ఆర్	లై

గంగమ్మ సేవలో న్యాయమూర్తి రమణారెడ్డి

చౌడేపల్లె: ప్రముఖ పుణ్యక్షేత్రమైన బోయకొండ గంగమ్మను పుంగనూరు జూనియర్ సివిల్ జడ్జి రమణారెడ్డి కుటుంబసభ్యులు మంగళవారం దర్శించుకున్నారు. అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం దుశ్శాలువతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో రమణమ్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



అమ్మవారి దర్శనానికి వచ్చిన న్యాయమూర్తి రమణారెడ్డి కుటుంబ సభ్యులు

రెండు ద్విచక్రవాహనాలకు నిప్పు



దగ్ధమైన ద్విచక్రవాహనాలు

రామసముద్రం: గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించడంతో రెండు ద్విచక్రవాహనాలు దగ్ధమైన ఘటన సోమవారం రాత్రి రామసముద్రం మండలంలో జరిగింది. బాధితుల కథనం మేరకు వివరాలు.. మండలంలోని ఆర్.నడింపల్లె పంచాయతీ రాగిమానుగడ్డకు చెందిన పి.వెంకటరమణ పదేళ్లుగా రామసముద్రం వాల్మీకివీధి చివర చెరువు సమీపంలో ఇళ్లు నిర్మించుకుని స్థిరపడ్డాడు. వెంకటరమణ కేసీటీవీ కేబుల్ వర్క్ నిర్వహిస్తుండగా అతని కుమారుడు పవన్‌కుమార్ టీవీ మెకానిక్‌గా దుకాణం పెట్టుకుని జీవిస్తున్నారు. రోజూ వారి ద్విచక్రవాహనాలను ఇంటి ఆవరణలో పెట్టేవారు. కాగా సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు వాహనాలపై కిరోసిన్‌పోసి నిప్పుపెట్టారు. మంటలు చెలరేగి శబ్దాలు, కాలిన వాసన రావడంతో నిద్రిస్తున్న వెంకటరమణ కుటుంబ సభ్యులు గమనించి మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా ఆడికృత్తిక ఉత్సవాలు



సోమలలో కావళ్ల ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

సోమల/చౌడేపల్లె: సోమలలోని బంగారు తిరుత్తణి కొండ మంగళవారం హరోంహర నామస్మరణతో మార్మోగింది. స్థానిక శివాలయం, వినాయకస్వామి, సాయిబాబా ఆలయాల్లో కావళ్లకు భక్తులు పూజలు నిర్వహించారు. అనంతరం ఊరేగింపుగా హరోంహర నామస్మరణతో కొండకు చేరుకుని స్వామి వారికి కానుకలు చెల్లించుకున్నారు. సూరయ్యగారిపల్లె, కరకమంద, నెల్లిమంద, ఇరికిపెంట, వడ్డిపల్లె, దళితవాడల నుంచి అధిక సంఖ్యలో భక్తులు కావళ్లతో స్వామి వారికి మొక్కులు తీర్చు కున్నారు. ఆలయ ధర్మకర్తలు రఘుపతి, పద్మావతమ్మ, మురళి కార్యక్రమాలను పరిశీలించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ● చౌడేపల్లెలో కావిళ్ల పండుగను వైభవంగా జరుపుకున్నారు. స్థానిక అభీష్టద మృత్యుంజయేశ్వరస్వామి ఆలయంలోని షణ్ముఖ సుబ్రహ్మణ్వేశ్వర స్వామికి ఆలయ ప్రధానార్చకులు అభిషేకాలు, అర్చనలు, పూజలు నిర్వహించి దర్శనం కల్పించారు. భక్తులు కావిళ్లతో తరలివచ్చి స్వామివారికి చెల్లించి మొక్కులు తీర్చుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం స్వామి వారిని నెమలి వాహనంపై ప్రత్యేకంగా అలంకరించి సాయంత్రం మేళతాళాల, మంగళవాయిద్యాల మధ్య పుర వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. భక్తులు కర్పూర నీరాజనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.